ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శుక్రవారం 13 జూన్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 82 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ


CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## విమాన ప్రమాదంపై మోడీ దిగ్భ్రాంతి




# విమానప్రమాదంలో 242 మంది మృతి

- -నివాస ప్రాంతంలో ప్రమాదం వల్ల మృతుల సంఖ్య పెరిగే ఛాన్స్
- -విమాన దుర్ఘటన మహా విషాదం
- -ఘటనా స్థలిని పరిశీలించిన రామ్మోహన్, అమిత్ షా
- -దుర్ఘటనపై సమగ్ర దర్యాప్తు
- -కుట్ర కోణం ఉంటే ఎవ్వరినీ వదలం
- -కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు



**అహ్మదాబాద్,జూన్12:**
అహ్మదాబాద్‌లో ఇవాళ జరిగిన విమాన ప్రమాదంలో 242 మంది మరణించారు. విమానాశ్రయం నుంచి టేకాఫ్ తీసుకున్న కొన్ని క్షణాల్లోనే ఆ విమానం కూలింది. ప్రమాదం నుంచి ఎవరూ బ్రతికినట్లు- లేరని అహ్మదాబాద్ పోలీసు కమిషనర్ జీఎస్ మాలిక్ తెలిపారు. అంతర్జాతీయ మీడియా సంస్థ ద అసోసియేటెడ్ ప్రెస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన వెల్లడించారు. రెసిడెన్షియల్ ప్రాంతంలో విమానం కూలడం వల్ల అదనంగా మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు ఆయన చెప్పారు. అయితే బోయింగ్ డ్రీమ్‌లైనర్ ప్రమాదం వల్ల మొత్తం ఎంత మంది చనిపోయారన్న విషయాన్ని ఇప్పుడే చెప్పలేమని, దానిపై త్వరలో ప్రకటన చేస్తామన్నారు. ప్రమాద సమయంలో విమానంలో 232 మంది ప్రయాణికులు, 10 మంది సిబ్బంది ఉన్నారు. విమానంలో 169 మంది భారతీయులు, 53 మంది బ్రిటీ-ష్ జాతీయులు, ఏడు మంది పోర్చుగీస్, ఓ కెనడా దేశస్థుడు ఉన్నారు. అహ్మదాబాద్‌లోని మేఘనీనగర్ ఏరియాలో ఉన్న దార్‌పుర్‌లో విమానం కూలింది. ఎమర్జెన్సీ బృందాలు ఆ ప్రాంతానికి హుటాహుటిన చేరుకుని రెస్క్యూ ఆపరేషన్ చేపట్టాయి. ఏ కారణం చేత ప్రమాదం జరిగిందో అధికారులు ఇంకా నిర్ధారించలేదు. విమానంలో ప్రయాణిస్తున్న మాజీ సీఎం విజయ్ రూపానీ మృతిచెందినట్లు గుజరాత్ ప్రభుత్వం ప్రకటించింది.







## తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీ

**36మందిని బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు**
**పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శిగా ఎన్ శ్రీధర్**
**ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా నవీన్ మిట్టల్**
**హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌గా హరిచందన దాసరి**




**హైదరాబాద్,జూన్ 12**
: తెలంగాణ ప్రభుత్వం భారీగా ఐఏఎస్‌లను బదిలీ చేసింది. 36 మంది ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ గురువారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శిగా ఎన్ శ్రీధర్‌ను నియమించింది. గనుల శాఖ ముఖ్య కార్యదర్శిగా ఆయనకు అదనపు బాధ్యతలు కట్టబెట్టింది. ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా నవీన్ మిట్టల్‌ను బదిలీ చేసింది. ఇక ఎస్సీ అభివృద్ధి శాఖ కార్యదర్శిగా జ్యోతి బుద్ధ ప్రకాష్‌ను నియమించింది. ఢిల్లీలోని తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్‌గా శశాంక్ గోయల్‌ను బదిలీ చేసింది.

## మోగిన బడిగంటలు



### ముగిసిన వేసివి సెలవులు తెరుచుకున్న స్కూళ్లు

**హైదరాబాద్,జూన్12:**
బడి గంటలు మోగాయి. ఎండలు తగ్గకున్నా వాతావరణం మాత్రం చల్లబడింది. జూన్ 12 కావడంతో స్కూళ్లు తెరుచుకున్నాయి. వేసవి సెలవులు ముగియడంతో కొత్త అందాలు సంతరించుకొన్నాయి. తెలుగు రాష్ట్రాల్లోపాఠశాలలు పునఃప్రారంభమయ్యాయి. వేసవి సెలవుల అనంతరం గురువారం నుంచి తెరుచుకున్నాయి. చిన్నారుల రాకతో ఏపీ, తెలంగాణల్లోని విద్యాసంస్థల వద్ద సందడి వాతావరణం నెలకొంది. ఏపీ ప్రభుత్వం నేటి నుంచే 'తల్లికి వందనం' నిధులను జమచేయనుంది. తొలిరోజునే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందజేయనున్నారు. నెలన్నర నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ చిన్నారుల కిలకిల రావాల ఆనందహేల గలగలా సవ్వడి చేసింది. అడుగులో అడుగు వేస్తూ బాల సైనికులు

## తెలంగాణ రాష్ట్ర సమాచార శాఖ ప్రత్యేక కమీషనర్‌గా ప్రియాంక

**హైదరాబాద్, జూన్ 12:-** తెలంగాణ రాష్ట్ర సమాచార శాఖ ప్రత్యేక కమీషనర్‌గా చెక్కా ప్రియాంకాను నియమిస్తూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది.



## ఆదిలాబాద్ జిల్లాలో పిడుగుపాటు

వేర్వేరు ప్రాంతాల్లో ఆరుగురు మృత్యువాత



# విమానప్రమాదంలో 242 మంది మృతి



: అహ్మదాబాద్ విమాన ప్రమాదం ఘటన మహావిషాదమని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. మృతుల్లో చిన్నారులు సైతం ఉన్నారన్నారు. ఈ విమాన ప్రమాద ఘటన తెలిసిన వెంటనే గన్నవరం నుంచి ప్రత్యేక విమానంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అహ్మదాబాద్ చేరుకున్నారు. అనంతరం విమాన ప్రమాద ఘనట చోటు- చేసుకున్న ప్రదేశానికి ఆయన చేరుకుని.. ఆ ప్రదేశాన్ని పరిశీలించారు. విమాన ప్రమాద ఘటన తీరును ఉన్నతాధికారులను ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం కేంద్ర మంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. క్షేత్ర స్థాయిలో పరిశీలన కోసమే తాను అహ్మదాబాద్ వచ్చినట్లు- తెలిపారు. ఈ విమాన ప్రమాద ఘటన దురదృష్టకరమని ఆయన అభివర్ణించారు. అన్ని విభాగాల సమన్వయంతో సహాయక చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ ప్రమాద ఘటనపై పూర్తి స్థాయిలో నిష్పాక్షికమైన సమగ్ర దర్యాప్తు చేస్తామని స్పష్టం చేశారు. విమాన ప్రమాదం ఎందుకు జరిగిందో దర్యాప్తు చేస్తామన్నారు. విమాన ప్రమాద బాధ్యులను ఉపేక్షించమని కేంద్రం మంత్రి రామ్మోహన్ నాయుడు ఈ సందర్భంగా ప్రకటించారు. మృతుల కుటుంబాలకు ఆయన తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అయితే మృతుల సంఖ్యలను కనుగోనవలసి ఉందిని ఉందన్నారు. ఈ విమాన ప్రమాదంలో మాజీ సీఎం విజయ్ రూపానీ కూడా ఉన్నారని తెలిసి చాలా బాధగా ఉందని తెలిపారు. ఈ విమానంలో ఇతర దేశాలకు చెందిన జాతీయులు సైతం ఉన్నారని చెప్పారు. ఈ విషాదకరమైన, భయంకరమైన సంఘటనతో తాను పూర్తిగా షాక్ అయ్యానన్నారు. తాను ఇప్పటికీ షాక్‌లోనే ఉన్నానని తెలిపారు. ప్రధానమంత్రి మోదీ తనకు ఫోన్ చేసి సంఘటన స్థలంలో ఉండమని కోరారని వివరించారు. ఈ సమయంలో, నేను ప్రయాణీకులు, వారి కుటుంబాల గురించి మాత్రమే ఆలోచించగలనన్నారు. అనేక సంస్థలు సహాయక చర్యలలో నిమగ్నమై ఉన్నాయని గుర్తు చేశారు. బాధితులకు అన్ని రకాల సహాయం అందిస్తున్నామన్నారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరుగుతోంది. అన్ని కోణాల్లో లోతైన, నిష్పాక్షికమైన దర్యాప్తు చేస్తాం. అధికారులతో సమావేశం అనంతరం మరిన్ని వివరాలు అందిస్తాం. విమానంలో గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ ఉన్నారు. ఈ ప్రమాదానికి బాధ్యులను ఉపేక్షించం అన్నారు. మరోవైపు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అహ్మదాబాద్ చేరుకున్నారు. ఆయన సైతం సంఘటన స్థలానికి వచ్చారు. ప్రమాద ఘటనపై ఉన్నతాధికారులతో ఆయన మాట్లాడారు. సహాయక చర్యలపై ఆరా తీశారు.

కూతరు కోసం లండన్ బయలేదరిన రూపానీ

### అంతలోనే విమాన ప్రమాదంలో మృత్యువాత

### ఘటనపై సర్వత్రా దిగ్భ్రాంతి

అహ్మదాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి లండన్ బయలుదేరిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో మొత్తం 242 మంది మరణించారు. ఈ జాబితాలో 169 మంది భారతీయులు, 53 మంది బ్రిటన్ పౌరులు, 7 పోర్చుగిస్, ఒకరు కెనడియన్, 12 మంది విమాన సిబ్బంది ఉన్నారు. ఈ విమాన ప్రమాదంలో గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపాని సైతం మరణించారు. మరోవైపు 50 మృతదేహాలను విమాన శకలాల నుంచి వెలికి తీశారు. సహాయక చర్యలు కొనసాగుతోన్నాయి. ఎయిర్ పోర్ట్ నుంచి బయలుదేరే అన్ని విమానాలను తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు ఎయిర్ పోర్టు అధికారులు ప్రకటించారు.

ఇంకోవైపు ఈ విమానంలో ప్రయాణిస్తున్న గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ మరణించారు. ఆయన కుమార్తె లండన్‌లో నివసిస్తుంది. ఈ నేపథ్యలంలో ఆమె వద్దకు వెళ్లేందుకు ఆయన లండన్ ప్రయాణ మయ్యారు. ఇక ఆయన భార్య అంజలి రూపానీ లండన్‌లో ఉన్నారు. ఆమెను తీసుకు వచ్చేందుకు ఆయన లండన్ పయనమైనట్లు- విజయ్ రూపానీ కుటుంబ సభ్యులు వివరించారు. ఈ విమానంలో ఆయన పేరుతో ఒక టికెట్ తొలుత నెట్టింట వైరల్‌గా మారింది. అందులో బోర్డింగ్ సమయం మధ్యాహ్నం 12.10 గంటలుగా ఉంది. ఆయన విమానం ఎక్కినట్లు నిర్ధరించే ప్యాసింజర్ జాబితాలోనూ రూపానీ పేరు ఉంది. లండన్‌లో ఉంటున్న తన కుమార్తెను చూసేందుకు విజయ్ రూపానీ ఈ విమానంలో ప్రయాణానికి బుక్ చేసుకున్నట్లు- స్థానిక మీడియాలో కథనాలు వస్తున్నాయి. అయితే, ఆయన పరిస్థితి ఎలా ఉన్నది మాత్రం ఇంకా తెలియరాలేదు. భాజపాకు చెందిన విజయ్ రామ్‌నిక్ లాల్‌భాయ్ రూపానీ 2016 నుంచి 2021 వరకు రెండు సార్లు గుజరాత్ ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఆయనకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె కాగా.. చిన్న కుమారుడు పూజిత్ ఓ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయాడు. అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి గురువారం మధ్యాహ్నం 1.30 గంటల ప్రాంతంలో లండన్ బయల్దేరిన ఎయిరిండియా ఏఐ-171 విమానం కాసేపటికే కూలిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో అందులో 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

### విమాన ప్రమాదంసౌ మోడీ దిగ్భ్రాంతి

గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. లండన్ బయల్దేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కొద్ది క్షణాలకే కుప్పకూలింది. ఈ ఘటనపై ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అలాగే ప్రమాదంపై ఆరా తీశారు. కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడితో ఫోన్లో మాట్లాడిన ప్రధాని.. ప్రమాదం వివరాలను అడిగి తెలుసుకున్నారు. సహాయక చర్యల వేగవంతం కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, ఎప్పటికప్పుడు వివరాలను తనకు అప్‌డేట్ చేయాలని కేంద్రమంత్రిని ఆదేశించారు. అటు కేంద్ర హోంమంత్రి అమిత్ షాతోనూ ప్రధాని ఫోన్‌లో మాట్లాడారు. వెంటనే అహ్మదాబాద్ వెళ్లి పరిస్థితిని సమీక్షించాలని రామ్మోహన్ నాయుడు, అమిత్ షాకు ప్రధాని సూచించారు. విమాన ప్రమాదంపై దర్యాప్తు చేయనున్నట్లు పౌరవిమానయాన శాఖ వర్గాలు వెల్లడించాయి. అటు- ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) రంగంలోకి దిగింది. ఏఏఐబీ డీజీ, ఇతర అధికారులు ఘటనాస్థలానికి బయల్దేరారు. ప్రమాదానికి గల కారణాలపై వారు సమీక్ష చేపట్టనున్నారు. అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి గురువారం మధ్యాహ్నం 1.30 గంటల ప్రాంతంలో లండన్ బయల్దేరిన ఎయిరిండియా ఏఐ-171 విమానం కాసేపటికే కూలిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో అందులో 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు. వీరిలో 169 మంది భారతీయులు.. 53 మంది బ్రిటన్ పౌరులు. ప్రయాణికుల్లో గుజరాత్ మాజీ సీఎం, భాజపా నేత విజయ్ రూపానీ కూడా ఉన్నారు. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

### విమాన ప్రమాదంపై రామ్మోహన్ నాయుడు దిగ్భ్రాంతి


### హుటాహుటిన అహ్మదాబాద్‌కు కేంద్రమంత్రి

అహ్మదాబాద్‌లో ఎయిరిండియా విమానం కూలిన నేపథ్యంలో పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు హుటాహుటిన అహ్మదాబాద్ బలయలుదేరారు. అన్ని కార్యక్రమాలు రద్దు చేసుకుని హుటాహుటిన విజయవాడ నుంచి ఆయన బయల్దేరి వెళ్లారు. ఈ ఘటనపై డీజీసీఏ, ఎయిరిండియా, ఎన్డీఆర్ఎఫ్ బృందాలతో కేంద్రమంత్రి సంప్రదింపులు జరుపుతున్నారు. అహ్మదాబాద్ దుర్ఘటన దిగ్భ్రాంతి కలిగించిందని రామ్మోహన్‌నాయుడు అన్నారు. ప్రమాదంపై వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తున్నట్లు- చెప్పారు. సహాయక బృందాలు ఇప్పటికే ఘటనాస్థలిలో ఉన్నట్లు తెలిపారు. అమరావతిలో ప్రభుత్వం ఏర్పడి ఏడాది సందర్భంగా జరుగుతున్న కార్యక్రమంలో పాల్గొనేందుకు రామ్మోహన్ వచ్చారు.

### విమానప్రమాదంపై పలువురు దిగ్భ్రాంతి

ఎయిర్‌పోర్టు నుంచి టేకాఫ్ అయిన కొన్ని సెకన్లలోనే ఎయిరిండియా విమానం ప్రమాదానికి గురైన ఘటనపై బెంగాల్ సిఎం మమతా బెనర్జీ, రాఘవ్ చద్దా, సోనూసూద్, ఖుష్బూతో పాటు- పలువురు రాజకీయ, సినీ ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన తమను ఎంతగానో కలచి వేస్తోందని పేర్కొంటూ సోషల్‌మీడియా వేదికగా పోస్టులు పెట్టారు. అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిరిండియా-171 విమానం ఘోర ప్రమాదానికి గురి కావడం విషాదకరం. బాధిత కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. బాధితులు, వారి కుటుంబాలకు సపోర్ట్ చేయడంపై నే మేము దృష్టి పెట్టాం. అందుకు తగిన విధంగా మేము శ్రమిస్తున్నాం. బాధిత కుటుంబాలకు సమాచారం అందించేందుకు ఎమర్జెన్సీ టీమ్ వర్క్ చేస్తోంది. మరింత సమాచారాన్ని త్వరితగతిన అందిస్తుంటాం అని ఎయిరిండియా ఛైర్మన్ చంద్రశేఖరన్ అన్నారు. ఎయిరిండియా విమాన ప్రమాదం నన్నెంతో కలచివేసిందని అసోం సిఎం హిమంత బిశ్వశర్మ అన్నారు. అహ్మదాబాద్ నుంచి టేకాఫ్ అయిన కొద్ది క్షణాల్లోనే ఎయిరిండియా విమానం కూలిపోయిందనే వార్త నన్నెంతో కలచివేసింది. ఇలాంటి ఘటనలు చోటు- చేసుకున్నప్పుడు బాధను మాటల్లో వర్ణించలేం అని నటి జాన్వీకపూర్ తెలిపారు. ఇదొక హృదయ విదారక ఘటన. ప్రాణాలతో బయటపడిన వారికి సకాలంలో సాయం అందాలని కోరుకుంటున్నా. బాధిత కుటు-ంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. ఈ విషాదాన్ని ఎదుర్కొనే ధైర్యాన్ని ఆ కుటుంబాలకు ఇవ్వాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని నటి దిశాపటానీ తెలిపారు.





### ఎంతో ప్రయాణ చరిత్ర డ్రీమ్‌లైనర్ సొంతం

### సుదూర ప్రయాణాలకు వెళ్లిన అనుభవం

అహ్మదాబాద్,జూన్12(ఆర్ఎన్ఎ): అహ్మదాబాద్ నుంచి లండన్ వెళ్తున్న ఎయిర్ ఇండియా బోయింగ్ 787-8 డ్రీమ్ లైనర్ విమానం కుప్పకూలింది. అహ్మదాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి టేకాఫ్ అయిన నిమిషాల్లోనే ప్రమాదం జరిగింది. ప్రమాదం సమయంలో ప్రయాణికులు, సహాయక సిబ్బందితో కలిపి విమానంలో 242 మంది ఉన్నారు. విమానం కూలిన వెంటనే మంటల్లో చిక్కుకుంది. ప్రమాదానికి సంబంధించిన విజువల్స్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అయితే, ఇప్పుడు డ్రీమ్ లైనర్ విమానం ప్రత్యేకతల గురించి చర్చ నడుస్తోంది. ఇదిలా ఉంటే, బోయింగ్ డ్రీమ్ లైనర్ విమానాన్ని 2011లో ప్రవేశ పెట్టింది. బోయింగ్ సుదూర ప్రాంతాలకు ప్రయాణించే పాత విమానాల స్థానంలో బోయింగ్ డ్రీమ్ లైనర్‌ని తీసుకువచ్చింది. ఇది పెద్ద ఎలక్ట్రానిక్ డిమ్మబుల్ విండోలు, మెరుగైన ఏరోడైనమిక్స్ కోసం రేక్డ్ వింగ్‌టిప్స్ వంటి ఫీచర్లను కలిగి ఉంది. విమానంలో ఫ్రేమ్‌లో సగం కార్బన్ ఫైబర్‌రీన్ఫోర్స్డ్ పాలిమర్ నిర్మాణాన్ని కలిగి ఉంది. దీంతో బరువు తక్కువగా ఉండటంతో పాటు-, ఇంధన వినియోగం తక్కువగా ఉంటుంది. అందుకే అంతర్జాతీయంగా పలు విమానయాన సంస్థలు ఇంధన వినియోగం కోసం ఈ డ్రీమ్ లైనర్‌లను తమ ఫ్లీట్ లో చేర్చుకుంటు-న్నాయి. విమానంలో మొత్తం 300 మంది ప్రయాణికులు కూర్చునే సామర్థం ఉంది. 2-క్లాస్ కాన్ఫిగరేషన్ కలిగి ఉంటుంది. 787-7 డ్రీమ్ లైనర్ ఒకేసారి 13,530 కి.మీ ప్రయాణించగలదు. అందుకునే దీనిని సుదూర ప్రాంతాల ప్రయాణాలకు వినియోగిస్తుంటారు. ఇంధన సామర్థ్యానికి ప్రసిద్ధి చెందిన 787-8 డ్రీమ్ లైనర్ రెండు ఇంజన్లను కలిగి ఉంటుంది. ఎయిర్ ఇండియా కాకుండా అమెరికన్ ఎయిర్‌లైన్స్, బ్రిటిష్ ఎయిర్‌వేస్, జపాన్ ఎయిర్‌లైన్స్, ఖతార్ ఎయిర్‌వేస్ మరియు యునై-టె-డ్ ఎయిర్‌లైన్స్ వంటి ప్రధాన అంతర్జాతీయ క్యారియర్‌లు ఈ విమానాన్ని కలిగి ఉన్నాయి. 14 సంవత్సరాలలో 787 డ్రీమ్‌లైనర్ ఒక బిలియన్ కంటే ఎక్కువ మంది ప్రయాణికుల గమ్యస్థానాలకు చేర్చింది. విమానయాన చరిత్రలో ఏ ఇతర వైడ్ బాడీ జెట్ కూడా ఈ ఘనత సాధించలేదు. దీని డిజైన్, ఇంధన సామర్థం విమానయాన సంస్థలకు లాభాలు తెచ్చిపెట్టింది. తేలి-కై-న దీని నిర్మాణం కారణంగా, ఇది పాత విమానాల కన్నా 25 శాతం తక్కువ ఇంధనాన్ని ఉపయోగించుకుంటు-ంది. డీమ్ లైనర్ ఫ్యామిలీలో 2000 కంటే ఎక్కువ ఆర్డర్స్ వస్తే, దీనిలో 26 శాతం 787-8 వేరియంట్ విమానాలు ఉన్నాయి.జనవరి 2023 నాటికి 386 యూనిట్లు- డెలివరీ చేయబడ్డాయి.

### ఘటనపై ఆరా తీసిన హోంమంత్రి అమిత్ షా

మహా ఘోరం జరిగింది. గుజరాత్‌లో ఘోర విమానప్రమాదం చోటుచేసుకుంది. ఇందులో దాదాపు 242మంది మృత్యువాత పడ్డారు. మృతుల్లో మాజీ సిఎం విజయ్ రూపానీ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. అహ్మదాబాద్‌లో గురువారం మధ్యాహ్నం ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. మేఘానిలో ఎయిర్ఇండియా విమానం కూలిపోయింది. సివిల్ ఆస్పత్రి సమీపంలో విమానం చెట్టును ఢీకొట్టిన అనంతరం జనావాసాలపై కూలింది. టేకాఫ్ అయిన వెంటనే విమానం కూలి పోయింది. 242 మంది ప్రయాణికులతో ఎయిర్ ఇండియా బోయింగ్ 787-8 అనే విమానం అహ్మదాబాద్ నుంచి లండన్ కు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. విమానంలో ఉన్న 242 మృతి చెంది ఉంటారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు ఎయిర్ ఇండియా కూడా ఎక్స్ వేదికగా ప్రమాదాన్ని ధ్రువీకరించింది. విమానంలో 169 మంది భారతీయులు, 53 మంది బ్రిటన్, ఏడుగురు పోర్చుగీస్ జాతీయులతో పాటు ఒక కెనడా వాసి ఉన్నట్లు వెల్లడించింది. ఇందులో గుజరాత్ మాజీ సిఎం విజయ్ రూపానీ కూడా ఉన్నారు. అంబులెన్స్‌లు, ఫైరింజిన్లు ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి.క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. బిఎస్ఎఫ్ సిబ్బంది సిబ్బంది సహాయకచర్యల్లో పాల్గొన్నారు. పరిసరప్రాంతాల్లో దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. 2కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు గుజరాత్ కు బయల్దేరారు. ప్రమాదంపై గుజరాత్ సిఎంకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఫోన్ చేసి ఆరా తీశారు. విమానంలో మాజీ సిఎం విజయ్ రూపానీ ఉన్నట్లు సమాచారం. అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి గురువారం లండన్ బయల్దేరిన ఫ్లయిట్ నెంబర్ ఏఐ-171 విమానం కూలిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో దానిలో 242 మంది ప్రయాణికులు ఉన్నారు. రన్‌వే నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ప్రమాదానికి గురైంది. మేఘాని నగర్ ఘోడాసర్ క్యాంప్ ప్రాంతంలో విమానం ఒక్కసారిగా కూలిపోయింది. దీంతో ఆ ప్రదేశం నుంచి దట్టమైన నల్లటిపొగ అన్ని వైపులకు వ్యాపించింది. ఫ్లైట్ రాడార్ 24 ప్రకారం విమానం 625 అడుగుల ఎత్తులో ఉండగా సిగ్నల్స్ కోల్పోయింది. ఈ క్రమంలో మధ్యాహ్నం1.39 సమయంలో పూర్తిగా కిందకు దిగిపోయి చెట్టును ఢీకొన్నట్లు ప్రాథమికంగా భావిస్తున్నారు. ప్రమాదానికి గురైన విమానం వైడ్‌బాడీ బోయింగ్ 787 డ్రీమ్ లైనర్. దీనిలో 300 మంది ప్రయాణించవచ్చు. ఇది 11 ఏళ్లుగా సేవలు అందిస్తోంది. సుదూర ప్రయాణం కావడంతో విమానంలో ఇంధనం కూడా భారీగా ఉండటంతో.. ప్రమాద తీవ్రత మరింత పెరిగింది. విమాన కూలిన విషయం తెలియగానే ఫైర్ ఇంజిన్లు ఆ ప్రాంతానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి. గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ కూడా ఆ విమానంలో ఉన్నట్లు ఏబీపీ పత్రిక పేర్కొంది. ఈ ప్రమాదం విషయం తెలియడంతో కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కె.రామ్మోహన్ నాయుడు ఘటనా స్థలానికి బయల్దేరారు. కేంద్ర హోంశాఖా మంత్రి అమిత్‌షా గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌తో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితి తెలుసుకొన్నారు. ఈ ప్రమాదంపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) స్పందించింది. విమానానికి కెప్టెన్‌గా సుమిత్ సబర్వాల్, ఫస్ట్ ఆఫీసర్‌గా క్లైవ్ కుందర్ వ్యవహరించినట్లు- పేర్కొంది. సుమిత్‌కు ఎల్‌టీసీగా 8,200 గంటలు, కోపైలట్‌కు 1,100 గంటల అనుభవం ఉన్నట్లు వెల్లడించింది. ఏటీసీ నుంచి వచ్చిన సమాచారం మేరకు ఈ విమానం రన్‌వే 23 నుంచి గాల్లోకి ఎగిరినట్లు తెలిపింది. కొద్ది సేపటికే ఆ ఎయిర్ క్రాఫ్ట్ నుంచి ఏటీసీకి మేడేకాల్ (అత్యవసర కాల్) వచ్చిందని వెల్లడించింది. ఆ తర్వాత కూలిపోయినట్లు పేర్కొంది. ఈ ప్రమాదంపై సమాచారం కోసం హాట్‌లైన్ నెంబర్ 1800 5691 444 ఏర్పాటు- చేసినట్లు- తెలిపింది. తమ సామాజిక మాధ్యమం, ఎయిర్‌ఇండియా వెబ్‌సైట్‌లో కూడా ప్రమాద వివరాలు, అప్‌డేట్లు- ఉంటాయని పేర్కొంది. ప్రమాదం జరిగిన వెంటనే తదుపరి ప్రకటన వెలువడే వరకు అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టులో ఫ్లైట్ ఆపరేషన్స్‌ను సస్పెండ్ చేశారు.

## తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీ

రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శిగా లోకేష్ కుమార్‌ను నియమించింది. ఆయనకు చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ (సీసీఎల్ఏ) చీఫ్ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించింది. హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌గా హరిచందన దాసరిని నియమించింది. తెలంగాణ ఆయిల్‌ఫెడ్ ఎండీగా జె.శంకరయ్యను నియమించింది. తెలంగాణ భవన్ ముఖ్య కార్యదర్శిగా గౌరవ్ ఉప్పల్ బదిలీ చేసింది. సమాచార కమిషన్ సెక్రటరీగా భారతీ లకపతినాయక్‌ను నియమించింది. హన్మకొండ జిల్లా కలెక్టర్‌గా స్నేహ శబరీష్, నిజామాబాద్ జిల్లా కలెక్టర్‌గా టి.వినయ్ కృష్ణారెడ్డిని బదిలీ చేసింది. రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ స్పెషల్ సెక్రటరీగా రాజీవ్‌గాంధీ హనుమంతును నియమించింది.

స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్‌గా ఈ నవీన్ నికోలస్‌ను బదిలీ చేసింది. ఆర్ అండ్ ఆర్ కమిషనర్‌గా కె. శివకుమార్ నాయుడును నియమించింది. ఇక సాధారణ పరిపాలన శాఖ సంయుక్త కార్యదర్శిగా చిట్టెం లక్ష్మిని బదిలీ చేసింది. జి. సృజనకి మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించింది. వ్యవసాయ, సహకారశాఖ సంయుక్త కార్యదర్శిగా ఎల్. శివశంకర్‌ను నియమించింది.

## మోగిన బడిగంటలు

బడి ఒడిలోకి అడుగుపెట్టారు. వేసవి సెలవుల తర్వాత రాష్ట్రంలోని 41 వేల స్కూళ్లు, గురుకులాలు, వసతిగృహాలు గురువారం తెరుచు కొన్నాయి. దీంతో దాదాపు 60 లక్షల మంది విద్యార్థులు తిరిగి బడిబాటపట్టనున్నారు. ఇన్నాళ్లు సెలవుల మజాను ఆస్వాదించి.. ఆటలు పాటలతో గడిపిన చిన్నారులంతా సోమవారం నుంచి చదువుల ప్రపంచంలోకి అడుగుపెట్టనున్నారు. నేపథ్యంలో ప్రభుత్వ బడులను మరింత బలోపేతం చేసే, విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకు పాఠశాల విద్యాశాఖ పటిష్ఠ కార్యాచరణను సిద్ధం చేసింది. నూతన విద్యాసంవత్సరం లో చేపట్టే కార్యక్రమాలతో పాఠశాల విద్య, సమగ్ర శిక్ష, స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ టెక్నాలజీ (సైట్)లకు అధికారులు వేర్వేరు ప్రణాళికలను రూపొందించారు.

## ఆదిలాబాద్ జిల్లాలో పిడుగుపాటు

ఆదిలాబాద్,జూన్12: ఆదిలాబాద్ జిల్లాలో పిడుగుపాటు ఆరుగురు రైతలను బలితీసుకుంది. వేర్పవేరు ప్రాంతాలో పిడుగపాటు కారణంగా మొత్తం ఆరుగురు మృతి చెందారు. విత్తనాలు వేయడానికి వెళ్లిన సమయంలో పిడుగు పడడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. అకాల వర్షం ఆరుగురు రైతులను పొట్టనబెట్టుకుంది. రెండు రోజులుగా అడపాదడపా కురిసిన వర్షాలతో విత్తనాలు వేసేందుకు సిద్ధమైన రైతుల కుటుంబాల్లో విషాదం నింపింది. ఏజెన్సీలోని గాదిగూడ మండలం పిప్పిరిలో 14 మంది రైతులు వ్యవసాయ కూలీలతో కలిసి మొక్కజొన్న విత్తులు వేసే క్రమంలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం వచ్చింది. వర్షం నుంచి రక్షణ కోసం పొలంలోనే ఉన్న కర్రలతో ఏర్పాటు చేసిన గుడిసెలోకి అందరు వెళ్లారు. అదే సమయంలో గుడిసెపై పిడుగు పడింది. ఈ ఘటనలో పెందూర్ మాదర్రావు(45), సంజ(22), మంగం భీంబాయి (40), సిడాం రాంబాయి (45) అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన 10 మందిని తొలుత ఝరి ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి ఆ తరువాత రిమ్స్ ఆసుపత్రికి తరిలించారు. జిల్లాలోని బేల మండలంలో వేర్వేరు ప్రాంతాల్లో పడిన పిడుగుపాట్లకు ఇద్దరు మహిళలు మృతిచెందారు. సాంగిడిలో పొలం పనులు చేస్తున్న నందిని (30), సోన్ఖాస్‌లో పత్తి విత్తనాలు వేస్తున్న సునీ(35)పై పిడుగు పడడటంతో అక్కడికక్కడే మృతి చెందారు. ఉదయం పొలం పనులకు వెళ్లినవాళ్లు తిరిగిరాని లోకాలకు వెళ్లడంతో కుటుంబాలు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నాయి. ఉట్నూర్ మండలం కుమ్మరితాండలో వ్యవసాయ పనులు చేస్తున్న ముగ్గురు రైతులు రహదారిపై వెళ్తున్న దాదాపు 15 మంది బాటసారులు.. వర్షం రావడంతో పొలంలోని పశువుల పాకలోకి వెళ్లారు. ఆ సమయంలో పిడుగుపడటంతోనే కుమ్మరితాండలోని ఒకే కుటుంబానికి చెందిన రైతులు బోకన్ ధన్‌రాజ్ (27), నిర్మల (36), టోకన్ కృష్ణబాయి (30)లకు గాయాలయ్యాయి. తాంసీ మండలం బండలానాగాపూర్లోని రామాలయంపై పిడుగు పడటంతో పైనున్న ఆలయం గోపురం స్వల్పంగా ధ్వంసమైంది.

## ఆర్థిక భద్రతలో సిఎలదే కీలక పాత్ర



డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్,జూన్12:దేశ ఆర్థిక ఆరోగ్య భద్రతను చార్టెడ్ అకౌంట్లు సమర్థంగా నిర్వహిస్తు న్నారని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు చెప్పారు. జాతీయ స్థాయి సిఏ విద్యార్థుల సదస్సులో భాగంగా ముఖ్యోపన్యాసం ఇచ్చారు. హైదరాబాద్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో భట్టి కీలక వ్యాఖ్యలు చేశారు. సిఏ అంటే కేవలం ఉద్యోగం మాత్రమే కాదు, ఇది జాతి నిర్మాణంలో భాగస్వామ్యం అన్నారు. మీ నిజాయితీయే మీ అత్యంత విలువైన ఆస్తి. -టెక్నాలజీ, ఆటోమేషన్ వేగంగా మారుతున్న ఈ యుగంలో నైతికతకు కట్టు-బడి ఉండే అవసరం మరింత పెరిగింది. మీరు చేసే ప్రతి పని నిజాయితీ, సమన్యాయం, బాధ్యతను ప్రతిబింబించాలని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. భవిష్యత్ తెలంగాణను ప్రపంచ పటంలో నిలపాలనే లక్ష్యంతో, రాష్ట్ర ప్రభుత్వం అనేక మెగాపథకాలపై దృష్టిసారించినట్లు- భట్టి విక్రమార్క తెలిపారు. ముఖ్యంగా, హైదరాబాద్‌ను చార్టెడ్ అకౌంట్లకు ఆర్థిక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పార్క్‌ల ద్వారా హైదరాబాద్‌ను గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని వివరించారు. తెలంగాణ ఈ రోజు దేశంలోని ఇతర రాష్ట్రాలతో కాదు, ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ- పడుతోంది. రీజినల్ రింగ్ రోడ్, మూసీ రివైటలైజేషన్, ఫ్యూచర్ సిటీ- ప్రాజెక్టుల వంటి యోచనలతో తెలంగాణ అభివృద్ధిలో మైలురాళ్లుగా నిలుస్తోంది,‘ అని డిప్యూటీ- సీఎం వ్యాఖ్యానించారు. ఈ సదస్సులో పాల్గొన్న విద్యార్థులకు భట్టి విక్రమార్క జ్ఞానాన్ని, నైతికతను రెండు చేతుల్లో పట్టు-కొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. చార్టెడ్ అకౌంట్ల కృషి తెలంగాణ రైజింగ్ లో భాగస్వామ్యం కావాలని, రాష్ట్రం అభివృద్ధి పథంలో వేగంగా దూసుకెళ్లేలా అందరూ కలిసికట్టుగా పనిచేయాలన్నారు.

## పబ్‌లో హంగామా..నటి కల్పికపై కేసు నమోదు

హైదరాబాద్,జూన్12: ప్రిజం పబ్ లో నానా హంగామా చేసిన నటి కల్పిక పైన పోలీసులు కేసు నమోదు చేశారు. గత నెల 29న, రాత్రి సమయంలో పబ్‌కి వెళ్లిన కల్పిక అక్కడి సిబ్బందిపై అసభ్యంగా ప్రవర్తించింది. అర్ధరాత్రి సమయంలో పబ్బులో తనకు కాంప్లిమెంటరీ కావాలని హంగామా చేయడంతో, అక్కడికి పోలీసులు వచ్చారు. పోలీసుల పైన కూడా కల్పిక దురుసుగా వ్యవహరించారు. అంతేకాకుండా

పబ్బులో ప్లేట్లు గ్లాసులుతో పాటు ఫర్నిచర్‌ని కూడా కల్పిక ధ్వంసం చేసింది. ఈ నేపథ్యంలో, ప్రిజం పబ్ యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసును విచారించిన అనంతరం కోర్టు అనుమతి తో పోలీసులు నటి కల్పికపై కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై ఇంకా విచారణ కొనసాగుతోంది. సినీ రంగంలో గుర్తింపు తెచ్చుకున్న కల్పికపై ఇటువంటి ఆరోపణలు రావడంతో సినీ వర్గాల్లో కలకలం రేగింది.

# అంతరాష్ట్ర ట్రాన్స్ ఫార్మర్ల దొంగ అరెస్ట్....!!

## నవాబ్ పేట్ ఎస్సైని అభినందించిన జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి.

**వికారాబాద్ జిల్లా, జూన్ 12,అక్షరం ప్రతినిధి:**

సుదీర్ఘకాలంగా తప్పించుకు తిరుగుతున్న అంతర్రాష్ట్ర ట్రాన్స్‌ఫార్మర్ల దొంగ అరెస్ట్ 30కి పైగా కేసులలో నిందితుడిని ఉత్తర ప్రదేశ్‌లో నవాబ్‌పేట్ ఎస్ఐ అరుణ్ కుమార్ చాకచక్యంగా పట్టుకున్నారు.వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యలయంలో ఎస్ఐ అరుణ్ కుమార్ ని జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి అభినందించారు.

వికారాబాద్ జిల్లాతో పాటు పలు పొరుగు జిల్లాలలో రైతులు విద్యుత్ శాఖకు తీవ్ర నష్టం కలిగిస్తూ,సంవత్సరాలుగా పోలీసులకు సవాలుగా మారిన అంతర్రాష్ట్ర ట్రాన్స్‌ఫార్మర్ల దొంగ నందులాల్ రాజ్ బార్‌ను నవాబ్‌పేట్ పోలీసులు ఎట్టకేలకు అరెస్టు చేశారు. 30కి పైగా ట్రాన్స్‌ఫార్మర్ల దొంగతనం కేసులలో నాన్-బెయిలబుల్ వారెంట్లు (ఎన్ బి డబ్ల్యుఎస్) పెండింగ్‌లో ఉన్న ఇతడిని,వారం రోజుల పాటు శ్రమించి ఉత్తర ప్రదేశ్‌లోని అతని స్వస్థలంలో అదుపులోకి తీసుకున్నారు.

నందులాల్ రాజ్ బార్ (వయస్సు 35,తండ్రి స్వామి చరణ్,వృత్తి: గ్యాస్ వెల్డింగ్, నివాసం చెన్నై గ్రామం,బిలాదియా గుంజన్, అజంగఢ్ జిల్లా, ఉత్తర ప్రదేశ్) ఒక వ్యవస్థీకృత నేరస్థుడు. ఇతను తన గ్యాస్ వెల్డింగ్ వృత్తిని అడ్డుపెట్టుకుని, నిర్మానుష్య ప్రాంతాలలోని వ్యవసాయ క్షేత్రాల వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లను లక్ష్యంగా చేసుకుంటాడు.అందులోని అత్యంత విలువైన కాపర్ వైరు, ఆయిల్‌ను దొంగిలించి ఇతర రాష్ట్రాలలో అమ్మి సొమ్ము చేసుకుంటాడు.

2020-21 సంవత్సరాలలో నవాబ్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో 10కి పైగా కేసులలో అరెస్ట్ అయి జైలుకు వెళ్ళాడు. అనంతరం బెయిల్‌పై బయటకు వచ్చి, వికారాబాద్ గౌరవ జఎఫ్ సి ఎం కోర్టులో జరుగుతున్న విచారణకు హాజరు కాకుండా పరారీలో ఉన్నాడు. దీంతో న్యాయస్థానం నిందితుడిపై నాన్-బెయిలబుల్ వారెంట్ జారీ చేసి, తక్షణమే పట్టుకుని కోర్టు ముందు హాజరుపరచాలని పోలీసులను ఆదేశించింది, న్యాయస్థానం ఆదేశాల మేరకు, జిల్లా ఎస్పీ శ్రీ కె. నారాయణ రెడ్డి,ఐపిఎస్ పర్యవేక్షణలో, నవాబ్‌పేట్ ఎస్ఐ అరుణ్ కుమార్, వారి సిబ్బందితో ఒక ప్రత్యేక బృందం ఏర్పడింది. నిందితుడు ఉత్తర ప్రదేశ్‌లో ఉన్నట్లు పక్కా సమాచారం అందుకుని,అక్కడికి వెళ్ళారు. వారం రోజులకు పైగా అజంగఢ్ జిల్లాలో మకాం వేసి, స్థానిక పరిస్థితులను అధిగమించి, నిందితుని కదలికలపై నిఘా




పెట్టి, అత్యంత చాకచక్యంగా అతడిని అదుపులోకి తీసుకున్నారు. క్లిష్టమైన ఈ ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేసిన నవాబ్‌పేట్ ఎస్ఐ అరుణ్ కుమార్, సిబ్బందిని జిల్లా ఎస్పీ శ్రీ కె. నారాయణ రెడ్డి,ఐపిఎస్ తన కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.."రైతులకు జీవనాధారమైన కరెంట్‌ను అందించే ట్రాన్స్‌ఫార్మర్లను దొంగిలించి, వారిని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న నేరస్థులను వదిలిపెట్టే ప్రసక్తే లేదు. ఎంత దూరంలో ఉన్నా, ఎంత కాలమైనా చట్టం నుండి తప్పించుకోలేరని ఈ అరెస్ట్ నిరూపిస్తోంది. ఈ ఆపరేషన్‌లో నవాబ్‌పేట్ పోలీసుల కృషి, అంకితభావం ప్రశంసనీయం," అని అన్నారు.

# అడుక్కుంటే రావు.. పోరాడి హక్కులను సంపాదించుకోవాలి.

## టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కన్వీనర్, కోకన్వీనర్ లు మిట్టపల్లి మధు, ..మంచిర్యాల జిల్లాలో విజయవంతంగా సభ్యత నమోదు కార్యక్రమాలు.

**బెల్లంపల్లి, జూన్ 13( అక్షరం న్యూస్)**

హక్కులు అడుక్కుంటే రావని పోరాడి సాధించుకోవాలని టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభ సన్నాహక కమిటీ జిల్లా కన్వీనర్ మిట్టపల్లి మధు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో టిడబ్ల్యు జెఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యు జెఎఫ్ కో కన్వీనర్ లు కామెర వెంకటస్వామి. గట్టు సత్య గౌడ్ లతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టుల స్వచ్ఛందంగా సంఘంచేరి సభ్యత్వాన్ని నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడేది టీడబ్ల్యూజేఎఫ్ సంఘం మాత్రమేనని అన్నారు. జర్నలిస్టుల కనీస సమస్యలను ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని విమర్శించారు. కొత్త ప్రభుత్వం కొలువు తీరి దాదాపు గా


రెండేళ్లు గడిచినా జర్నలిస్టు సమస్యలపై దృష్టి పెట్టలేదని అన్నారు. అక్రిడిటేషన్ కార్డులకు ఇంకా స్టికర్లు వేస్తూ కాలం వెళ్ళదీస్తున్నారని, పేరుకు హెల్త్ కార్డులు ఇచ్చారని, అవి పనిచేయడం లేదని చెప్పారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు తదితర సమస్యలపై సంఘం అవిశ్రాంత ఉద్యమాలు చేస్తున్నదని గుర్తు చేశారు. ప్రస్తుతం జర్నలిస్టులు దయనీయ పరిస్థితుల్లో ఉన్నారని అభిప్రాయపడ్డారు. అలాగే చిన్న పత్రికల పరిస్థితి మరీ దారుణంగా ఉందని అన్నారు. సంఘ సభ్యుల%శీ%దరూ కూడా ఐక్యమత్యంగా ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం మరింత జాప్యం చేయడం తగదని, దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.



జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ జాప్యాన్ని నిరసిస్తూ, సమస్యల పై సమిష్టి పోరాటానికి జర్నలిస్టులు సన్నద్ధం కావాలని వారు పేర్కొన్నారు. జిల్లాలో పెద్ద ఎత్తున సభ్యత్వాన్ని నమోదు చేసుకొని జిల్లా మహాసభలకు సిద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ సభ్యులు మహమ్మద్ అబ్దుల్ ఆఫీస్, శానకొండ శ్రీనాథ్, జాగిరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరా లోని అంతరాయాలను తగ్గించాలి...

## ట్రాన్స్ఫార్మర్ ఫెయిల్యూర్స్ తగ్గించాలి .. ఖమ్మం సూపరింటెండెంట్ ఇంజనీర్, ఆపరేషన్ ఇనుగుర్తి శ్రీనివాస్ చారి



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 12 /వైరా (అక్షరంన్యూస్)**

వైరాలోని ఎన్ వి ఎస్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో టిజీ ఎన్ పిడి సిఎల్, వైరా డివిజన్లోని వైరా, బోనకల్, మధిర, ఎరుపాలెం మండల ల విద్యుత్ ఉద్యోగులతో, సిబ్బంది తోక్షేత్రస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు .ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా ఖమ్మం సూపరింటెండెంట్ ఇంజనీర్, ఆపరేషన్ ఇనుగుర్తి శ్రీనివాస్ చారి పాల్గొనిఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ సరఫరా లోని అంతరాయాలను తగ్గించాలని కోరారు.ట్రాన్స్ఫార్మర్ ఫెయిల్యూర్స్ తగ్గించాలని కోరారు. విద్యుత్ బిల్లులను ఇవ్వడం సకాలంలో పూర్తి చేయాలని కోరారు.అట్లనే రెవిన్యూ కలెక్షన్ వసూళ్లను పెంచాలని చెప్పారు. అలాగే క్రొత్త గా వచ్చే మీటర్ లు సకాలంలో బిగించాలి అని మరియు క్షేత్రస్థాయిలోని సిబ్బంది విద్యుత్ వినియోగదారులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను త్వరతగాతినా పూర్తి చేయాలని చెప్పారు. అలాగే సిబ్బంది కన్స్యూమర్స్, రైతులని ఇబ్బంది పెట్టకుండా మరియు ఎలాంటి అవినీతికి పలుపడకుండా పరదర్శగా వినియోగదారులకి మెరుగైన సేవలు అందించి డిపార్ట్మెంట్ కీ గౌరవం తీసుకుని రావాలి, అలాగే ప్రతి ఒక్కరు హెడ్ క్వార్టర్ లో ఉండాలి అని తెలిపారు.ఈ సమావేశంలో వైరా డివిజన్ డిఈ బి. శ్రీనివాసరావు , ఖమ్మం సర్కిల్ ఎస్ ఏ ఓ





శ్రీధర్ , మరియు ఏఓ రెవిన్యూ వైరా డివిజన్లోని వైరా మధిర ఏడీలు, ఏఈలు, సబ్ ఇంజనీర్స్, ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ సిబ్బంది, ఏ ఏ ఓ లు జేఏవోలు, ప్రైవేటు బిల్లింగ్ ఏజెన్సీ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాల పనులను త్వరితగతిన పూర్తి చేయాలి.

## అధికారులను ఆదేశించిన అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్.

జనగామ జిల్లా / రఘు నాథపల్లి/(అక్షరం న్యూస్)జూన్ 12:

అమ్మ ఆదర్శ పాఠశాలపనుల ను సకాలంలో పూర్తి చేయాలని జనగామ జిల్లా అదనపుకలెక్టర్ పి%శీ%కేష్ కుమార్ అన్నారు

గురువారం మండలంలో ని కంచనపల్లి మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ స్కూల్, నిడిగొండ జిల్లా పరిషత్ హై స్కూల్ లో చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులను సంబంధిత అధికారులతో పర్యవేక్షించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన పాఠశాల అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి నివేదికలను అందజేయాలని అధికారులను ఆదేశించారు.

పాఠశాలలు పునః ప్రారంభమైనందున ఈ విద్యా సంవత్సరంలో పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు.విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగరాదని, అధికారులు తక్షణం చర్యలు తీసుకోవాలన్నారు.

కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజయ్య, ఎంపీడీవో శ్రీనివాసులు పంచాయతీ రాజ్ ఏ .ఈ. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# గొల్ల, కురుమలసొసైటీ ఎన్నికలు నిర్వహించాలి.



**జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరంన్యూస్)జూన్ 12:**

గొల్ల కురుమ సొసైటీలకు ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వం చర్యలు తీస కోవాలని గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం మండల అధ్యక్షుడు గుండా వెంకటయ్య అన్నారు. మండలంలోని కోడూరు.. గబ్బెట, కంచనపల్లి గ్రామాలలో గురువారం జరిగిన గొర్రెలు, మేకల పెంపకందారుల సమావేశాలలో ఆయన పాల్గొని మాట్లాడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం డీడీలు తీసిన గొల్లకురుమలకు ఒక్కొక్కరికి రూ.2 లక్షల నగదు బదిలీ చేస్తామని హామీ ఇచ్చిన, అమలులో మాత్రం ఆమడ దూరంలోనే నిలిచిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పది సంవత్సరాల నుండి సొసైటీ ఎన్నికలు నిర్వహించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. కార్యక్రమంలో కేమిడి యాదగిరి, మద్దూరి రాంనర్సయ్య, వెం కటాచలం. జిట్టబోయిన రాజు, కర్రె యాదగిరి, మేకల ఐలయ్య, కేమిడి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# యరమల రామ ముత్తారెడ్డి కి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన నివాళి..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 12/ తల్లాడ (అక్షరంన్యూస్)**

తల్లాడ మండలం రంగాపురం గ్రామానికి చెందిన యరమల రామ ముత్తారెడ్డి ఇటీవల మృతి చెందారు. గురువారం దశదిన కార్యక్రమం వారి స్వగృహం నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లాడమండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై వారి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమం తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ , జక్కంపూడి కిషోర్ , లక్ష్మి పురం మాజీ సర్పంచ్ ఓబుల సీతారాం రెడ్డి, ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి కిరణ్ కుమార్, భూతం కృష్ణ అర్జున్ , భూక్య అంజయ్య, బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలలో పౌష్టికాహారం



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/(అక్షరం న్యూస్)జూన్ 12:**

అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల ఎదుగుదలకు పౌష్టికాహారం అందిస్తామని అంగన్వాడీ టీచర్లు అన్నారు. అమ్మ మాట-అంగన్వాడీ బాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని కంచనపల్లి, బానా జీ పేట, రామచంద్ర గూడెం తో పాటు మండలకేం ద్రంలో అంగన్వాడీ టీచర్లు మూడు సంవత్సరాలు నిండిన చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలని కోరుతూ గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా చిన్నారులకు సులువుగా అర్థమయ్యేటట్లు ఆట..పాట.. కథల ద్వారా విద్యా భోదన చేస్తామని. పిల్లలకు శాస్త్రీయ పరిజ్ఞానంతో పాటు పరిశుభ్రతపై సం పూర్ణ అవగాహన కల్పిస్తామని అన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్ సరస్వతి, అంగన్వాడీ టీచర్లు సుజాత, రాజేశ్వరి, సరోజ, సౌందర్య, విమల, మమత, కోమలత, కవిత, రాజమణి, శ్రీలత, మంజుల, మహేశ్వరి, అండా లు తదితరులు పాల్గొన్నారు.

# నేడు రైతు చట్టాలపై అవగాహన కార్యక్రమం- ఏవో భాస్కర్

**ఓదెల/పెద్దపల్లి జూన్12(అక్షరం న్యూస్)**



రైతులకు రైతు చట్టాలపై అవగాహన కార్యక్రమం విజయవంతం చేయాలని వ్యవసాయ అధికారి భాస్కర్ తెలిపారు ఈ సందర్భంగా అక్షరం ప్రతినిధితో మాట్లాడుతూ ఓదెల మండల కేంద్రం లో నీ రైతు వేదిక లో ఉదయం 10 గంటలకు జిల్లా న్యాయ ప్రాధికార సంస్థ ద్వారా జిల్లా న్యాయమూర్తి ఆధ్వర్యంలో " రైతు చట్టాల పై " రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు మండలంలోని రైతులు అధిక సంఖ్యలో పాల్గొని రైతు చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏవో భాస్కర్ తెలిపారు . ఈ కార్యక్రమానికి జిల్లా జడ్జి మరియు న్యాయ అధికారులు మరియు వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొననున్నారు. రైతులు అధిక సంఖ్య లో పాల్గొని రైతు చట్టాల పై అవగాహన పెంచుకోవాలి అని తెలిపారు.

మండల వ్యవసాయ అధికారి భాస్కర్ తెలిపారు రైతులంతా పాల్గొని అవగాహన సదస్సును విజయవంతం చేయాలని తెలిపారు

# అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటనపై ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి దిగ్భ్రాంతి..

## బాధిత కుటుంబ సభ్యులకు కేంద్ర ప్రభుత్వం అండగా నిలవాలని సూచన...

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 12 (అక్షరంన్యూస్)**



గుజరాత్ లోని అహ్మదాబాద్ నుంచి లండన్ బయలుదేరిన విమాన ప్రమాద ఘటన ఈరోజు చోటుచేసుకోగా.. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రయాణికులు అంతా క్షేమంగా ఉండాలని ఆకాంక్షించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని..బాధిత కుటుంబ సభ్యులకు అండగా నిలవాలని సూచించారు. కేంద్ర పౌర విమానయానం శాఖ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా.. తగిన చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా కోరారు.

# నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత....

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు**

**చేసిన పనులు జీవితకాలం స్థిరంగా ఉండాలి..**

**నగరంలోని అర్హులైన నిరుపేదలకు మొదటి దశలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు..**

**ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 5వ డివిజన్ ఖానాపురం ప్రాంతంలో స్టార్మ్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల..**





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 12 (అక్షరంన్యూస్ )

నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.

గురువారం మంత్రివర్యులు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ లతో కలిసి ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 5వ డివిజన్ ఖానాపురం ప్రాంతంలో పర్యటించి టి.యు.ఎఫ్.ఐ.డి.సి. నిధులు 50 లక్షలతో నిర్మించనున్న స్టార్మ్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా లిమంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూలి ప్రజల సహకారం వల్ల ఖమ్మం నగరం పరిశుభ్రంగా ఉంటుందని, ఈ సహకారం మరింత కొనసాగించాలని మంత్రి కోరారు. ఖమ్మం నగరం ప్రజలకు మాత్రమే చెందుతుందని, కలెక్టర్, ఉన్నతాధికారులు, మంత్రులు మారుతూ ఉంటారని, ప్రజలు మాత్రం తరతరాలుగా జీవితకాలం ఇక్కడే నివసించాలి కాబట్టి మనమంతా మన నగరాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుకోవాలని అన్నారు.

నగరంలో పరిసరాల పరిశుభ్రత, పచ్చని చెట్లు ఉండేలా చూడాలని, వీలైన చోట మొక్కలు నాటడం పట్ల ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని అన్నారు. నగరంలో గుడిసెల్లో ఉంటూ అర్హులైన కటిక నిరు పేదలందరికీ మొదటి దశలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. మురికి కాల్వల వెంబడి బతకాల్సిన అవసరం ప్రజలకు లేదని, భూమిలేని నిరు పేదలకు ప్రభుత్వ భూములలో కాలనీలు ఏర్పాటు చేస్తామని అన్నారు.

గతంలో వైయస్సార్ కాలని వద్ద పట్టాలు ఇస్తే కొంతమంది వెళ్లమని చెప్పారని, నేడు అదే ప్రాంతం అభివృద్ధి చెంది మల్టీప్లెక్స్ లు కూడా వస్తున్నాయని అన్నారు. బైపాస్ రోడ్డు వేసే సమయంలో ఇక్కడ ఎవరు లేరు ఎందుకు అని విమర్శించారని నేడు ఆ రోడ్డు సరిపోవడం లేదని అన్నారు.

నగరంలో పెరుగుతున్న జనాభా ప్రకారం అవసరమైన సౌకర్యాల కల్పన, అభివృద్ధి కార్యక్రమాలు చేయడం పాలకుల బాధ్యతని అన్నారు. డివిజన్ లో ఉన్న ప్రజలు జరుగుతున్న అభివృద్ధి పనులు సక్రమంగా పూర్తి అయ్యేలా పర్యవేక్షించాలని అన్నారు. ఖమ్మం నగరానికి వచ్చే సంవత్సరం మరో 200 నుంచి 300 కోట్లు అభివృద్ధి పనుల నిమిత్తం ప్రభుత్వంచే మంజూరు చేయించడం జరుగుతుందని అన్నారు.

కార్యక్రమంలో లినగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ,లి 5వ డివిజన్ లో గతంలో కోటి రూపాయలతో చేపట్టిన సీసీ రోడ్, డ్రైన్ నిర్మాణ పనులు పూర్తి చేశామని, ప్రస్తుతం మరో 50 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. ప్రతి ఒక్కరి ఇంటి ముందు సిసి రోడ్డు, డ్రైయిన్ నిర్మాణ పనులు సక్రమంగా జరుగుతున్నాయో లేదో పర్యవేక్షించాలని అన్నారు.

సిసి డ్రైన్ ల మీద ర్యాంపు నిర్మాణం చేయవద్దని, ఎటువంటి ఆక్రమణలు జరగవద్దు అని అన్నారు.రాబోయే వర్షా కాలంలో మురుగునీరు పొంగి పొర్లకుండా 30 మంది పారిశుధ్య కార్మికులు, ట్రాక్టర్, జేసిబితో ప్రతి డివిజన్ లో డ్రైయిన్ శుభ్రం చేస్తున్నామని మేయర్ తెలిపారు. కార్పొరేషన్ పరిధిలో మట్టి రోడ్డు లేకుండా అభివృద్ధి చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

లిఅదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూలి ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్న మున్సిపల్ సిబ్బంది, అధికారులు, ప్రజలకు ముందుగా శుభాకాంక్షలు తెలిపారు. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల మంచి ఆరోగ్యం లభిస్తుందని అన్నారు.

కార్పొరేషన్లు, ఎస్సీ కాలనీలు, కొత్తగా విలీనమైన ప్రాంతాలలో సీసీ రోడ్లు, డ్రైయిన్ నిర్మాణ పనులు చాలా కీలకమని, వీటిని నాణ్యతతో నిర్మించుకునేలా ప్రజలు, ప్రజా ప్రతినిధులు పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ కోరారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, ఆర్డీఓ నరసింహా రావు, నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమీషనర్ షఫీ ఉల్లా, మునిసిపల్ ఇంజినీరింగ్ ఖమ్మం డివిజన్ కార్య నిర్వాహక ఇంజనీర్ వి. రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, కార్పొరేటర్ లు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలు వరదలపై అప్రమత్తంగా ఉండాలి..

**వరద నిర్వహణకు హైదరాబాద్ తరహాలోనే జిల్లాల్లో ఏర్పాట్లు..**

**ప్రకృతి విపత్తుల విభాగం బలోపేతానికి ఉన్నత స్థాయి కమిటీ..**

**వారం రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశం..**

**నష్టం జరిగాక కాదు.. నష్టం జరగకముందే స్పందించాలి..**

**రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 12 (అక్షరంన్యూస్)

హైదరాబాద్:- ఈ ఏడాది రాష్ట్రంలో సాధారణ కంటే ఎక్కువ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ ( ఐఎండీ) హెచ్చరికల నేపథ్యంలో గోదావరి కృష్ణా నదీ పరివాహక ప్రాంతాల్లో వీలైనంతవరకు ప్రాణ , ఆస్తి, ఆర్థిక నష్టం జరగకుండా ఇప్పటి నుండే పకడ్బందీ చర్యలు తీసుకొంటూ అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు.

గోదావరి , కృష్ణా నదీ పరివాహక ప్రాంతాల్లో వరద నిర్వహణపై ఆయా జిల్లాల కలెక్టర్లతో గురువారం నాడు సచివాలయంలోని తన ఛాంబర్లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రకృతి విపత్తుల వల్ల నష్టం జరిగిన తర్వాత స్పందించేదానికంటే నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. హైదరాబాద్ తరహాలోనే రాష్ట్ర స్థాయిలో ప్రధానంగా వరద ప్రభావిత ప్రాంతాలలో చేపట్టవలసిన చర్యలు, విపత్తుల నిర్వహణా విభాగం బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై హైడ్రా కమీషనర్ , అగ్నిమాపక డిజీ, విపత్తుల నిర్వహణ కమీషనర్ , కమాండ్ కంట్రోల్ సెంటర్ డైరెక్టర్ , నీటిపారుదల, ఆర్ %ఽ% బి, ఆరోగ్య శాఖల కమీషనర్లతో ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేశామని , ఈ కమిటీ వారం రోజుల్లో నివేదిక ఇస్తుందని కమిటీ నివేదిక ప్రకారం చర్యలు చేపడతామని తెలిపారు.

ఈ ఏడాది వర్షాకాల సీజన్ అనుకున్నదానికంటే 15 రోజుల ముందుగానే వచ్చిందని, దీనిని దృష్టిలో పెట్టుకొని జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని, అన్ని విభాగాలతో సమన్వయం చేసుకొని ప్రకృతి వైపరీత్యాల ప్రభావం వీలైనంతవరకు తగ్గించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

గోదావరి, కృష్ణా నదీ పరివాహక ప్రదేశాలలో జూలై, ఆగష్టు, సెప్టెంబర్ నెలల్లో హఠాత్తుగా వచ్చే వర్షాల వల్ల ఊహించని వరదలు వస్తున్నాయని, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఇప్పటి నుంచే పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ముఖ్యంగా పరీవాహక ప్రాంతాల్లోని నివాసితులను గుర్తించి వారిని అక్కడి నుంచి శాశ్వతంగా తరలించి వారికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇచ్చే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గత ఏడాది గోదావరి పరీవాహక ప్రాంతాల్లో తక్కువ సమయంలో ఎక్కువ వర్షం పడడం వల్ల నష్టం ఎక్కువగా జరిగిందని ఈసారి కూడా అటువంటి పరిస్థితి ఎదురైతే నష్టాన్ని తగ్గించే విధంగా ముందస్తుగా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.

రెవెన్యూ విపత్తుల నిర్వహణా శాఖ మూసపద్ధతికి స్వస్తి చెప్పి మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని అన్ని శాఖలతో సమన్వయంతో పని చేయాలన్నారు . హైదరాబాద్ లోని తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కమాండ్ %ఽ% కంట్రోల్ సెంటర్ కు, నిర్వహణ మరియు ముందస్తు హెచ్చరికల కోసం అవసరమైన యూజర్ ఐడీలను ఇవ్వాలని , గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఆయా జిల్లాల్లో పరిస్థితులను బట్టి వరదల కార్యాచరణ ప్రణాళికలను ఈనెల 30వ తేదీలోగా తయారు చేసుకోవాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఆపద మిత్ర వాలంటీర్స్, %చీణ=ఖీ% (అగ్నిమాపక మరియు విపత్తు నిర్వహణ శాఖ, మరియు ప్రత్యేక పోలీస్ విభాగంలోని %ాణ=ఖీ%) సహాయంతో తో సామాజిక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

వరద నియంత్రణ కట్టలు, చిన్న-మధ్య తరహా కాల్వలు, వర్షపు నీటి డ్రెయిన్‌లు మొదలైన వాటిని పరిశీలించి మరమ్మత్తులు చేపట్టాలన్నారు. ప్రతి మండలానికి వరద ప్రతిస్పందన ప్రణాళిక సిద్ధం చేయాలి %-% ఇందులో ఖాళీ చేయుటకు మార్గాలు, రిలీఫ్ క్యాంపుల ప్రదేశాలు, సంప్రదించవలసిన నెంబర్లు మొదలైనవి ఉండాలన్నారు. బోట్లు, లైఫ్ జాకెట్లు, అత్యవసర మరియు పొడి ఆహార కిట్లు ముందే సిద్ధంగా ఉంచాలి.ఇరిగేషన్, రెవెన్యూ, పోలీస్ మరియు ఆరోగ్య శాఖల సామాన్యంతో పనిచేయాలని కంట్రోల్ రూములు ప్రారంభించాలని అత్యధిక ప్రమాద ప్రాంతాలలో స్థానిక రేస్క్యూ బృందాలను ఏర్పాటు చేసి, వారికి ఖాళీ చేయుట, తక్షణ స్పందన చర్యలపై శిక్షణ ఇవ్వాలన్నారు.

అత్యవసర సమయాలలో, వరద భద్రత పై తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలతో ప్రత్యక్షంగా సమావేశాలు, పబ్లిక్ అడ్రస్ సిస్టంల ద్వారా అవగాహన కల్పించాలన్నారు.మొబైల్ వైద్య బృందాలను, అవసరమైన మందులు, నీటి శుద్ధి మాత్రలు, పారిశుధ్య కిట్లు వంటివి తగిన మొత్తంలో అందుబాటులో ఉంచాలన్నారు.

ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ కమీషనర్ హరీష్, అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ నాగిరెడ్డి, హైడ్రా కమీషనర్ రంగనాథ్, పంచాయితీరాజ్ కమీషనర్ సృజన, సిపి డిసిఎల్ డైరెక్టర్ ముష్రాఫ్ అలీ, వ్యవసాయ సహకార శాఖ డైరెక్టర్ బి. గోపి. ఐఎండీ అధికారిణి నాగరత్నం, ఆదిలాబాద్ , భద్రాద్రి కొత్తగూడెం, జోగులాంబ గద్వాల్, ములుగు, నిర్మల్, వనపర్తి జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

# తెలుగుసాహిత్యశిఖరం సినారె

కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ జూన్11/ అక్షరంన్యూస్: తెలుగు సాహిత్య రంగానికి ఎంతగానో కృషిచేసి ఉన్నతశిఖరాలకు ఎ దిగిన ఆదర్శమూర్తి డాక్టర్ సి నారాయణ రెడ్డి అని ప్రభుత్వ ఆదర్శ డిగ్రీ కళాశాల ప్రి న్సిపాల్ డాక్టర్ ఈ లక్ష్మీనారాయణ అన్నా రు గురువారం జ్ఞానపీఠ పురస్కార గ్రహీత పద్మభూషణ్ డాక్టర్ సి.నారాయణరెడ్డి ఏడ వ వర్ధంతి కార్యక్రమాన్ని ఎల్లారెడ్డిలోని ప్ర భుత్వ డిగ్రీ కళాశాల తెలుగు శాఖ ఐ క్యూ ఏసి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు కార్యక్రమంలో ముందుగా సినారె చిత్రపటా నికి ఆయనప అధ్యాపకులతో కలిసిపు ష్పాంజలి ఘటించి నివాళులర్పించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ సి నారాయణ రెడ్డి తెలుగు సాహితీ శిఖరం తెలంగాణకు గర్వ కారణమని ఆయన ర చనలుపాటలు మానవతా వాదాన్ని ప్రబో ధిస్తాయని అన్నారుడాక్టర్ సి నారాయణ రెడ్డి రచనలు సాహిత్య జీవిత విశేషాలను తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ వి శంకర య్య వివరించారు ప్రగతిశీల మానవతావా దిగా ఆయన రచనలు తెలుగు జాతిని మే లుకొలుపుతాయనిఅన్నారుఈ కార్యక్రమం లో తెలుగుశాఖ సహ ఆచార్యులు అమరే శం ప్రభాకర్ రావుఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారులు చంద్రకాంత్ రాణి అధ్యాపకు లు డాక్టర్ అరుణ్ కుమార్ డాక్టర్ సిద్ధురా జు డాక్టర్ గంగారెడ్డి కృష్ణ ప్రసాద్ డాక్టర్ గో దావరి శశి కుమార్ సంతోష్ కుమార్ సూప రింటెండెంట్ వసంత లక్ష్మి హరికృష్ణ రవీం దర్ భూషణం తదితరులు పాల్గొన్నారు



# ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను తనిఖీ చేసిన మంత్రి తుమ్మల..



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జూన్ 12 (అక్షరంన్యూస్)

గురువారం రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు ఖమ్మం నగరంలో జరుగు తున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు, వరద నీటి కాల్వ, రోడ్డు వెడల్పు పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లిమంత్రి తుమ్మల నాగేశ్వర రావులి వరద కాలువ వైడనింగ్ పనులు సి.ఆర్.జి. టవర్స్ దగ్గర పరిశీలించి వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. లకారం చెరువు, అల్లిపురం రోడ్డు గంగమ్మ తల్లి టెంపుల్ వద్ద కూడా కాల్వ పనులను మంత్రి తనిఖీ చేశారు.గంగమ్మ తల్లి దేవాలయం వద్ద కాల్వ ఆక్రమణ జరిగిందని వచ్చిన ఫిర్యాదుకు మంత్రి స్పందిస్తూ రెవెన్యూ అధికారులు టోపో మ్యాప్ ప్రకారం ఆక్రమణలను చెక్ చేయాలని మంత్రి ఆదేశించారు. అనంతరం రైల్వే స్టేషన్ లో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను మంత్రి పరిశీలించి, రోడ్డు విస్తరణలో దుకాణాలు కోల్పోతున్న వారికి ప్రత్యామ్నాయం చూపించాలని ఆదేశించారు. ఈ పర్యటనలో మంత్రి వెంట ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, ఆర్డీవో నర్సింహారావు, మునిసిపల్ ఇంజినీరింగ్ ఖమ్మం డివిజన్ కార్య నిర్వాహక ఇంజనీర్ వి. రంజిత్, సంబంధిత అధికారులు, కార్పొరేటర్ లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారమే రెవెన్యూ సదస్సులు తాసిల్దార్ దిరాజ్ కుమార్



ఓదెల/పెద్దపల్లి జూన్12(అక్షరం న్యూస్)

భూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు స్థానిక తాసిల్దార్ దిరాజ్ కుమార్ అన్నారు మండలంలోని గురువారం ఇందుర్తి గ్రామంలో ఏర్పాటుచేసిన రెవెన్యూ సదస్సులో తాసిల్దార్ దిరాజ్ కుమార్ మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యల పరిష్కారం కోసం గ్రామాల వారిగా రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్నట్లు చెప్పారు రైతులు సందేహాలు సదస్సుల ద్వారా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ సందర్భంగా రైతులు పలు సూచనలు సలహాలు చెప్పారు డాక్యుమెంట్ లేని వారు మరియు పూర్వ తప్పులు పడిన వాటికి సంబంధించినవి సెర్చ్ చేసుకోవాలని తెలిపారు రైతుల నుండి స్వీకరించిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి తొందరగా పరిష్కరిస్తామన్నారు ప్రభుత్వం చేపట్టిన సదస్సులు ఉపయోగించుకొని పట్టాదారులు భూ సమస్య పరిష్కరించుకోవాలని రైతులు సూచించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ సతీష్ రావు ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారం కోసం రైతులు నుండి 39 దరఖాస్తులు స్వీకరించామని పేర్కొన్నారు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టం తో భూ సమస్యలను పరిష్కారం కోసం గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని తాసిల్దార్ దిరాజ్ కుమార్ పేర్కొన్నారు ఈ సందర్భంగా ఈ రెవెన్యూ సదస్సుల ద్వారా మండలంలో ఈరోజు వరకు మొత్తం దరఖాస్తులు 1267 దరఖాస్తులు రావడం జరిగిందని వాటిని తొందర్లోనే పరిష్కరిస్తామని అన్నారు

# వివాహ వేడుకలకు హాజరైన సొసైటీ వైస్ చైర్మన్: ప్రశాంత్ గౌడ్



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జూన్12/అక్షరంన్యూస్:

ఎల్లారెడ్డి మున్సిపల్ కేంద్రం లోని రెండవ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు డు పాషా అన్న కూతురు వివాహానికి సొసై టీ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్ హాజరై వరుడి ని ఆశీర్వదించారు ఆయన వెంట మహేష్ భూమయ్యప్రశాంత్ బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు

# మృతుడి కుటుంబానికి పరామర్శించిన మాజీ మున్సిపల్ చైర్మన్: కుడుముల సత్యనారాయణ




కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/ జోన్ 12/ అక్షరం న్యూస్: ఎల్లారెడ్డి మండలంలోని కొక్కొండ గ్రామానికి చెందిన గోకలి సర్వా గౌడ్ గుండెపోటుతో గురువారం తెల్లవారు జామున మృతి చెందారు విషయం తెలు సుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్ కుడు ముల సత్యనారాయణ కొక్కొండ గ్రామాని కి వెళ్లిపార్థివ దేహానికి పూలమాలవేసి ని వాళులర్పించారు అనంతరం మృతుడి కు మారుడైన గణేష్ గౌడ్ ని ఓదార్చి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని కల్పించారు ఆయన వెంటమాజీ జెడ్పిటిసిసామెల్ మాజీ సర్పం చ్ లక్ష్మయ్య మాజీ ఉపసర్పంచ్ జీవన్ గౌ డ్ సిహెచ్ శ్రీనివాస్ సాయిలు రామానంద్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బచ్చం సా యిలు రంజ నాయక్ వేణు గౌడ్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు అనిల్ శ్రీనివాస్ రె డ్డితదితరులు పాల్గొన్నారు

# జిల్లా గ్రంథాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి, ప్రతినిధి జూన్-12 అక్షరం న్యూస్

గురువారం పెద్దపల్లి జిల్లా గ్రంథాలయాన్ని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టర్ తనిఖీ సమయంలో గ్రంథాలయంలో ఉన్న పాఠకులతో గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న అన్ని సదుపాయాల గురించి కలెక్టర్ చర్చించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి పోటీ పరీక్షలకు సిద్ధం అయ్యేందుకు అవసరమైన పుస్తకాలు అందుబాటులో లేని పక్షంలో వివరాలు అందించాలని, వెంటనే వాటిని తెప్పించి అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకుంటామని, గ్రంథాలయానికి వచ్చే పాఠకుల హాజరు రిజిస్టర్ పరిశీలించారు. గ్రంథాలయాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుంటూ పరీక్షలలో మంచి ఫలితాలు వచ్చేలా బాగా చదువుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# నిధులు కేటాయించిన నిర్మాణ పనులకు నోచుకోని కళాశాల

## 14 న హైదరాబాద్ లో ఓబీసీ పోరుబాట పుస్తక ఆవిష్కరణ

**జిల్లా నుండి పార్టీలకతీతంగా బీసీలు తరలిరావాలి.**

**ఓబీసీ సంఘం నాయకుల పిలుపు.**



**పెద్దపల్లి ప్రతినిధి జూన్ 12 అక్షరం న్యూస్**

ప్రముఖ ఐఏఎస్, మధ్యప్రదేశ్ ప్రిన్సిపల్ సెక్రటరీ పరికిపండ్ల నరహరి, హై కోర్టు న్యాయవాది పృధ్వీరాజ్ సింగ్ సంయుక్తంగా రచించిన ఓబీసీల పోరుబాట పుస్తక ఆవిష్కరణ ఈనెల 14 న హైదరాబాద్ సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ(పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ)లో నిర్వహించనున్నట్లు బీసీ సంఘం రాష్ట్ర నాయకులు మల్క రామస్వామి, పెద్దపల్లి మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఎల్.రాజయ్య తెలిపారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నుండి బీసీలకు, కులవృతులపై జరిగిన సామాజిక దాడి, ఆర్థిక దోపిడి, కాకా కలేల్కర్ కమీషన్ నుండి మండల్ కమీషన్, న్యాయమూర్తి రోహిణి కమిషన్ వరకు జరిగిన పరిణామాలను పుస్తకంలో పొందుపరిచారని తెలిపారు. పుస్తక ఆవిష్కరణ సదస్సుకు పార్టీలకు అతీతంగా ఓబీసీ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల ప్రతినిధులు, మేధావులు, అన్ని వర్గాల వారు హాజరవుతున్నారని చెప్పారు. బీసీలను చైతన్య పరిచి సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ముందుకు తీసుకెళ్లాలనే ఉద్దేశంతో ముద్రించిన పుస్తక ఆవిష్కరణకు రాష్ట్రం నలుమూలల నుండి కులాలకు, పార్టీలకు అతీతంగా ఓబీసీలు పెద్ద సంఖ్యలో వచ్చి విజయవంతం చేయాలని కోరారు. అనంతరం సదస్సు కరపత్రాలు ఆవిష్కరించారు. సమావేశంలో ఆలయ ఫౌండేషన్ ఇంచార్జి పరికిపండ్ల రాము, ఓబీసీ నాయకులు అనుమాల అనిల్, మేడవేన రవితేజ, అనుమాల అరుణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం కార్పొరేషన్ డివిజన్ల పెంపుదల డ్రాఫ్ట్ నోటిఫికేషన్ పై అభ్యంతరాలు సూచనలతో డిప్యూటీ కమిషనర్ కు సిపిఎం వినతిపత్రం.



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

గత వారం రోజుల క్రితం రామగుండం కార్పొరేషన్ లోని 50 డివిజన్లను 60 డివిజన్లుగా పెంపుదల చేస్తూ రామగుండం మున్సిపల్ కమిషనర్ డ్రాఫ్ట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. ఎన్ టి పి సి రామగుండం ఏరియాలో కొత్తగా చేసిన డివిజన్లలో ఇంటి నంబరు ఏ క్కడ ప్రారంభమై ఎక్కడ ముగుస్తుందో వివరంగా పొందుపరచలేదు, అలాగే భీమునిపట్నం ఏరియాను మూ డు పార్టులుగా మూడుడివిజన్లో చేర్చారు ఏ పార్టు ఎక్కడి నుండి ప్రారంభ మైతదో సూచించలేదు మరియు ప్రస్తుతం రెండవ డివిజన్ గా ఉన్న అన్నపూర్ణ కాలనీ 4బి2 ఇంటి నెంబర్ తో గల ఏరియా ను ఏ డివిజన్లోనూ సూచించలేదు. డివిజన్ల హద్దులతో కూడిన మ్యాప్ , ప్రకటించాలని, రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించి కొత్త డివిజన్ల తుది రూపం ఇవ్వాలని కోరడం జరిగింది ఇలాంటి పలు సూచనలతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ కమిషనర్ కి అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎంఎన్టిపిసి రామగుండం ఏరియా కార్యదర్శి ఎం రామాచారి జిల్లా కమిటీ సభ్యులు ఎన్ బిక్షపతి పాల్గొన్నారు.

## మేజిక్ రాజాకు మరో స్ఫూర్తి పురస్కారం -రవీంద్ర భారతిలో సత్కారం

**మిమిక్రీ, స్టాండప్ కామెడీతో అలరించిన రాజా**



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 12 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో హైదరాబాద్ రవీంద్రభారతిలో మంగళవారం నిర్వహించిన వసుంధర విజ్ఞాన వికాస మండలి 32వ వార్షికోత్సవ వేడుకలలో స్థానిక కళాకారుడు, సకల కళా కోవిదుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి మేజిక్ రాజా స్ఫూర్తి పురస్కారం అందుకున్నారు. ప్రముఖ కవి, రచయిత, సాహిత్య విమర్శకుడు, అనువాదకుడు, తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి కార్యదర్శి, మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ ఏనుగు నర్సింహా రెడ్డి, కాళోజి అవార్డు గ్రహీత కోట్ల వెంకటేశ్వర్ రెడ్డి మేజిక్ రాజాను శాలువాతో సత్కరించి, పురస్కారాన్ని అందజేశారు. స్థానిక లోకల్ ఛానల్ లో తొలితరం న్యూస్ రీడర్ గా, పాత్రికేయునిగా, కళాకారుడిగా రాజా బహుముఖ ప్రతిభ అభినందనీయమన్నారు. జాతీయస్థాయి ఛానెళ్ళలో ఏ న్యూస్ రీడర్ కు తీసిపోని విధంగా తప్పులు లేని భాషోచ్ఛారణ ఆయన సొంతమన్నారు. భాష మీద పట్టుతో నాటి ముఖ్యమంత్రి, మంత్రుల పలు బహిరంగ సభలకు వ్యాఖ్యాతగా వ్యవహరించడం ఆయన ప్రతిభకు నిదర్శనమని ప్రశంసించారు. రాజా కవి, రచయిత, వ్యాఖ్యాత, ఇంద్రజాలికుడు, ధ్వన్యనుకరణ, మూకాభినయ కళాకారుడిగా, మోటివేటర్ గా రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో అవార్డులు అందుకున్నారని కొనియాడారు. ఇంకా ఈ కార్యక్రమంలో వసుంధర సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మధుకర్ వైద్యుల, కన్వీనర్ దేవి లక్ష్మీ నర్సయ్య, నిర్వహణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మేజిక్ రాజా తన మిమిక్రీ, స్టాండప్ కామెడీతో సభికులను కడుపుబ్బా నవ్వించారు. కాగా రాజా ఈ పురస్కారం అందుకోవడం పట్ల స్థానిక స్మైల్ ప్లీజ్ లాఫింగ్ క్లబ్, రామగుండం కళాకారుల సంక్షేమ సంఘం, గోదావరి సరిగమలు, నియర్ అండ్ డియర్ స్వచ్ఛంద సంఘాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

## పెద్దపల్లి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల నూతన భవనాన్ని పట్టించుకోని అధికారులు

## వెంటనే పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల నూతన భవనాన్ని ఏర్పాటు చేయాలి జిల్లాల ప్రశాంత్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి

**పెద్దపల్లి టౌన్ జూన్ 12 అక్షరం న్యూస్**

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు నూతన భవనం ఏర్పాటు చేయాలని డీఐఈఓ నోడల్ అధికారి కల్పనకి వినతి పత్రం అందజేయడం జరిగింది ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్లి మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు నూతన భవనాన్ని ఏర్పాటు చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అనేక ఉద్యమ పోరాటాల ఫలితంగా జిల్లా కేంద్రంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు నూతన భవనాన్ని సాధించుకోవడం జరిగింది అయినప్పటికీ కళాశాల నూతన భవనానికి ప్రభుత్వం రెండు కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసినప్పటికీ విద్యార్థుల యొక్క కళాశాలకు నూతన భవనాన్ని నిర్మించకపోవడం సిగ్గుచేటు అని వారు మండిపడ్డారు.



జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో సుమారు 500 మంది వరకు విద్యార్థినిలు దూర ప్రాంతాల నుండి వచ్చి విద్యను అభ్యసిస్తున్నారు వాళ్లకు కనీసం సరిపడా తరగతి గదులు లేనటువంటి పరిస్థితి పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఉందని మరియు అదేవిధంగా ప్రస్తుతం విద్యార్థినిలు చదువుకోవాలంటే బాలుర జూనియర్ కళాశాలకు సంబంధించిన లాబొరేటరీ గదులలో విద్యార్థినిలు అనేక ఇబ్బందులు పడుతూ చదువుకుంటున్నటువంటి పరిస్థితి ఉందని కాబట్టి ఈ సమస్య వల్ల ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో చదువుకోవడానికి వస్తున్న విద్యార్థుల సంఖ్య తగ్గుముఖం పట్టి చదువులకు దూరమయ్యేటువంటి పరిస్థితులు కనబడుతున్నాయని కాబట్టి విద్యార్థుల యొక్క సమస్యలను తెలుసుకొని ఇప్పటికైనా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల నూతన భవనాన్ని ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో అనేక మైనటువంటి ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిస్తామని ఈ విధంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ సందర్భంగా నాయకులు తమ్మనవేని అభిరామ్ శశాంక్ సాయి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రుల పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు ...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### జూన్ 13న పెద్దపల్లి జిల్లాలో 3 మంత్రుల పర్యటన 4 నూతన పోలీస్ స్టేషన్ల ప్రారంభోత్సవం, సమీకృత మార్కెట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన పెద్దపల్లి పట్టణంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు పంపిణీ మంత్రుల పర్యటన సందర్భంగా క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి ప్రతినిధి, జూన్-12: అక్షరం న్యూస్**



జూన్ 13 న పెద్దపల్లి జిల్లాలో జరగ నున్న మంత్రుల పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంత్రుల పర్యటన నేపథ్యంలో జరుగుతున్న ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎలిగేడు మండల హెడ్ క్వార్టర్ లో నిర్మించిన పోలీస్ స్టేషన్ భవనం, సమీకృత జిల్లా కలెక్టరేట్ సమీపంలో నిర్మించిన ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, రూరల్ పోలీస్ స్టేషన్, వ్యవసాయ మార్కెట్ యార్డులోని మహిళా పోలీస్ స్టేషన్, జెండా చౌరస్తా వద్ద నిర్మించనున్న మార్కెట్, చందంపల్లి, రాంపల్లి లో పంపిణీ చేయనున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, మాట్లాడుతూ,లి జూన్ 13న పెద్దపెల్లి జిల్లాలో రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఐటీ పరిశ్రమలు శాఖ మంత్రివర్యులు డి. శ్రీధర్ బాబు, సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పర్యటించనున్నారని, ఇందులో భాగంగా నూతనంగా నిర్మించిన నాలుగు పోలీస్ స్టేషన్లను మంత్రులు ప్రారంభిస్తారని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి పట్టణంలో నిర్మించనున్న మార్కెట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారని, అనంతరం చందంపల్లి లో (196), రాంపల్లి లో (288) నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు పంపిణీ చేస్తారని అక్కడే బహిరంగ సభలో కూడా పాల్గొంటారని కలెక్టర్ తెలిపారు. మంత్రుల పర్యటన నేపథ్యంలో జిల్లాలో ఎక్కడ ట్రాఫిక్ సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్దకు మంత్రులు వచ్చేందుకు ప్రత్యేక రూట్ ఏర్పాటు చేయాలని, అక్కడ సభ సజావుగా జరిగేలా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. చందంపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ వద్ద వీఐపీలకు ప్రత్యేకంగా సీటింగ్ అరేంజ్మెంట్ చేయాలని, ప్రజలకు అవసరమైన మేర త్రాగునీరు అందుబాటులో పెట్టాలని, భోజన ఏర్పాట్ల వద్ద ఎక్కువగా జనం ఒకే చోట రాకుండా ప్రణాళిక బద్ధంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు.ఈ పర్యటనలు జిల్లా కలెక్టర్ వెంట పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య, ఏసిపి కృష్ణ , ఎలిగేడు తహసిల్దార్ యాకన్న, పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, పిడీ హౌసింగ్ రాజేశ్వర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం నగరంలో కోతుల బెడదకు చెక్

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



రామగుండం నగరంలో త్వరలో కోతుల బెడద తీరిపోనుంది. కోతుల సమస్యకు సంబందించి ప్రజల నుండి అనేక ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో వాటిని బందించి సుదూరంగా ఉన్న అడవులలో వదిలియడానికి జిల్లా కలెక్టం-రామగుండం నగర పాలక సంస్థ ప్రత్యేకాధికారి కోయ శ్రీ హర్ష ఆమోదంతో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ అరుణ శ్రీ ఆదేశాల మేరకు రామగుండం నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులు రూ 10 లక్షల అంచనా వ్యయంతో టెండర్లు పిలిచారు. టెండర్ దక్కించుకున్న ఏజెన్సీ బుధ , గురువారాల్లో రామగుండం రైల్వే స్టేషన్ తోపాటు పరిసరాలలో ఉన్న కోతులను పట్టి ప%శీ%జరాలలో బంధించారు. పట్టిన కోతులను వాహనాలలో తరలించి దూరంగా ఉన్న అడవులలో వదిలి వేయనున్నారు. నగరంలో అన్ని చోట్ల కోతులను పట్టిస్తున్నామని రామగుండం నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ తెలిపారు . ఇంకా ఎక్కడైనా కోతుల బెడద ఉంటే నగర పాలక సంస్థ కాల్ సెంటర్ నెంబర్ : 960 3666 444 కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు.

## తెలంగాణ స్టేట్ కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ ఎన్టిపిసి యూనిట్ కొత్త కమిటీ నియామకం







**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

బి ఎం ఎస్ అనుబంధ తెలంగాణ స్టేట్ కాంట్రాక్టు లేబర్ యూనియన్ ఎన్ టి పి సి రామగుండం యూనిట్ నూతన కమిటీ ని నియమించారు. పాత కమిటీ రద్దు చేశారు. ఈ మేరకు రాష్ట్ర కార్యదర్శి కంది శ్రీనివాస్ గౌడ్ కమిటీని ప్రకటించారు. అధ్యక్షుడిగా ఎన్ సాగర్ రాజు వర్కింగ్ ప్రెసిడెంట్ గా త్రిదండపాణి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శిగా జి పురుషోత్తం ఎన్నికయ్యారు. డిప్యూటీ జనరల్ సెక్రటరీగా హరి రాజిరెడ్డి కోశాధికారిగా లెక్కల పవన్ నియమితులయ్యారు. ఈ కమిటీలో ఉపాధ్యక్షులుగా ఎదులూరి కొమురయ్య చంద్రమౌళి దాసరి రాజ్ కుమార్ అజయ్ కార్యదర్శులుగా కే కనకయ్య పి సందీప్ ఎం సదానందం గుడిపాటి తిరుపతిరెడ్డి ఎండి అన్వర్ ఎం శ్రీనివాస్ గౌడ్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా కే లోకనాథం ఎంపికయ్యారు. ఈ కమిటీకి అడ్వైజర్ గా రాష్ట్ర కార్యదర్శి కంది శ్రీనివాస్ గౌడ్ వ్యవహరిస్తారు. నూతన కమిటీని అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కు గురువారం పరిచయం చేస్తూ లేఖ అందజేశారు. ఇకనుంచి రామగుండం ఎన్టిపిసి లో బిఎంఎస్ యూనియన్ చురుగ్గా పనిచేస్తుందని అనుభవజ్ఞులతో కూడిన ఈ కమిటీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ముందుంటుందని త్రిదండ పాని శ్రీనివాస్ అన్నారు. బిఎంఎస్ సిద్ధాంతాల ప్రకారం యూనియన్ నడిపిస్తామని ఎన్టిపిసి లో కాంట్రాక్ట్ కార్మికులు ఎలాంటి సమస్యలు ఉన్న తమకు చెప్పుకోవాలని వారు సూచించారు.

## వివిధ డివిజన్లలో మురుగునీటి కాలువల పూడికతీత.. రోడ్లపై గుంతల పూడ్చివేత





**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా గురువారం రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహి%శీ%చారు. నగరంలోని 26 , 28, 33 డివిజన్లతో పాటు ఇతర డివిజన్లలో కూడా ప్రదాన మురుగునీటి కాలువల్లో పూడిక తీత పనులు చేపట్టారు. రోడ్లపై ఏర్పడిన గుంతలను పూడ్చే కార్యక్రమం చేపట్టారు . అలాగే అశోక్ నగర్ వాటర్ ట్యాంక్ ఏరియాలలో త్రాగు నీటి స్వచ్ఛత నిర్ధారించుకోవడానికి క్లోరిన్ పరీక్షలు నిర్వహి%శీ%చారు. ఇంటి%శీ%టి నుండి చెత్త సేకరణ , తడి చెత్త , పొడి చెత్త వేర్వేరుగా విభజించి ఇవ్వడం , రీ సైకిలింగ్ , ప్లాస్టిక్ నిషేధం ,కుక్క కాటు బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై వివిధ డివిజన్లలో ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే ఎఫ్ సి ఐ రోడ్డులో ఉన్న వీధి వ్యాపారులకు పి ఎం స్వనిధి పథకంపై అవగాహన కల్పించడంతో పాటు ప్రదాన మంత్రి జీవన జ్యోతి బీమా యోజన , ప్రదాన మంత్రి సురక్షా బీమా యోజన బాండ్లను లబ్దిదారులకు పంపిణీ చేశారు. అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ పర్యవేక్షణలో వేర్వేరుగా నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి వి రామన్ , డి ఇ లు షాభాజ్ , జమీల్ , ఎ ఇ తేజస్విని, సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగ భూషణం , కుమార స్వామి , కిరణ్ , మెప్మా సి ఓ లు ఊర్మిళ , శమంత , జూనియర్ అసిస్టెంట్ సరిత , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ , ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ , యు బి ఐ బ్యాంక్ మేనేజర్ భీమేష్ తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ను మర్యాదపూర్వకంగా కలిసిన పిసిసి ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణ

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 12 /వైరా (అక్షరంన్యూస్)**



తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను హైదరాబాదులో మర్యాదపూర్వక కలిచిన పిసిసి ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణ పుష్పగుచం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలను పెంచాలి

**– జిల్లా వైద్య అధికారి మల్లికార్జునరావు**



**జనగామ జిల్లా/రఘునాథపల్లి,/(అక్షరం న్యూస్) జూన్ 12:**

క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలను పెంచాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కే.మల్లికార్జున రావు వైద్య సిబ్బందికి సూచించారు. వంద రోజుల క్షయ వ్యాధి ప్రత్యేక నిర్ధారణ కార్యక్రమంలో భాగంగా మండలప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం క్షయ వ్యాధి నిర్ధారణ వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో 155 మందికి క్షయ వ్యాధి పరీక్షలు నిర్వహించారు. డిఎంహెచ్ ఓ టిబి నిర్ధారణ కోసం వచ్చిన వారితో మాట్లాడి వైద్య సిబ్బంది అందిస్తున్న సేవ గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే మొబైల్ యాక్టివ్ ఫైండింగ్ యూనిట్ను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాధి బాధితులు క్రమం తప్పకుండా మందులు వాడాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్యక్రమంలో కయ వ్యాధి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అశోక్ కుమార్, పిహెచ్ సి వైద్యాధికారి కమలహాసన్, డాక్టర్ స్రవంతి, క్షయ వ్యాధి నిర్ధారణ టీం సభ్యులు చంద్రా రెడ్డి, విశ్వనాద్, మధుశ్రీ, అంజుకుమార్, శ్రావణ్ కుమార్, సిహెచ్ ఓ రామ్ కిషన్,సూపర్వైజర్లు సుజన, రాజని, సులోచన, వైద్య సిబ్బంది దనలక్ష్మి, విజయ, కల్పన, అంజమ్మ, విష్ణువర్ధన్ రెడ్డి, పాండరి తదితరులు పాల్గొన్నారు

## సుందరయ్య నగర్ లో రేషన్ దుకాణాన్ని ఆస్మికంగా తనిఖీ చేసిన..

**సివిల్ సప్లై డీఎస్ఓ చందన్ కుమార్**



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 12 /వైరా (అక్షరంన్యూస్)**

ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీ సుందరయ్య నగర్ లో రేషన్ దుకాణాన్ని సివిల్ సప్లై డీఎస్ఓ చందన్ కుమార్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా రేషన్ దుకాణం లో ఉన్న స్టాకును రికార్డులను పరిశీలించారు. రేషన్ కార్డుదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా రేషన్ సరఫరా చేయాలని కోరారు. మూడు నెలలకు ఇచ్చే రేషన్ను నెలరోజులపాటు కార్డుదారులకు రేషన్ అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై ఆర్ఐలు వెంకటేశ్వరరావు కిరణ్ ఇంచార్జ్ రేషన్ డీలర్ వెంకటేశ్వరరావు కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**– ఎంపీడీవో విజయ్ కుమార్, ఎంఈఓ శ్రీనివాస్**



**కరీంనగర్, తిమ్మాపూర్ జూన్ 12 (అక్షరం న్యూస్)**

తిమ్మాపూర్ మండలంలో గురువారం నుండి పాఠశాలలు పునః ప్రారంభమైన సందర్భంగా మల్లాపూర్ లోని ఎస్సీ కాలనీలో గల మండల ప్రాథమిక పాఠశాలలో తొలిరోజు నిర్వహించిన ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల సమావేశానికి స్థానిక ఎంపీడీవో విజయ్ కుమార్, ఎంఈఓ శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే గుణాత్మక విద్య అందుతుందని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల మధ్య తేడాలు గమనించి, శిక్షణ పొంది అనుభవం గల ఉపాధ్యాయులున్న ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలను చేర్పించి విద్యార్థుల సంఖ్య పెంచుకునేలా తల్లిదండ్రులు తోడ్పాటునందిచాలని కోరారు.అనంతరం విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు పంపిణీ చేశారు.సమావేశంలో పాల్గొన్న ఎంపీడిఓ, ఎంఈఓలకు ప్రధానోపాధ్యాయులు గాజర్ల శారద, ఉపాధ్యాయులు బోదాసు మల్లేష్, తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఇండ్ల స్థలాలు కోల్పోతున్న పేదలకు అండగా అఖిలపక్ష నాయకులు..

## పేదలకు కేటాయించిన ఇండ్లస్థలాలు వారికే ఇవ్వాలి..

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 12 (అక్షరంన్యూస్)**




ఖమ్మం జిల్లా, రఘునాథపాలెం మండలం, రఘునాథపాలెం సర్వే నెం. 218 నందు ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇండ్ల స్థలాలను బై బ్యాక్ తీసుకోవాలన్న ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ఇండ్ల స్థలాల బాధితుల తరుపున అఖిలపక్ష నాయకులు గురువారం రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు, ఇతర నాయకులు మాట్లాడుతూ... రఘునాథపాలెం సర్వే నెం. 218 నందు 2009 లో కాంగ్రెస్ ప్రభుత్వం దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖరరెడ్డి హయాంలో ఇండ్ల పట్టాలు ఇచ్చారని, తరువాత 2018 నందు తెలంగాణ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ పట్టాలను మార్చి తెలంగాణ ప్రభుత్వం పేరుతో 725 మందికి ఒక్కొక్కరికి 75 గజముల చొప్పున ఇండ్ల స్థలాన్ని కేటాయించి పట్టాలు ఇచ్చారని అన్నారు. అట్టి స్థలములలో ప్రభుత్వం వారు ఎటువంటి సౌకర్యములు కల్పించనప్పటికీ స్వంత ఖర్చులతో నీటి ట్యాంకర్ల ద్వారా నీరు కొనుగోలు చేసుకొని బేస్మెంట్లు నిర్మాణము చేసుకున్నారని అన్నారు. ఒక్కొక్క ఫ్లాట్ కు ఆ రోజులలోనే సుమారుగా 70 వేల నుండి లక్ష రూపాయల వరకు ఖర్చు చేసి కట్టుకున్నారన్నారు. కానీ ఇటీవల కాలంలో నాగ్ పూర్ – అమరావతి నేషనల్ హైవే ఇదే ఫ్లాట్స్ మధ్య నుండి వెళుతుందని ఫ్లాట్స్ నందు సర్వే చేసినారు. అట్టి ఫ్లాట్లలో 261 ఫ్లాట్స్ రోడ్డు కి పోయాయని సర్వే చేసినారు. బాధితులు అందరు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఆర్డిఓ, రఘునాథపాలెం తహాశీల్దార్, నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా వారందరికీ కలిసి ఫ్లాట్స్ నుండి రోడ్ అలైన్మెంట్ మార్చాలని విన్నవించుకున్నారన్నారు. అధికారులు రోడ్ క్రింద పోయిన ఫ్లాట్స్ వారికి కూడా న్యాయం చేస్తామని, తగిన నష్టపరిహారం ఇవ్వడం లేదా మరో చోట ఇండ్ల స్థలాలు కోల్పోయిన వారికి స్థలాలు కేటాయిస్తామని చెప్పారన్నారు. మిగిలిన ఫ్లాట్స్ నందు ఇండ్ల నిర్మాణము చేసుకొనుటకు ఎటువంటి ఆటంకము లేదని చెప్పినారు. తరువాత ఇండ్ల పట్టాలు ఇచ్చిన స్థలాలలో యంగ్ ఇండియా స్కూల్ కి 30 ఎకరాల స్థల సేకరణలో భాగంగా మళ్ళీ ఇదే ప్లాట్స్ లో స్థలం కేటాయించారని అన్నారు. ఈ విషయం తెలుసుకొని బాధితులు అధికారులను వివరణ కోరగా మీకు ఇచ్చిన ఇండ్ల స్థలాలు ప్రభుత్వం బై బ్యాక్ తీసుకుందని, అక్కడ ఎవ్వరికి ఇండ్ల స్థలాలు లేవని అంటున్నారు. మంత్రి, జిల్లా కలెక్టర్ బాధితులకు ఇంటి నిర్మాణము చేసుకోండని చెప్పినా అనుమతి ఇవ్వకుండా అధికారులు ఆఫీసుల చుట్టూ త్రిప్పుచున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. చివరికి ప్రభుత్వం, అధికారుల మధ్య సమన్వయ లోపం వలన 725 మంది కుటుంబాలు అంటే సుమారుగా 3 వేల మంది భవితవ్యం ప్రశ్నార్ధకమైనదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం యంగ్ ఇండియా స్కూల్ కొరకు తీసుకున్నామని చెబుతున్న పేదల ఇండ్ల స్థలాలు వారికే కేటాయించాలని, అట్టి స్థలాలలో ఇండ్ల నిర్మాణము చేసుకొనుట కొరకు నీటి వసతి, రోడ్లు, కరెంట్ తదితర సదుపాయాలు కల్పించడమే కాకుండా ప్రతి ఇంటి నిర్మాణం కొరకు ప్రభుత్వమే 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు.

లేని పక్షంలో అన్ని పార్టీలను కలుపుకొని అఖిల పక్షం ఆధ్వర్యంలో బాదితుల పక్షాన ఎటువంటి పోరాటానికైనా వెనుకాడబోమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, బిఆర్ఎస్, బిఎస్పి, సిపిఐ, సిపిఐ(ఎం.యల్. మాస్ లైన్), కెవిపిఎస్, ఎస్ఎఫ్ఐ తదితర పార్టీ ల నుండి నున్నా నాగేశ్వరరావు, పగడాల నాగరాజు, బుర్ర ఉపేంద్ర సాహు, మేకల శ్రీనివాస్, వై. విక్రమ్, ఆవుల మంగతాయారు, రాంబాబు, నవీన్ రెడ్డి, పల్లెపోగు విజయ్, బి. ఉపేందర్, మనోహర్, శ్రీధర్, శ్రీను, ప్రసాద్, గోపాలరావు, టి. ప్రవీణ్, షకీనా తదితరులు పాల్గొన్నారు.

# మోదీ పాలన కాలం “అభివృద్ధి యుగం”

**మహిళ సాధికారతే లక్ష్యంగా పలు సంక్షేమ పథకాలు అమలు**

**రక్షణ వ్యవస్థ బలోపేతం**

**బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్ రెడ్డి**

ద

**వికారాబాద్ జిల్లా, జూన్12, అక్షరం ప్రతినిధి:**





భారతదేశం సుస్థిర పాలనే లక్ష్యంగా ప్రధాని నరేంద్రమోడీ కృషి చేస్తున్నారని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్ రెడ్డి అన్నారు. సేవా సుపరిపాలన పేదల సంక్షేమానికి బిజెపి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఒకనాడు దేశం దిగుమతులపై ఆధారపడేదన్నారు. నేడు ప్రపంచ దేశాలకు ఎగుమతులు చేస్తున్న స్థాయికి చేరిందని స్పష్టం చేశారు. గురువారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని ఎన్నేపల్లిలో మా శారద ఆసుపత్రిలో జిల్లా బిజెపి అధ్యక్షుడు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మహిళల సాధికారతే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని చెప్పారు. దేశాన్ని శతృ దుర్భేద్యంగా నిలుపుటకు రక్షణ వ్యవస్థను బలోపేతం చేశారు. ప్రజల జీవన విధానాన్ని మెరుగు పరిచే దిశగా సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమల దేశాభివృద్ధి లక్ష్యంగా ప్రధాని కృషి చేస్తున్నారని అన్నారు. ప్రతి సంక్షేమ పథకాన్ని గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. రైతులకు గిట్టుబాటు ధరలో విత్తనాలు ఎరువులను పంపిణీ చేస్తుందన్నారు. రైతులకు పెట్టుబడి కింద సంవత్సరానికి 6000 రూపాయలు అందజేస్తుందని తెలిపారు. పేదలకు సేవ అనగారిన వర్గాలకు గౌరవం రైతు సంక్షేమం నారీ శక్తికి కొత్త ఉత్తేజం మధ్యతరగతి జీవనం సులభతరం భారత అమృత తరం సాధికారత అందరికీ అందుబాటులో ఆరోగ్యం దేశం దేశభద్రతకే తొలి ప్రాధాన్యత సులభతరమైన వ్యాపారం ప్రపంచ ఆర్థిక శక్తిలో నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపొందడం మౌలిక సదుపాయాలు అభివృద్ధి మార్గం భారతదేశ సాంకేతిక యుగం వారసత్వ సంపద పరిరక్షణ అభివృద్ధి ఈశాన్య భారతదేశంలో తెరుచుకున్న అభివృద్ధి ద్వారం పర్యావరణం సుస్థిరత అభివృద్ధి వంటి సంక్షేమ పథకాలను పకడ్బందీగా ప్రధాని నరేంద్ర మోడీ అమలుపరుస్తున్నారని తెలిపారు ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తొడిగేల సదానంద రెడ్డి మోడీ పరిపాలన కార్యక్రమాల జిల్లా కన్వీనర్ శేరి శ్రీధర్ రెడ్డి జిల్లా పట్టణ బిజెపి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## ఏన్కూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల లో దుస్తులు, అచ్చు పుస్తకాలు, నోటు పుస్తకాలు విద్యార్థులకు పంపిణీ ..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 12 /వైరా (అక్షరంన్యూస్)**

ఏన్కూర్ జడ్పీహెచ్ఎస్ గురువారం రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు ప్రారంభం ఆయన సందర్భంలో పాఠశాలలోని విద్యార్థులకు దుస్తులు, అచ్చు పుస్తకాలు ,నోటు పుస్తకాలు ఇవ్వడం జరిగిందని ఏనుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే సైదయ్య తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల రెవెన్యూ అధికారి ఎం శేషగిరిరావు హాజరై విద్యార్థులందరికీ దుస్తులు ,టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్ అందించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ విద్యార్థులందరూ ప్రభుత్వ కల్పిస్తున్న సౌకర్యాలు అన్నిటిని ఉపయోగించుకొని బాగా చదువుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈరోజు నూతనంగా చేరిన ఏడుగురు విద్యార్థులను పాఠశాలలో చేర్చుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాఘవరావు, శ్రీధర్, భీమ్ సింగ్ ,రాంబాబు, శ్రీరామ్మూర్తి ,చంద్ర ప్రకాష్ , శంకర్రావు , నర్సింహారావు, వీరయ్య ,వర్జీనియా ,సులోచన, విజయలక్ష్మి , కస్తూరి , కృష్ణవేణి, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ జి. వెంకటలక్ష్మి,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉంటూ తగు జాగ్రత్తలు తీసుకోవాలి

**– జిల్లా అదనపు కలెక్టర్ సుదీర్**




**వికారాబాద్, జూన్ 12,అక్షరం ప్రతినిధి:**

దోమల ద్వారా సంక్రమించే వ్యాధుల నియంత్రణకై గురువారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జిల్లా సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అధనపు కలెక్టర్ ఎం.సుధీర్ మాట్లాడుతూ... వర్షాకాలంలో దోమ కాటు వల్ల మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్య లాంటి వ్యాధులు రాకుండా తగు జాగ్రత్త తీసుకోవాలని,. సీజనల్ వ్యాధులపై ప్రణాళిక బద్ధంగా కార్యచరణ రూపొందించుకొని ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆయన తెలిపారు. వసతి గృహాలు, పాఠశాలల్లో ప్రత్యేకంగా ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలని అదేవిధంగా ముందస్తుగానే జ్వరము, దగ్గు, జలుబుకు సంబంధించిన మందులను అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన వైద్య అధికారుల సూచించారు. ప్రతిరోజు ఇంటింటి సర్వే నిర్వహించి ఎలాంటి వ్యాధికి గురయ్యారో నిర్ధారణ చేసి మందులు అందించాలని ఆయన తెలిపారు. ప్రతి శుక్రవారం డ్రై డేగా పాటించాలని, నీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేస్తూ త్రాగునీటిని అందించాలని ఆయన తెలిపారు. గ్రామాల్లో మురుగు నీరు నిలవకుండా, పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూనే ప్రజలను, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో సీజనల్ వ్యాధులను నివారించే అన్ని జాగ్రత్తలు చేపట్టాలని ఆయన తెలిపారు. గ్రామాల్లో డాక్టర్లు, ఆశా వర్కర్లు ఎప్పుడూ అందుబాటులో ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల సౌకర్యార్థం కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, సమాచార నిమిత్తం 9702705161 ను సంప్రదించ వలసిందిగా అదనపు కలెక్టర్ సూచించారు.

## డాక్టర్ దేవీ లక్ష్మీ నరసయ్యకు జీవన సాఫల్య పురస్కారం......



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

వసుంధర విజ్ఞాన వికాసమండలి 32వ వార్షికోత్సవం సందర్భంగా రవీంద్ర భారతి హైదరాబాదులో ఈ పురస్కారాన్ని ముఖ్య అతిథిలు ఏనుగు నరసింహారెడ్డి.. కోట్ల వెంకటేశ్వర రెడ్డి.. వ్యవస్థాపక అధ్యక్షులు మధుకర్ రెడ్డి వైద్యుల చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందజేశారు. దేవి లక్ష్మీ నరసయ్య 1992 నుండి ఇప్పటివరకు 69 సార్లు రక్తదానం చేశారు. పర్యావరణం పై అవగాహన కల్పిస్తూ వృక్షమిత్ర అవార్డు గెలుచుకున్నారు... యోగ వాలంటీర్ గా సేవలందించారు.. జెసిఐ ట్రైనర్గా ప్రెసిడెంట్గా వివిధ చాప్టర్లను నెలకొల్పి దాదాపు వేలాదిమంది విద్యార్థులకు మోటివేషన్ తరగతులు ఇప్పించాడు.. మెడికల్ క్యాంపులో నిర్వహించడం జరిగింది.. వేసవిలో చలివేంద్రాలు.. శిక్షణ శిబిరాలు.. క్రీడాకారులకు ప్రోత్సాహం అందించే విధంగా ట్రాక్ షూట్లు షూస్ ప్రైజ్ మనీ అందజేసేవారు.. తన జీవితంలో నుంచి 15% ఖర్చు పెట్టే పేదవారికి ఖర్చుపెట్టి. తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులంతా ఆత్మ బలిదానాలు చేసుకుంటే తెలంగాణ కోసం తన పోలీసు ఉద్యోగానికి స్వచ్ఛందంగా పదవి విరమణచేసి తెలంగాణ సాధించేవరకు పోరాటం చేయడం జరిగింది. ఆయన సేవలకు గుర్తుగా ఈ జీవన సాఫల్య పురస్కారం అందజేశారు.

## జూన్ చివరి నాటికి వీ- హబ్ భవనం పూర్తి చేయాలి

**...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**మహిళా శక్తి భవనం నవంబర్ నాటికి పూర్తి చేయాలి**

**వీ-హబ్, మహిళా శక్తి భవనం నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి ప్రతినిధి, జూన్-12 అక్షరం న్యూస్**

జూన్ చివరి నాటికి మహిళలకు నైపుణ్య శిక్షణ అందించేందుకు వీ-హబ్ భవనం పూర్తి చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.గురువారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి పెద్దపల్లి మండలం రంగంపల్లి లోని లివీ-హబ్, రాఘవ పూర్ గ్రామంలోని మహిళా శక్తి భవనంలి నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, మాట్లాడుతూ,లి మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్న వీ-హబ్ భవనం పనులు జూన్ చివరి నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామీణ మహిళా శక్తి భవన నిర్మాణ పనులు వేగవంతం చేయాలని, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం ప్రకారం నవంబర్ నాటికి మహిళా సంఘాలు సమావేశాలు నిర్వహించుకునేందుకు వీలుగా మహిళ శక్తి భవనం ప్రారంభించుకోవాలని, ఆ దిశగా ప్రణాళిక బద్ధంగా పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు...

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 12/ వైరా (అక్షరంన్యూస్)**



కారేపల్లి (సింగరేణి) మండల కేంద్రంలో గేట్ రేలకాయలపల్లి గ్రామానికి చెందిన గేట్ రేలకాయలపల్లి మాజీ సర్పంచ్ బానోత్ సక్రంనాయక్ సతీమణి బానోత్ సరోజ పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.కారేపల్లి (సింగరేణి) మండల కేంద్రంలో విసనపల్లి గ్రామానికి చెందిన తాత అచ్చారావు పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి వారి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లకావత్ గిరిబాబు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ గారు, సొసైటీ మాజీ వైస్ చైర్మన్ ధరావత్ మంగీలాల్ , బీఆర్ఎస్ పార్టీ నాయకులు ముత్యాల వెంకట అప్పారావు , తదితరులు నాయకులు పాల్గొన్నారు

## టిపిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమితులైన కట్ల రంగారావు ని సన్మానించిన.... ఒకటో వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు.



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 12 /వైరా (అక్షరంన్యూస్)**

వైరా మున్సిపాలిటీకి సంబంధించిన ఒకటో వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్నా రాజశేఖర్, వీరంశెట్టి సీతారాములు, దాసరాజు కుటుంబరావు, దుగ్గిరాల జాకోబ్, బుడిగి వెంకన్న, దురిశెట్టి నరసింహారావు, మోరు శ్రీకాంత్, వీర్ల ఆంజనేయులు, గాజుల నరేష్, బండారు తిరుపతిరావు, మంద జీవన్ తదితరులు పిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమితులైన కట్ల రంగారావు గారిని శాలువాతో సత్కరించి మిఠాయిలు పంచి పెట్టి, పుష్పగుచ్చం ఇచ్చి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# మసక బారుతున్న ప్రభుత్వ విద్యను కాపాడాలి..

**ప్రభుత్వ పాఠశాలను ఆధునికరించాలి...**
**కనీస మౌలిక సదుపాలపై ప్రభుత్వం దృష్టి సారించాలి...**
**యుద్ధ ప్రాతిపదన ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి....**
**విద్యార్థులు బడిబాట పట్టాలంటే సమస్యలే పరిష్కారమే మార్గం.. ఏఐఎస్ఎఫ్**

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 12 (అక్షరంన్యూస్)**

ఖమ్మం : ప్రభుత్వ విద్య మసకబారుతుందని దాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని,ఒకప్పుడు వందలాది మంది విద్యార్థులతో ఒక వెలుగు వెలిగిన ప్రభుత్వ పాఠశాలలు నేడు వెలవెలబోతున్నాయని, విద్యార్థులు బడిబాట పట్టాలంటే సమస్యల పరిష్కారమే మార్గమని అఖిల భారత విద్యార్థి సమాఖ్య( ఏఐఎస్ఎఫ్ ) జిల్లా కార్యదర్శి ఇటికల రామకృష్ణ అన్నారు. గురువారం ఏఐఎస్ఎఫ్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం సీపీఐ కార్యాలయం లో జరిగింది.ఈ సమావేశం లో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పన లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయనఅన్నారు. ప్రభుత్వ విద్య నిర్వీర్యం అయితే విద్యార్థు లు తీవ్ర ఇబ్బందులుకు గురికావాల్సి వస్తుందని, ప్రభుత్వ విద్యపై తల్లిదండ్రులలో నమ్మకం కల్పించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఆర్భాటంగా ఫ్లెక్సీ పెట్టి, ఫోటో దిగి, బడిబాట ప్రచారాన్ని నిర్వహిస్తే విద్యార్థుల ప్రభుత్వ పాఠశాలలకు రారని రామకృష్ణ పేర్కొన్నారు. గత పదేళ్లుగా ఉపాధ్యాయుల నియామకాలు లేకపోవడం, ప్రైవేట్ విద్యాసంస్థలను నియంత్రించకపోవడంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పించి, ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ విద్యపై దృష్టి సారించి ప్రభుత్వ విద్య వ్యవస్థను పటిష్టం చేయాలని అయన అన్నారు.గత ప్రభుత్వం ఏదైతే విద్యార్థి వ్యతిరేక విధానాల అవలంబించిందో ఈ ప్రభుత్వం కూడా విద్యార్థి వ్యతిరేక విధానాల్ని అనుసరిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల విద్య రంగానికి ఒరిగిందేమీ లేదని ఆయన విమర్శించారు. ప్రభుత్వం కొలువుదీరి 2 సంవత్సరాలు కావస్తున్నప్పటికి కనీసం విద్యారంగానికి విద్యాశాఖ మంత్రిని కేటాయించకపోవడం అంత్యంత బాధాకరమని ఆయన అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం , ప్రభుత్వ విద్య రంగంపై దృష్టి సారించి ప్రభుత్వ పాఠశాలను ఆధునికరించాలి అని ప్రభుత్వాన్ని కోరారు. లేనియెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి శివ, మహేష్ నాగరాజు ప్రతాప్ రాకేష్ నరేష్ గోపి అశోక్ తదితరులు పాల్గొన్నారు...




# మంత్రి పొంగులేటి హయంలో పాలేరు అన్నివిధాలా అభివృద్ధి...

**తిరుమలాయపాలెం మండల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో దయాకర్ రెడ్డి**
**137మందికి సుమారు రూ.45 లక్షలు విలువ చేసే చెక్కుల పంపిణీ..**



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 12( అక్షరంన్యూస్)**

తిరుమలాయపాలెం : తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి హయంలో పాలేరు అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో తిరుమలాయపాలెం మండల లబ్ధిదారుల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ గురువారం జరిగింది. 137 మందికి సుమారు రూ. 45లక్షలు విలువ చేసే చెక్కులను అందించారు. ఈ సందర్భంగా చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ఉద్దేశించి దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.... అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రజల దరిచేర్చిందని పేర్కొన్నారు. అలాగే మంత్రి పొంగులేటి కూడా పాలేరు నియోజకవర్గ ప్రజలకు కావాల్సిన అన్ని సౌకర్యాలను సమకూరుస్తున్నారన్నారు. విద్య, వైద్యం, రోడ్లు, విద్యుత్, తాగునీరు, సాగునీరు ఇలా వేటికి ఇబ్బందులు లేకుండా అన్ని మౌలిక సదుపాయాలను కల్పించడంలో ముందున్నారని తెలిపారు. తిరుమలాయపాలెం మండలానికి 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రితో పాటు ఐటీఐ కళాశాల కూడా మంజూరైందని పేర్కొన్నారు. త్వరలోనే వీటి నిర్మాణం పూర్తిఅయ్యి మండల ప్రజలకు అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమలాయపాలెం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బెల్లం శ్రీనివాస్, ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథబాబు, వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు కొప్పుల అశోక్, బోడా మంగీలాల్, రామసహాయం అరవింద్ రెడ్డి, జడల నగేష్ గౌడ్, సుధాకర్ రెడ్డి, రాం రెడ్డి, తాటికొండ కిరణ్, లింగన్న, తవడబోయిన కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## నూతన వదూవరులను ఆశీర్వదించిన ..మాజీ జడ్పీటీసీ, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 12 (అక్షరంన్యూస్)**

కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన ఆర్ ఎంపి నీరుడు ఏడుకొండలు -నాగమణి ల కుమార్తె చరిష్మ,సాయిచరణ్ ( కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన ఆరెంపుల లక్ష్మయ్య (లేట్)-కుమారి ల కుమారుడు) ల వివాహం స్థానిక కల్యాణ మండపం లో క్రైస్తవ ఆచారం ప్రకారం మతపెద్దల సమక్షంలో వైభవంగా జరిగింది. వివాహ వేడుకలో మాజీ జడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి, కలకాలం నిండు నూరేళ్లు చల్లగా, సుఖ దాంపత్యం తో జీవించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బ్రదర్ ఎం కిరణ్ బాబు( న్యూ కన్వెన్షన్ మినిస్ట్రీస్, ఏలూరు ), బ్రదర్ ఆర్ ఎనోష్( జీసస్ ఫాలోవర్స్ మినిస్ట్రీస్ విజయవాడ ), బ్రదర్ బి బెంజమిన్ ( షారోన్ ప్రేయర్ హాల్ ఖమ్మం ), బ్రదర్ ఎస్ అబ్రహం (పండితాపురం ), మోదుగు రాము మోదుగు ఆనందరావు, శీలం పుల్లయ్య, రాయల బిక్షమయ్య, చల్ల మల్లయ్య, దాసరి గురేష్ పాటిబండ్ల ప్రసాదు, మొగిలి శ్రీను శిలపాక నాగార్జున, రామ్ చందు, రమేష్,భూక్య నాగేంద్రబాబు బాధావత్ నాగరాజు స్థానిక ఆర్ఎంపీలు కేత బోయిన రాంబాబు రాయల నాగ శంకర్,సతీష్, మరియు మండలంలోని గ్రామీణ వైద్యుల బృందం, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరవుతాయి

**ఇందిర ఇండ్లుభూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న... మల్లి బాబు యాదవ్, ఎంపీడీవో రవీందర్**



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 12 (అక్షరంన్యూస్)**

కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగా పథకాలు దశలవారిగా అమలు అవుతాయని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయని మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పేర్కొన్నారు. కామేపల్లి మండలం రుక్కి తండ గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులు బానోత్ మైనా, లకావత్ సరోజ జాటోత్ సరోజ ల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం గురువారం నాడు పండుగ వాతావరణం లో జరిగింది. భూమి పూజ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్ తో పాటు మేకల మల్లి బాబు యాదవ్ పాల్గొని పూజా కార్యక్రమం అనంతరం మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వలన లోటు బడ్జెట్ తో ఉన్నప్పటికీ వారు ఇచ్చిన పథకాలనుకూడ కొనసాగించడంతోపాటు , కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాలను అమలు చేయటం చాలా గొప్ప విషయమని, పథకాల అమలు కొద్దిగా లేటు అవుతుందేమో కానీ, తప్పకుండా పూర్తిస్థాయిలో మంజూరు అవుతాయని, 2023 డిసెంబర్ లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ఎలాగైతే కాంగ్రెస్ పార్టీకి పూర్తి మద్దతు ప్రకటించామో, అదేవిధంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా కాంగ్రెస్ పార్టీకి పూర్తి మెజార్టీ కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్ మాట్లాడుతూ లబ్ధిదారులు ఎంత త్వరగా నిర్మాణాలను పూర్తి చేస్తూ ఉంటే దశలవారీగా బిల్లులు మంజూరు అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ప్రభాకర్ రెడ్డి, హౌసింగ్ ఏఈ నగేష్, సూపరింటెండెంట్ నరేందర్,పంచాయతీ కార్యదర్శి ఎం డి ఫజల్, ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భూక్య నాగేంద్రబాబు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, మాజీ సర్పంచ్ లాకావత్ బీమా, లాకవత్తు రాములు గుగులోతు రవి కురసం రాధమ్మ చల్ల రాజు, బాదావత్ నాగరాజు ఫుల్ చందర్, లబ్ధిదారులు గ్రామస్తులు భారీగా పాల్గొన్నారు.



# పోలీస్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్

**చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి... ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి : గోదావరిఖని ఏసీపీ రమేష్.**





**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 13వ డివిజన్ విటల్ నగర్ లో రోహిణి ఫౌండేషన్ వారి సహకారంతో పోలీస్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్ ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరానికి. గోదావరిఖని ఏసిపి ఎం రమేష్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి లు హాజరై ఇట్టి మెడికల్ క్యాంపు ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఇట్టి ఉచిత మెడికల్ క్యాంపులో బిపి షుగర్, హెచ్ బి, ఓరల్ క్యాన్సర్, డెంటల్ సంబంధిత వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందిచడం జరిగింది. పరీక్షలు ఏదైనా ఆరోగ్య సమస్య ఉన్నట్లయితే పెద్దపల్లి గవర్నమెంట్ హాస్పిటల్ కి రిఫర్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఏసిపి గారు మాట్లాడుతూ.... ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని చెడు అలవాట్లకి దూరంగా ఉండాలని, రెగ్యులర్ గా హెల్త్ చెకప్ లు చేసుకోవాలని ప్రజలకు సూచించారు. రోహిణి ఫౌండేషన్ సహకారంతో నిర్వహించే ఇట్టి ఉచిత మెడికల్ క్యాంపును అందరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, ఎస్సై రమేష్, డాక్టర్లు నిదిన్, అఖిల, ధనుంజయ్, అరుణ్, అఖిల, అసిస్టెంట్ శివ, విఠల్ నగర్ ప్రాంత ప్రజాప్రతినిధులు చుక్కల శ్రీనివాస్ కుక్కట్ల ఓదెలు, మల్లయ్య, రవి, రామ్ కుమార్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# జై బాపు, జై..భీమ్..
# జై సంవిధాన్ పాదయాత్రలో పాల్గొన్న

**అంతర్గాం మండల ఇంచార్జ్, 44వ డివిజన్ మాజీ కార్పోరేటర్ ముస్తఫా**

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 12 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**



మహాత్మా గాంధీ వారసత్వాన్ని, డా.బీ.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడుకోవడమే లక్ష్యంగా "జై బాపు, జై..భీమ్.. జై సంవిధాన్ అభియాన్" ప్రచార కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని. అంతర్గాం మండల ప్రచార ఇంచార్జ్, 44వ డివిజన్ మాజీ కార్పోరేటర్ ముస్తఫా అన్నారు..రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు మండల, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి గురువారం గోలివాడ గ్రామంలోజై బాపు,జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంను ఇంటింటా పాదయాత్రగా చేపట్టారు.ఈ సందర్భంగా ముస్తఫా మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజల వద్దకు వెళ్లి స్వతంత్ర పోరాటంలో పార్టీ చేసిన సేవలు, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు చేసిన అభివృద్ధిని, అదే విధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గత 70 ఏళ్లలో దేశం అన్ని రంగాల్లో పురోగమిస్తే నేడు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంలో తిరోగమనంలో పయనిస్తు రాజ్యాంగాన్ని మార్చేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ, వ్యవస్థలన్నింటినీ నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అంతర్గాం మండల అధ్యక్షుడు హనుమాన్ రెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పెండ్యాల మహేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్ది తిరుపతి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సింగం కిరణ్ గౌడ్, రెండు మండలాలు కోఆర్డినేటర్ గాదె సుధాకర్,అంతర్గాం కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్,గజ్జెల నాగరాజు, కాంపెల్లి సంతోష్, బొడ్డు లింగమూర్తి, గొర్రె చందు, పానుగంటి సత్యం, జైపాల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు..



# మహిళలూ... ఆర్థిక విజయోస్తు

విజయ దశమి.. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తు ఈ పండగ. ఆర్థికంగా మనం చేస్తున్న తప్పులను సరి దిద్దుకొని, ఉన్నత స్థాయికి చేరేందుకు ఏం చేయాలన్నది తెలుసుకునేందుకు ఇంతకన్నా మంచి తరుణం ఏముంటుంది?అందుకే, ఆర్థికంగా మహిళలు విజయం సాధించేందుకు పాటించాల్సిన సూత్రాలేమిటి? తీసుకోవాల్సిన జాగ్రత్తలేమిటి? చూద్దాం.మహిళలకు సహజంగానే అనేక పనుల్లో నైపుణ్యం ఉంటుంది. ఆర్థిక వనరుల నిర్వహణ వారికి కొత్తేమీ కాదు. నిపుణులు, వ్యవస్థాపకులు, గృహిణులు ఎవరైనా సరే.. వారు సంపాదన, ఖర్చు, పొదుపు–పెట్టుబడుల వంటి నిర్ణయాల్లో కీలకపాత్ర పోషిస్తున్నారు. కొంతమంది ఇప్పటికీ చిన్న చిన్న సందేహాలతో ఆర్థిక నిర్ణయాలు తీసుకునే బాధ్యతను వేరే వారికి అప్పగిస్తుంటారు. ఈ పరిస్థితి రాకుండా మహిళలు తమ ఆర్థిక స్వేచ్ఛను కాపాడుకునేందుకు పాటించాల్సిన తొమ్మిది కీలక అంశాలను ఇక్కడ తెలుసుకుందాం.సరైన దృష్టితో..పెట్టుబడి అంటే రాబడిని పెంచాలి. నష్టాలను తగ్గించాలి. మదుపు చేసినప్పుడు సహనంతో ఎదురుచూడాలి. మార్కెట్ పరిస్థితులను మనం శాసించలేం. కానీ, మార్కెట్లో పెట్టుబడి అవకాశాలను ఎలా వినియోగించుకోవాలి అనేది నేర్చుకోవచ్చు. అందుబాటులో ఉన్న పథకాలను సరైన దృష్టితో చూడాలి. మీ ఆర్థిక స్థితి, సామర్థ్యం, నష్టభయాన్ని భరించే శక్తి, ఆంకాంక్షలకు అనుగుణంగా పెట్టుబడి పథకాలను ఎంచుకోవాలి. కొంతమంది స్నేహితులు, బంధువులు చెప్పిన మాటలు విని తమకు ఏమాత్రం అవగాహన లేని పథకాలను ఎంచుకుంటారు. నష్టపోయి తర్వాత ఆయా పథకాలను నిందిస్తారు. ఇది సరికాదు.భావోద్వేగాలకు దూరంగా..పొదుపు, పెట్టుబడి విషయంలో సరైన అవగాహన ఉన్నప్పుడే ఆర్థికంగా విజయం సాధించగలం. నిర్లక్ష్యంగా మదుపు చేసినప్పుడు ఒక వ్యక్తి ఆర్థిక వినాశనానికి దారి తీస్తుంది. ముఖ్యంగా మహిళలు ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ఆర్థిక విజ్ఞానం ప్రతి ఒక్కరికీ అవసరం. స్వల్పకాలంలోనే అధిక రాబడినిస్తామంటూ చెప్పే మోసపూరిత పథకాలను ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మొద్దు. ఇది ఎంతో ప్రమాదకరం. ఎవరు ఏమి చెప్పినా, భావోద్వేగాలను అదుపులో పెట్టుకోవాలి. వాస్తవాన్ని తెలుసుకునే ప్రయత్నం చేయాలి.నిధిని విస్మరించొద్దు..ఎప్పుడు ఏ అనిశ్చితి మన ముందుకు వస్తుందో చెప్పలేం. అందుకే, అత్యవసర నిధి ఎంతో అవసరం. మీ ఆదాయం, ఖర్చులు, రుణ వాయిదాలు, ఇతర అవసరాలను ఒకసారి లెక్కించుకోండి. అవసరమైనప్పుడు వేగంగా నగదును తీసుకునేందుకు వీలుగా ఈ మొత్తాన్ని పెట్టుబడి పెట్టాలి. స్వల్పకాలిక వ్యవధితో ఫిక్స్డ్ డిపాజిట్లో జమ చేయడం మంచిది. మీ పేరుపై ప్రత్యేకంగా పొదుపు ఖాతా ప్రారంభించి, కేవలం అత్యవసర నిధి మాత్రమే అందులో ఉండేలా చూసుకోండి.సాధారణంగా బీమా పాలసీలంటే అన్నీ పురుషులకే అన్నట్లు భావిస్తారు. ఇది పొరపాటు. ఉద్యోగం చేస్తున్నా, గృహిణిగా బాధ్యతలు నిర్వహిస్తున్నా బీమా పాలసీ ఉండాల్సిందే. ఇది జీవితంలో అస్థిరత నుంచి మిమ్మల్ని కాపాడుతుంది. జీవిత బీమా, ఆరోగ్య బీమా పాలసీలు రెండూ మీ ఆర్థిక ప్రణాళికలో తప్పనిసరిగా ఉండేలా చూసుకోండి. అత్యవసర నిధి ఉంది కదా.. బీమా ఎందుకు అనే ధోరణి సరికాదు. ఈ రెండూ వేర్వేరు అని గుర్తించండి.లక్ష్యాలను నిర్ణయించుకోండి..మీ అత్యవసర నిధి, బీమా అవసరాలు తీరిన తర్వాత.. పెట్టుబడి పెట్టాలనుకుంటున్న మిగులు మొత్తం ఎంతన్నది చూసుకోవాలి. అప్పుడే సరైన పథకాల్లో మదుపు చేయగలరు. ఈక్విటీల్లో దీర్ఘకాలం కోసం పెట్టుబడి పెట్టాలి. ఇందులోనూ స్మాల్, మిడ్, లార్జ్ క్యాప్ వంటి షేర్లను ఎంచుకోవచ్చు. నేరుగా షేర్లలో మదుపు చేసినప్పుడు నష్టాలు వచ్చే అవకాశాలు ఎక్కువ. కాబట్టి, ప్రత్యామ్నాయంగా ఈక్విటీ డైవర్సిఫైడ్ మ్యూచువల్ ఫండ్లను పరిశీలించాలి. ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్లు, స్థిర ఆదాయాన్నిచ్చే పథకాలనూ ఎంచుకోవాలి. స్వల్పకాలం కోసం బ్యాంకుల్లో రికరింగ్ డిపాజిట్లను ఎంచుకోవడం మంచిది.మిశ్రమ పథకాల్లో...మొత్తం పెట్టుబడిని ఒకే పథకానికి కేటాయించడం చాలామంది చేసే పొరపాటు. కేవలం బంగారం మాత్రమే కొంటాం అనుకుంటారు కొందరు.

# చిన్నారుల దుస్తులు కొనేముందు..!

దుస్తుల నుంచి ఆడుకునే బొమ్మల వరకూ పిల్లలకు సంబంధించిన ప్రతిదానిలోనూ రసాయనాల జాడ కనిపిస్తోంది. ఈతరం అమ్మల్ని ఇది కంగారు పెట్టే విషయమే!అందుకే సేంద్రియ దుస్తులవైపు మళ్లుతున్నారు. మరవి నిజంగానే రసాయనాల్లేనివేనా? చాలా వస్త్ర సంస్థల ప్యాకేజింగ్లపై 'గ్రీన్', 'సస్టెయినబిలిటీ', 'ఎకోఫ్రెండ్లీ' లోగోలు కనిపిస్తుంటాయి. వాళ్లు చెప్పినంత మాత్రాన నమ్మేసి కొనేయకండి. సంస్థ వెబ్సైట్లోకి వెళ్లి లోతుగా పరిశోధించండి. రుజువు చేసే సర్టిఫికేషన్లు ఏమైనా ఉన్నాయేమో చూశాకే నిర్ణయం తీసుకోండి. దుస్తులు హాని కలిగించనివి అయితే సరిపోదు. వాటిపై వేసిన డై, రంగులు వంటివీ హాని కలిగించకూడదు. వాటి గురించీ తెలుసుకోండి. చూడటానికి బాగున్నాయనీ కొనేయొద్దు. సంస్థ నమ్మకమైనదా కాదా చెక్ చేసుకోవాలి. సామాజిక మాధ్యమాల్లో వాటి గురించి వెతికినా సరిపోతుంది. ప్రొడక్ట్ కొనేముందు దానిపై రివ్యూలను ఓసారి చూసుకోండి. బంధువులు, స్నేహితుల అభిప్రాయాలను తెలుసుకుంటే వారి అనుభవం ఉపయోగపడుతుంది. చిన్నపిల్లలవి చూడటానికి బాగుంటే సరిపోదు. సౌకర్యంగానూ ఉండాలి. అందుకే ఎక్కువమంది ఎంపిక కాటన్ అవుతుంది. అయితే సేంద్రియ దుస్తులకొచ్చేసరికి అవి ఉత్పత్తి తక్కువ. దీంతో సహజంగానే ఖరీదు ఉంటాయి. సర్టిఫికేషన్ ఖర్చులు అదనం. తక్కువ ఖర్చు అనగానే నమ్మేయకండి. చాలావరకూ ఇలాంటి సంస్థలు వస్త్రతయారీ నుంచి దుస్తులు రూపొందే విధానం వరకూ ప్రతి దశ గురించీ వెబ్సైట్లో ఉంచుతాయి. వాటిని పరిశీలించి కొనడం ఉత్తమం.



# కాఫీ తాగితే ఏమవుతుందో



ప్రతిరోజూ ఉదయం నిద్రలేవగానే మన చేతులను ఆక్రమించేది కాఫీ. ఒక కప్పు కాఫీ లేకుండా మీ రోజును ప్రారంభించడం కష్టమని మీరు భావిస్తున్నారా? రోజంతా రిఫ్రెష్గా ఉండేందుకు కాఫీ సహాయపడుతుంది. ఇది మైకము మరియు బద్ధకాన్ని ప్రేరేపించినప్పుడు, ఇది మీకు చాలా అవసరమైన పానీయం. కానీ మీరు మధుమేహ వ్యాధిగ్రస్తులైతే, విషయాలు మీకు ఒకే విధంగా ఉండకపోవచ్చు. షుగర్ లెవల్స్ను అదుపులో ఉంచుకోవడానికి అనుసరించాల్సిన అంతులేని పరిమితులు ఉన్నాయి.ఒక కప్పు కాఫీ అన్నింటినీ సరిచేయగలదని తిరస్కరించడం లేదు మరియు ఒక కప్పు కాఫీ బరువు, ఒత్తిడి, అలసట మరియు క్యాన్సర్ అవకాశాలను నిర్వహించడంలో సహాయపడుతుందని మద్దతు ఉంది. అయితే మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఇది సురక్షితమేనా? అనేది ప్రశ్న. ఈ కథనాన్ని చదవండి మధుమేహ వ్యాధిగ్రస్తులకు కాఫీ మంచిదా? కాదా? దాని గురించి ఇక్కడ తెలుసుకుందాం.మధుమేహ వ్యాధిగ్రస్తులకు కాఫీ సురక్షితమేనా?మధుమేహ వ్యాధిగ్రస్తులు 'ఏం తినాలి' మరియు 'ఏం తినకూడదు' అనే అంశం చాలా కాలంగా చర్చనీయాంశమైంది. కానీ కాఫీ మరియు టీ వంటి కెఫిన్ పానీయాల విషయానికి వస్తే, మనం తరచుగా హానిని చూడకుండా ఈ సమ్మేళనాల ప్రేమకు లొంగిపోతాము. కానీ మధుమేహం విషయానికి వస్తే, శరీరం ఇన్సులిన్ ఉత్పత్తిని తగ్గిస్తుంది, ఇది టైప్ 1 డయాబెటిస్కు కారణమవుతుంది లేదా ఇన్సులిన్ను సమర్థవంతంగా ఉపయోగించదు, ఇది టైప్ 2 డయాబెటిస్కు కారణమవుతుంది. ఇన్సులిన్ ప్రాథమికంగా ప్యాంక్రియాస్ ద్వారా స్రవించే హార్మోన్. ఇది కణాలలోకి చక్కెరను ప్రసరింపజేయడంలో సహాయపడుతుంది, ఇక్కడ అది సమర్థవంతంగా శక్తిగా మార్చబడుతుంది.గుండె వ్యాధి శరీరం తగినంత ఇన్సులిన్ తయారు చేయలేనప్పుడు లేదా సరిగ్గా ఉపయోగించలేనప్పుడు, ఆహారం నుండి గ్రహించిన చక్కెర రక్తంలో పెరుగుతుంది. ఇది అలసట, అధిక మూత్రవిసర్జన మరియు దాహం యొక్క భావాలకు దారితీస్తుంది. అలాగే, దీర్ఘకాలిక మధుమేహం గుండె జబ్బులు, దృష్టి నష్టం మరియు మూత్రపిండాల వ్యాధి ప్రమాదాన్ని పెంచుతుంది.

**కాఫీ మీ చక్కెర స్థాయిలను ప్రభావితం చేస్తుందా?**

సహజంగా చురుకుదనాన్ని మెరుగుపరచడానికి, బరువును నిర్వహించడానికి మరియు మీకు తక్షణ శక్తిని అందించడానికి కాఫీ తగినంత ఆరోగ్యకరమైనది. మధుమేహం విషయానికొస్తే, కాఫీ రక్తంలో చక్కెర పెరుగుదలకు కారణం కాదు. కానీ చక్కెర, పాలతో చేసిన క్రీమ్, ఐస్ క్రీమ్లు లేదా క్రీమ్ చీజ్ వంటి సంకలితాలు కాఫీలోని పోషక విలువలను తగ్గిస్తాయి. ఇది చక్కెర స్థాయిలలో అసమతుల్యత మరియు ఇన్సులిన్ సెన్సిటివిటీని కలిగిస్తుంది.అధ్యయనాల ప్రకారం, కాఫీలో అనేక రకాల యాంటీఆక్సిడెంట్లు ఉన్నాయి. ఇవి మెదడు పనితీరును మెరుగుపరచడంలో మరియు వాపును తగ్గించడంలో సహాయపడతాయి. వృద్ధాప్యం మరియు వ్యాధికి కారణమయ్యే ఫ్రీ రాడికల్స్ను తటస్థీకరిస్తుంది. అయితే, మీరు మధుమేహ వ్యాధిగ్రస్తులైతే, మీరు కాఫీ మరియు ఇతర కెఫిన్ ఆధారిత పానీయాల తీసుకోవడం మితంగా ఉండేలా చూసుకోండి. ఎందుకంటే ఇది రక్తపోటు స్థాయిలను పెంచడానికి దారితీస్తుంది మరియు ఇన్సులిన్ సెన్సిటివిటీని ప్రభావితం చేస్తుంది.

**పరిశోధనలు ఏం చెబుతున్నాయి**

మధుమేహ వ్యాధిగ్రస్తులపై కాఫీ ప్రభావం గురించి అనేక అధ్యయనాలు ఉన్నాయి. ఒకసారి కాఫీ తాగడం వల్ల ఇన్సులిన్ నిరోధకత ఏర్పడుతుందని ఒక అధ్యయనం చూపిస్తుంది, అయితే ఇతర పరిశోధనలు చక్కెర మరియు పాలు జోడించకుండా కాఫీ తాగడం వల్ల సహజంగా చక్కెర స్థాయిలను నిర్వహించవచ్చని సూచిస్తున్నాయి. అయినప్పటికీ, మధుమేహ వ్యాధిగ్రస్తులపై కాఫీ తాగడం యొక్క ప్రభావాన్ని నిర్ధారించడానికి మరింత పరిశోధన అవసరం.

**ముగింపు గమనిక**

నిజానికి, కొన్ని అధ్యయనాల ప్రకారం, కెఫీన్ ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరుస్తుందని మరియు చివరికి రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తుందని నమ్ముతారు. మార్గదర్శకాల ప్రకారం, మధుమేహం ఉన్న వ్యక్తులు ప్రయోజనాలను పొందేందుకు మరియు సహజంగా చక్కెర స్థాయిలను నిర్వహించడానికి కాఫీని మితంగా తీసుకోవాలి.



## బాల కార్మిక నిర్మూలన అందరి సామాజిక బాధ్యత...

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్.**




భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జూన్ 12 / అక్షరం న్యూస్ –: ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని ప్రతి ఏడాది జూన్ 12న జరుపుకుంటారని, పటిష్టమైన సామాజిక రక్షణ అంతస్తులను స్థాపించడానికి, బాల కార్మికుల నుండి పిల్లలను రక్షించడానికి సామాజిక రక్షణ అవసరమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ అన్నారు. గురువారం పెద్ద బజార్ కొత్తగూడెం లో హమాలి కార్మికులతో జరిగిన న్యాయ అవగాహనా కార్యక్రమంలో ఆయన అన్నారు. పేదరికం వలన చాలామంది బాలలు బాల కార్మికుల మారుతున్నారని న్యాయమూర్తి తెలిపారు. ఇటుక బట్టీలో పనిచేసే కార్మికులు పేదరికంతో దినసరి కూలీలుగా మారుతున్నారని తెలిపారు. కార్యక్రమం అనంతరం పెద్ద బజారులోని కిరాణా షాపులను న్యాయమూర్తి తనిఖీ నిర్వహించారు. యజమానులు చిన్నపిల్లలను పనిలో పెట్టుకోవడం చట్టరీత్యా నేరమని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ షర్ఫుద్దీన్, మర్చంట్ కమీషన్ అధ్యక్షుడు పల్లపోతు సాయి, హమాలి కార్మికుల సంఘ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి హమాలీలు పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారుల కొత్త ఫోన్ నెంబర్లు

కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/ జూన్ 12/ అక్షరం న్యూస్:ఎల్లారెడ్డి డివిజన్ పరిధిలో ని విద్యుత్ శాఖలో విధులు నిర్వహిస్తున్న అధికారుల పాత నెంబర్ల స్థానంలో కొత్త ఫో న్ నెంబర్లు కేటాయించారు. ప్రజలకు ఏమై నా అవసరం ఉంటే ఈ ఫోన్ నెంబర్లకు కా ల్ చేయాలని అధికారులు తెలిపారుడిఈ ఎల్లారెడ్డి 87124 87063 ఏఈ టెక్నికల్ 87124 82337 ఏఈ కమర్షియల్ 87124 82338 ఏడీఈ ఎల్లారెడ్డి 87124 82335 ఏఈ ఎల్లారెడ్డి 87124 82330 ఏఈ నాగిరెడ్డిపేట్ 87124 82319 ఏడీఈ లింగంపేట్ 87124 82308 ఏఈ లింగంపేట్ 87124 82292 ఏఈ ఎస్ఎస్ రెడ్డి 87124 82306 ఏఈ గాంధారి 87124 82282 ఏఈ సర్వాపూర్ 87124 82298 ఏఏఓ ఎల్లారెడ్డి 87124 82332

## త్వరలోనే అందుబాటులోకి ఎల్లారెడ్డి బస్టాండ్

- **మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా ప్రారంభిస్తాం**
- **ఎమ్మెల్యే: మదన్ మోహన్ రావు**



కామారెడ్డి జిల్లా /ఎల్లారెడ్డి/ జూన్ 12/ అక్షరం న్యూస్: ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో నూతనంగా నిర్మించిన బస్టాండును త్వర లోనే రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్ర భాకర్ చేతుల మీదుగా ప్రారంభించనున్న ట్లు ఎమ్మెల్యే మదన్మోహన్ రావు తెలిపారు గురువారం రాత్రి బస్టాండ్ పనులను పరిశీ లించి ఆయన తనసంతోషాన్ని వ్యక్తం చేశా రు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా వెనుకబడిన నియోజకవర్గమైన ఎల్లారెడ్డిలో ఎన్నో అభివృద్ధిపనులను చేప డుతూ ముందుకు సాగుతున్నట్లు తెలిపా రు బస్టాండ్ నిర్మాణపు పనులను గత ప్ర భుత్వ హయాంలో ప్రారంభించినప్పటికీ ని ధుల కొరతతో అర్ధాంతరంగా నిలిచిపోయి నపనులనుతిరిగిమూడున్నర కోట్లను మం జూరు చేయించి నూతన టెక్నాలజీ సౌక ర్యాన్ని కల్పిస్తూ అన్ని హంగులతో పూర్తి చే సినట్లు తెలిపారునూతన బస్టాండ్ ను చూ స్తే ఎల్లారెడ్డి చరిత్రలోనే నేడు సంతోషకర మైన రోజుగా ఉందని ఆయన సంతోషాన్ని వ్యక్తంచేశారు ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పా ర్టీ మండల పట్టణ అధ్యక్షులు కురుమ సా యిబాబా వినోద్ గౌడ్ మాజీ మున్సిపల్ చై ర్మన్ కుడుముల సత్యనారాయణ మాజీ జెడ్పిటిసి సామెల్ శ్రీనివాస్ రెడ్డి తదితరు లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పాఠశాలల ప్రారంభం కావడంతో గుడిలోకి వచ్చిన విద్యార్థులు



జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ పాఠశాలలు ప్రారంభం కావడంతో ఎన్టీపీసీ టౌన్షిప్ లో చదువుతున్న విద్యార్థులు షాపింగ్ సెంటర్ వద్ద ఉన్న ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు చేశారు. తాను చదువులో ఉన్న స్థాయికి ఎదగాలని మంచి ఫలితాలు సాధించాలని దేవుని మొక్కుకున్నారు ఆలయ పూజారి శ్రీకాంత శర్మ విద్యార్థినీ విద్యార్థులకు పెన్నులు బహుకరించి ప్రోత్సహించారు

# బాల కార్మికులను గుర్తించండి, వారి మంచి భవిష్యత్తు కోసం పాఠశాలల్లో చేర్పించండి

**గోడ పత్రిక ఆవిష్కరణ: జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్.**




భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జూన్ 12 / అక్షరం న్యూస్ – : బడి ఈడు బాలలందరూ బడిలోనే ఉండాలని బాల కార్మికులు గా ఎవరూ మిగిలిపోకూడదని జిల్లా అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు.జూన్ 12 ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్) సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన గోడ పత్రికను ఆయన గురువారం తన చాంబర్లో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమైనందున బడి ఈడు పిల్లలందరినీ కూడా పాఠశాలలో చేర్పించాలని ఎవరు కూడా పని ప్రదేశంలో ఉండవద్దని బాలలను ఎవరైనా పనిలో పెట్టుకుంటే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.బడిబాట కార్యక్రమం ప్రారంభమైనందున ప్రజలు తల్లిదండ్రులు అధికారులు అందరూ కలిసి నూరు శాతం పాఠశాలలో నమోదు జరిగే విధంగా కృషిచేసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను బాల కార్మిక రహిత జిల్లాగా రూపొందించడానికి కృషి చేయాలని తెలిపారు.

బాలలు ఎక్కడెక్కడ పని ప్రదేశాలలో ఉన్నారో గుర్తించాలని తెలిపారు. జిల్లాలోని బడిఈడు బాలలందరూ తప్పనిసరిగా పాఠశాలలో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో , అసిస్టెంట్ లేబర్ కమిషనర్ ఎం డి షార్ఫోద్దీన్ , జిల్లా బాలల పరిరక్షణ అధికారిని హరి కుమారి, డిసిపియు యూనిట్ బాధ్యులు అజీజ్, నాగరాజు ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ వి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రియదర్శిని డిగ్రీ కళాశాలకు 4 బంగారు పథకాలు





భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జూన్ 12 / అక్షరం న్యూస్ – : కాకతీయ యూనివర్సిటీ 23వ స్నాతకోత్సవము సందర్భంగా ప్రకటించిన బంగారు పథకాలలో స్థానిక ప్రియదర్శిని డిగ్రీ కళాశాలకు 4 బంగారు పథకాలు వచ్చినట్టు కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు తెలియజేసినారు. 2016 విద్యా సంవత్సరమునకు బిఎస్సి విద్యార్థిని కాజా శ్రావణి కి, 2017 విద్యా సంవత్సరమునకు బీకాం విద్యార్థిని పబ్బ వినీతకు రెండు బంగారు పథకాలు, 2021 విద్యా సంవత్సరమునకు బిఎస్సి నుంచి బ్లేస్సి లీషా లకు బంగారు పథకాలు వచ్చినట్లు వీరికి జులై 7వ తేదీన కాకతీయ యూనివర్సిటీ ఆడిటోరియంలో రాష్ట్ర గవర్నర్ బంగారు పథకాలు ప్రధానం చేయనున్నారని కళాశాల డైరెక్టర్, ప్రిన్సిపల్, శ్రీరామనేని చలపతిరావు, డాక్టర్ నయీం పాషా తెలియజేసినారు. ఈ సందర్భంగా పథకాలు వచ్చిన విద్యార్థులను కళాశాల చైర్మన్ నవీన్ బాబు అభినందిస్తూ ఇంతటి విజయానికి కారణమైన అధ్యాపక బృందానికి మరియు సహకరించిన తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడం కోసం కృషి చేయాలి

**అబ్దుల్ బాసిత్, కరస్పాండెంట్ మోడ్రన్ ఇక్రా స్కూల్**




భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జూన్ 12 / అక్షరం న్యూస్ –:

కొత్త గూడెం కార్పోరేషన్ 12 వ వార్డులోని. సుభాష్ చంద్రబోస్ నగర్, రామవరం లోని మోడ్రన్ ఇక్రా స్కూల్ లో ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం అవగాహన సదస్సు నిర్వహించారు .ఈ సందర్భంగా కరస్పాండెంట్ షేఖ్ అబ్దుల్ బాసిత్ మాట్లాడుతూ బాలకార్మికులు లేని సమాజం కోసం అంతర్జాతీయ బాల కార్మిక సంస్థ 2002 నుండి కృషి చేస్తుందని. సమాజం లో బాల కార్మిక వ్యవస్థపై అవగాహన కోసం ప్రతి సంవత్సరం జూన్ 12 వ తేదీన అంతర్జాతీయ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం జరుపుకుంటున్నామని, అన్నారు.. నేడు ప్రపంచం శాస్త్ర సాంకేతికంగా ఎంతో ప్రగతిని సాధించింది. కానీ నేటికీ అనేక దేశాల్లో బాల కార్మిక వ్యవస్థ కోనసాగడం చాలా దురదృష్టకరమైన విషయం . ముఖ్యంగా మన దేశం సుసంపన్నమైన సహజ వనరులు పుష్కలంగా ఉన్నాయి. అయినా అవి అందని ద్రాక్ష పండ్ల లాగే ఉండిపోయాయిందని అన్నారు.ఆటపాటలతో ఉల్లాసంగా గడపాల్సిన పిల్లల చేత పనులు చేయించడం అనాగరిక చర్య అని అన్నారు.అనేక మంది చిన్నారుల జీవితాలు ఇటుక బట్టీ ల్లో, ప్రమాదకరమైన టపాసుల తయారిలో మగ్గిపోవడం దురదృష్టకరం అన్నారు.పేద పిల్లల తల్లిదండ్రుల జీవన విధానం లో మార్పులు రావాలి. వారిని ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చేయాలి. అప్పుడే బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన సాధ్యం అవుతుంది.

కేవలం నినాదాలు చేస్తూ, సంవత్సరానికి ఒకసారి ఇలా బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం జరుపుకుంటు, ఊకదంపుడు ఉపన్యాసాలు ఇవ్వడం వల్ల ప్రయోజనం లేదు అన్నారు.బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడం లో మనమంతా కలిసి కట్టుగా కృషి చేద్దాం” అని. ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన అధ్యాపకురాలు. పర్వీన్ సుల్తానా, టీచర్లు ప్రసన్న, సల్మా, నసరత్, విజయ లక్ష్మి, సరస్వతీ, లతీఫా, అనితా మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మైక్రో ఫైనాన్స్ కంబంద హస్తాల్లో చిక్కుకున్న మహిళలు

- **రుణాలు మాఫీ చేయాలి.**
- **పెరిగిన ధరలకు అనుగుణంగా కూలి రేట్లు పెంచాలి.**
- **తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్.**



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జూన్ 12 / అక్షరం న్యూస్ –:: మైక్రో ఫైనాన్స్ కంబంద హస్తాల్లో చిక్కుకున్న మహిళలకు రుణ మాఫీ చేయాలని , పెరిగిన ధరలకు అనుగుణంగా కూలి రేట్లు పెంచాలని మహిళా కూలీల రాష్ట్ర కన్వీనర్ బొప్పని పద్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, గురువారం నాడు జిల్లా కేంద్రంలో మంచికంటి భవన్ లో మహిళా వ్యవసాయ కూలీల జిల్లా సదస్సు శెట్టి వినోద అధ్యక్షతన జరిగింది.ఈ సదస్సు లో ముఖ్య అతిథిగా ఆమె హాజరై మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలపై దాడులు, అత్యాచారాలు పెరిగాయని విమర్శించారు, వ్యవసాయ కూలీలకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని, ఐదు లక్షల రూపాయలు బీమా సౌకర్యం కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు, అదేవిధంగా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, గ్రామీణ వ్యవసాయ కార్మికులకు ప్రసవ ప్రయోజనాలు కల్పించాలని, వ్యవసాయ కార్మికులందరికీ ఇందిరమ్మ ఇళ్లు, ఇంటి స్థలం పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు, జీవన వ్యయం పెరుగుతున్నందున కూలి రేట్లు పెంచాలన్నారు, కమహిళా కూలీల సమస్యల పై రాజీలేని పోరాటాలు ఉద్రుతం చేస్తామని హెచ్చరించారు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో 42.6 శాతం మహిళలు పని చేస్తున్నారని వీరిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు సంబంధించిన వారు 83 శాతం మంది భూమి లేని నిరుపేదలున్నారని తెలిపారు, వ్యవసాయ కార్మికులకు సమగ్ర శాసనం చేసి గుర్తింపు కార్డులు ఇచ్చి, ఐదు లక్షల బీమా సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు, ఉపాధి హామీ కూలీలకు పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు, ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకొని నివసిస్తున్న పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు, ఇంటి స్థలం పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు,పోడు భూముల సాగు దారులకు హక్కు పత్రాలు ఇవ్వాలని కోరారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు శెట్టి వినోద, జిల్లా కమిటీ సభ్యురాలు పద్దం సుగుణ, నాగరత్నమ్మ, సౌభాగ్య, రాజేశ్వరి, దొడ్డ సావిత్రి,జబ్బ సంధ్య,నాగదుర్గ, మెస్సు రామకోటమ్మ, భారతమ్మ, జ్యోతి, సావిత్రి, తదితరులు పాల్గొన్నారు.

# రాగంపేట రెవెన్యూ సమస్యలు చూసి ఆశ్చర్యపోయిన రెవెన్యూ అధికారులు

- ఒక్క రోజులోనే రికార్డ్ స్థాయి దరఖాస్తులు
- కలెక్షన్ల మీద చూపిన శ్రద్ధ కరెక్షన్ ల మీద చూపక పోవడమే భూ సమస్యలకు మూల కారణం
- ఎంపీటీసీ ఫోరం మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి ఎద్దేవా





చొప్పదండి/ కరీంనగర్,జూన్ 12 (అక్షరం న్యూస్)

చొప్పదండి మండలంలోని రాగంపేట రెవెన్యూ పరిధిలో భూభారతి రెవెన్యూ సదస్సు రాగంపేట గ్రామంలోని హనుమాన్ దేవాలయం పరిధిలోని ఫంక్షన్ హాల్లో చొప్పదండి తాసిల్దార్ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు నిర్వహించారు. ఈ రెవెన్యూ సదస్సుకు పెద్ద సంఖ్యలో రైతులు హాజరై తమ దరఖాస్తులను సమర్పించారు.జిల్లాలోనే అత్యధికంగా దరఖాస్తులు రావడం చూసి రెవెన్యూ అధికారులు ఆశ్చర్య చకితులయ్యారు.

ఈ సందర్భంగా బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ దశాబ్దాలుగా ఈ రెవెన్యూ గ్రామాలను పరిపాలించిన రెవెన్యూ అధికారులు కలెక్షన్ల మీద చూపిన శ్రద్ధ కరెక్షన్ల మీద చూపకపోవడం రెవెన్యూ సమస్యలకు కారణమని ఆవేదన వ్యక్తం చేశారు.

చొప్పదండి తాసిల్దార్ నవీన్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం అనుమతించిన మేరకు చిత్తశుద్ధితో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని రైతులకు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్ , రెవెన్యూ ఇన్స్పెక్టర్లు మోహన్ రెడ్డి, త్రిపాల్ సింగ్, ఎంపిటిసి ఫోరం మండల అధ్యక్షులు, స్థానిక మాజీ ఎంపీటీసీ సింగిరెడ్డి కృష్ణారెడ్డి, స్థానిక తాజా మాజీ సర్పంచులు మామిడి లతా రాజేశం, గుంట రవి, తొట్ల గంగ మల్లయ్య, రెవెల్లి సర్పంచ్, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

రాగంపేట రెవెన్యూ గ్రామంలో ఉన్న రైతుల సంఖ్య 1050 అయితే అందులో 459 మంది రైతులు తమ భూ సమస్యలు పరిష్కరించాలంటూ భూభారతిలో దరఖాస్తులు ఇచ్చారు. దరఖాస్తులు ఇచ్చినటువంటి రైతుల సంఖ్యనే 43% ఉండగా స్థానికంగా లేనివారు, భూభారతి సదస్సుపై అవగాహన లేక సదస్సులో పాల్గొనని రైతులు మరో 20 శాతం వరకు ఉంటారని అంటే 63% మంది రైతులు భూ రికార్డులకు సంబంధించి సమస్యలతో సతమతమవుతున్నారంటే స్వతంత్రం వచ్చిన తర్వాత 75 ఏళ్ల పాటు పరిపాలించిన ప్రభుత్వాలు రైతుల పట్ల భూ పరిపాలన పట్ల ఎంత శ్రద్ధ చూపించాయో అర్థం చేసుకోవచ్చని బిజెపి కిషన్ మోర్చా నాయకులు స్థానిక ఎంపిటిసి సింగిరెడ్డి కృష్ణారెడ్డి అన్నారు అన్నారు.

# ఎల్లారెడ్డి పట్టణ బిజెపి నూతన కార్యవర్గం ఎన్నిక

**పట్టణ అధ్యక్షుడిగా: అగల్ దివిటి రాజేష్**

**జనరల్ సెక్రెటరీగా: కుచలకంటి శంకర్**





కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి /జూన్ 12/ అక్షరంన్యూస్: ఎల్లారెడ్డి పట్టణ బిజెపి నూతన కార్యవర్గాన్నికామారెడ్డి జిల్లా అధ్యక్షుడునీలంచిన్న రాజులు ప్రకటించారు గురువారంపట్టణకేంద్రంలోనిపోచమ్మఆలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేసిన అనంత రం నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు పట్టణ అధ్యక్షులుగాఅగల్ దివిటి రాజేష్ ఉపాధ్యక్షులుగావంగపల్లి కాశీనాథ్ పులి రమేష్ అల్లం స్వరూపజనముల పోచయ్య జనరల్ సెక్రెటరీలుగా కుచలకంటిశంకర్ నాయిపద్మ శ్రీనుసెక్రటరీలుగా బంజపల్లి శివకుమార్ మామిడిరమేష్ బత్తిని పద్మ అల్లంపండరికోశాధికారిగాఅగల్ దివిటి గజనంద్ ను ఎన్నుకున్నారు .

అనంతరం ఎల్లా రెడ్డి పోచమ్మ ఆలయ ఆవరణలో మొక్కల నునాటి ప్రధాని నరేంద్ర మోదీపాలన11సం వత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సంకల్ప సభ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశా రు

ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా అధ్య క్షుడు నీలంచిన్న రాజులు మాట్లాడుతూ పేదలకు సేవ అణగారిన వర్గాలకు గౌరవం ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా నా లుగు కోట్లకు పైగా ఇండ్ల నిర్మాణం 15 కోట్ల కు పైగా గ్రామీణ కుటుంబాలకు హర్ ఘర్ జల్ యోజన ద్వారా నల్లకనెక్షన్ లు ప్రధా నమంత్రి సురక్ష భీమాయోజన ద్వారా 51 కోట్లకు పైగా ప్రజలకు భీమసౌకర్యంతో పా టు ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిది ద్వా రా రైతులకు సంవత్సరానికి 6000 ఆర్థిక సహాయం 3.7 లక్షల కోట్లు పంపిణీ చేయ డం జరుగుతుందని తెలిపారు అనంతరం నూతన కమిటీ సభ్యులను శాలువాతో స న్మానించారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు పెద్దల్ల నర్సింలు జిల్లా రా ష్ట నాయకులు బత్తిని దేవేందర్ మాజీ అ ధ్యక్షులుఎస్ఎన్ రెడ్డిమాజీ ప్రధాన కార్యద ర్శి పీకే నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీ సంఘ భవనంలో భూభారతి సదస్సు

కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి /జూన్ 12 /అక్షరం న్యూస్: జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్ వన్ ఆదేశాల మేరకు ఎల్లారెడ్డి సొసైటీ సం ఘ భవనంలో గురువారం సొసైటీ సిబ్బంది ఆధ్వర్యంలో భూభారతి సదస్సును నిర్వహించారు సొసైటీ సంఘ పరిధిలోని 20 మంది రైతుల నుండి దరఖాస్తులను స్వీక రించారు ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఆఫీసర్ శ్రీనివాస్ సిఈఓ విశ్వనాథం సొసైటీ సిబ్బం ది రైతులు పాల్గొన్నారు



## బాధిత కుటుంబానికి పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందించిన ఎమ్మెల్యే



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి /జూన్12/ అక్షరంన్యూస్/ ఎల్లారెడ్డి నియోజకవర్గంలో నిరాజంపేట మండలం బస్వన్నపల్లి గ్రామా నికి చెందిన సిద్ది రాములు (50) శ్రేయాంక్ (04) వెళ్తున్న ద్విచక్రవాహనాన్ని బస్సు ఢీ కొట్టడంతో వారు అక్కడికక్కడే మృతి చెం దారు విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మ దన్ మోహన్ బస్వన్నపల్లి గ్రామానికి వెళ్లి సిద్దిరాములు శ్రేయాంక్ కుటుంబ సభ్యుల ను పరామర్శించి కుటుంబ సభ్యులకు ధై ర్యాన్ని కల్పించిఆర్థిక సహాయం అందజే శారుఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటు వంటి సంఘటనలు చోటు చేసుకోవడం చాల బాధాకరమని కుటుంబసభ్యులకు ప్రభుత్వం తరపునపరిహారం అందేలా చూ స్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మండల సీనియ ర్ కాంగ్రెస్ నాయ కులు యూత్ కాంగ్రెస్ నాయకులుగ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన దుర్ఘటన చాలా హృదయవిదారకమైనది...

**వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 12/వైరా (అక్షరంన్యూస్)

అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన దుర్ఘటన చాలా హృదయవిదారకమైనది. ఈ దుర్ఘటనలో ప్రయాణికులు, సిబ్బంది ప్రాణాలు కోల్పోవడం తీరని విషాదం.ముఖ్యంగా ఈ విమానం మెడికల్ కాలేజ్ హాస్టల్‌పై కూల్పోవడంతో విద్యార్థుల ప్రాణాలు పోవడం మరింత తీవ్ర విషాదం.ఈ హృదయదోళకర ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారందరికీ నా హృదయపూర్వక సంతాపం తెలియజేస్తున్నాను. వారి కుటుంబాలకు మనోధైర్యం లభించాలని కోరుకుంటున్నాను.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే సహాయ చర్యలు చేపట్టి మెడికల్ హాస్టల్ పై ఎయిర్ ఇండియా విమానం కుప్పకూలి హాస్టల్ లో ఉన్న మెడికోలు మరణించినారు వెంటనే వారి కుటుంబాలను ఆదుకోవాలని అదేవిధంగా సిబ్బంది ప్రయాణికుల కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ.. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ తెలియజేశారు

## కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలో 25 శాతము విద్యా హక్కు చట్టం అమలు చేయాలి

**ఎమ్మార్పీఎస్ కరీంనగర్ జిల్లా యూత్ అధ్యక్షులు దికొండ కుమారస్వామి**



చొప్పదండి /కరీంనగర్,జూన్ 12 (అక్షరం న్యూస్)

ప్రవేట్ పాఠశాలలో బహుజన బిడ్డలకు 25 శాతం ఉచిత విద్యను అందించాలని,ప్రతి ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయులను తక్కువ జీతంతో పని చేయించుకుంటూ, విద్యార్థులకు సరైన విద్యను అందించడం లేదని, ఫీజులు మాత్రం అత్యధికంగా తీసుకుంటున్నారని, ఇలాంటి స్కూల్లలో తగినంత టీచర్ ఉపాధ్యాయులు లేకపోవడం అత్యధికంగా ఫీజులు తీసుకోవడం, ముఖ్యం గా కరీంనగర్ జిల్లాలో, అలాగే చొప్పదండి మండలంలో బాగా జరుగుతున్నాయి. ఇలాంటి స్కూల్ లపై చర్యలు తీసుకోవాలని అన్ని వసతులు స్కూల్లో ఉండాలని లేనిపక్షంలో వాటిని సీల్ చేయాలని ఎమ్మార్పీఎస్ కరీంనగర్ జిల్లా యూత్ అధ్యక్షులు దికొండ కుమారస్వామి డిమాండ్ చేశారు.

## గుజరాత్ విమాన ప్రమాద ఘటనపై దిగ్భ్రాంతి

**వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) జూన్ 12 :

అహ్మదాబాద్ లో బోయింగ్ విమాన ప్రమాద దుర్ఘటన పట్ల వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విమానం ఒక మెడికల్ కళాశాల మెస్ పై కూలడంతో కొత్త తరానికి వైద్య సేవలు అందించాల్సిన 50 కి పైగా వైద్యులు మృతి చెందడం హృదయ విదారకమని ఎంపీ ఆవేదన వ్యక్తం చేశారు. విమానంలో మృతి చెందిన 242 మంది ప్రయాణికులకు, సిబ్బందికి, ఘటనలో మృత్యువాత పడ్డ డాక్టర్లకు ఎంపీ సంతాపం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ వైద్య ఆరోగ్య కుటుంబ మంత్రిత్వ శాఖ ఉప సంఘం సభ్యురాలు కూడా అయిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య డాక్టర్ల మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతి చెందిన డాక్టర్ల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు

## దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే : జాజాల సురేందర్



కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి /జోన్ 12/ అక్షరంన్యూస్:ఎల్లారెడ్డి మండల కేంద్రంలో ని తిమ్మరెడ్డి గ్రామానికి చెందిన గూల విఠ ల్ కుమారుడు గత కొన్ని రోజులక్రితం అ మెరికాలో మృతిచెందాడు అతని మృత దేహాన్ని స్వస్థలానికి తీసుకువచ్చి అంత్యక్రి యలు నిర్వహించారు గురువారం కుటుం బ సభ్యులుదశదిన కార్యక్రమాన్ని నిర్వ హించారు ఈకార్యక్రమానికిమాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ హాజరై మృతుని చిత్రప టానికి పూలమాలవేసి తన ప్రగాఢ సంతా పాన్ని వ్యక్తం చేసి మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతునికి ప్రార్థించారు అ నంతరం కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని క ల్పిస్తూ అన్ని విధాలుగా ఆదుకుంటానని భరోసా కల్పించారుఈ కార్యక్రమంలో బిఆ ర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఆదిమూలలం సతీ ష్ కుమార్ ముదాంసాయిలు శ్రవణ్ కుమా ర్ సాయిలునాగం సురేందర్ గంగారెడ్డి గోలి వసంతం తదితరులు పాల్గొన్నారు

## సముద్రం సీన్ కోసం కష్టపడ్డాం

**ప్రమాదంపై హీరో నిఖిల్**



మెగా హీరో రామ్ చరణ్ నిర్మాణంలో, హీరో నిఖిల్ సిద్దార్థ్ నటిస్తున్న భారీ ప్రాజెక్ట్ 'ది ఇండియా హౌస్'. తాజాగా ఈ మూవీ చిత్రీకరణ సమయంలో ఓ అపశ్రుతి చోటుచేసుకుంది. ఈ ఘటన హైదరాబాద్ శంషాబాద్ సమీపంలో వేసిన భారీ సెట్‌లో బుదశారం రాత్రి జరిగింది. మూవీలో సముద్రపు సన్నివేశాల చిత్రీకరణ కొరకు ఏర్పాటు చేసిన భారీ వాటర్ ట్యాంక్ అకస్మాత్తుగా పగిలిపోయింది. దీంతో ఒక్కసారిగా పెద్ద ఎత్తున నీరు సెట్‌లోకి దూసుకువచ్చింది. ఈ ఘటనలో పలువురు సినిమా సిబ్బందికి స్వల్ప గాయాలయ్యాయి.. దీంతో వారిని వెంటనే హాస్పటల్‌కి పంపించారు. అయితే, తాజాగా ఈ సంఘటన పై హీరో నిఖిల్ స్పందించాడు.. ప్రేక్షకులకు గొప్ప సినిమాటిక్ అనుభూతిని ఇవ్వాలనే ప్రయత్నంలో, కొన్నిసార్లు రిస్కులు తప్పవు. అలాంటి ఓ క్లిష్టమైన షాట్ తీస్తుండగానే ఈ ప్రమాదం జరిగింది. కానీ మా టీమ్ సకాలంలో స్పందించడంతో పెను ప్రమాదం తప్పింది. దురదృష్టవశాత్తూ కొన్ని ఖరీదైన పరికరాలను

కోల్పోయాం. కానీ దేవుడి దయ వల్ల ఎవరూ గాయలు మాత్రమే అయ్యాయి అందరం క్షేమంగా ఉన్నాం' అని తెలిపారు నిఖిల్.

## వెంకటేశ్, ఎన్టీఆర్‌లతో త్రివిక్రమ్ సినిమాలు

**అధికారికంగా ప్రకటించిన నిర్మాత నాగవంశీ**




ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ సినిమాలపై ప్రేక్షకుల్లో అంచనాలు ఎప్పుడు తారా స్థాయిలో ఉంటాయనే విషయం తెలిసిందే. కానీ గత కొద్ది రోజులుగా త్రివిక్రమ్ తదుపరి సినిమాల పై అనేక ఊహాగానాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ నేపథ్యంలో, ప్రొడ్యూసర్ నాగవంశీ వాటికి పూర్తి స్థాయిలో క్లారిటీ ఇచ్చారు. తాజాగా నాగవంశీ తన ట్విటర్ ద్వారా.. 'ఇట్స్ అఫీషియల్... త్రివిక్రమ్ తదుపరి రెండు సినిమాలు ఇప్పటికే లాక్ అయ్యాయి. వాటిలో ఒకటి వెంకటేష్ గారితో, మరొకటి జూనియర్ ఎన్టీఆర్‌తో. త్రివిక్రమ్ పేరుతో వేరే హీరోల గురించి వస్తున్న కథనాలు కేవలం ఊహాగానాలు మాత్రమే' అని పేర్కొన్నారు. ఈ ప్రకటనతో త్రివిక్రమ్ అభిమానుల్లో నెలకొన్న సందేహాలకు చెక్ పడింది. ప్రత్యేకంగా వెంకటేష్, ఎన్టీఆర్‌లతో ఆయన రూపొందించనున్న సినిమాలపై ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇద్దరూ పాన్ ఇండియా స్థాయిలో పాపులారిటీ- కలిగిన స్టార్లు కావడం వల్ల, ఈ సినిమాల పై అటు- ఇండస్ట్రీలోను, ఇటు- ప్రేక్షకుల్లోను భారీ ఆసక్తి నెలకొంది. త్రివిక్రమ్ ÷-టసైల్‌లో వినోదం, భావోద్వేగం, క్లాస్-మాస్ మిక్స్ ఉండే ఈ రెండు ప్రాజెక్టులు ఎలా ఉండబోతున్నాయనే దాని పై అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.




# బేబీబంప్‌తో లావణ్య త్రిపాఠి





మెగా బ్రదర్ ముద్దుల తనయుడు వరుణ్ తేజ్‌ని వివాహం చేసుకొని మెగా కోడలిగా మారింది లావణ్య త్రిపాఠి. ఈ జంట కొన్నాళ్లు సీక్రెట్‌గా ప్రేమాయణం నడిపి ఆ తర్వాత పెద్దల సమక్షంలో నిశ్చితార్థం చేసుకొని అనంతరం పెళ్లి పీటలెక్కారు. తాజాగా వరుణ్ తేజ్, లావణ్య త్రిపాఠి మాల్దీవులలో ఎంజాయ్ చేస్తున్నారు. ఇలా మాల్దీవులలో ఈ ఇద్దరు తమ వ్యక్తిగత జీవితాన్ని గడుపుతున్నారు. అయితే వారు ఇలా టూర్ కు వెళ్ళినట్లు- సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. మాల్దీవుల విహారయాత్ర నుండి ఒక పిక్‌ని లావణ్య త్రిపాఠి షేర్ చేసింది. మాల్దీవ్స్‌కి వెళ్లిన లావణ్య తన ఇన్‌స్టాలో భర్తతో కలిసి దిగిన పిక్ షేర్ చేయగా, ఇందులో లావణ్య బేబి బంప్‌తో కనిపిస్తుంది. ఇది చూసి నెటిజన్స్ క్యూట్ కామెంట్స్ చేస్తున్నారు. వెయిటింగ్ అంటూ ఆ పోస్ట్‌కి కామెంట్స్ పెడుతున్నారు. కాగా, 2023 నవంబర్‌లో ఇటలీలో జరిగిన ఒక విలాసవంతమైన డెస్టినేషన్ వివాహంలో వివాహం చేసుకున్నారు. ఈ జంట తరచుగా విహార యాత్రలకి వెళుతూ అందమైన క్షణాలను పంచుకుంటారు మరియు ఇప్పుడు లావణ్య పంచుకున్న పోస్ట్ మాత్ర వైరల్ అయింది. లావణ్య బేబి బంప్ పిక్ సోషల్ మీడియాని షేక్ చేస్తుంది. లావణ్య కెరీర్ పీక్స్‌లో ఉన్నప్పుడే మెగా హీరో వరుణ్ తేజ్‌ను ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. వివాహం తర్వాత సినిమా రంగానికి దూరమైన లావణ్య, ఇటీ-వల ఒక సినిమాతో రీఎంట్రీ- ఇవ్వనున్నట్లు- ప్రకటించారు. అయితే, ఆ తర్వాత తాను గర్భవతి కావడంతో ఆ షూటింగ్ కూడా మధ్యలోనే ఆపేసి, ప్రస్తుతం ఇంట్లోనే ఉంటూ విశ్రాంతి తీసుకుంటున్నారు. ఇటీవల లావణ్య తన పెంపుడు కుక్క మరణించడంతో తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఎంతో అల్లారు ముద్దుగా పెంచుకుంటు-న్న తన పెంపుడు కుక్క మృతి చెందిన విషయాన్ని లావణ్య తన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పంచుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. తన పెంపుడు కుక్క మరణం లావణ్యని తీవ్ర భావోద్వేగానికి గురి చేసింది.

# హరిహరవీరమల్లు ఎఫెక్ట్స్ కోసం భారీగా ఖర్చు



హరిహర వీరమల్లు చిత్రం భారీ బడ్జెట్‌తో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతుంది. స్టోరీ డిమాండ్ చేయడం వల్ల ఎక్కువగా గ్రాఫిక్స్, వీఎఫ్ఎక్స్ వర్క్ అవసరం ఏర్పడింది. ఇరాన్ తో పాటు- ఇతర దేశాల్లో -టె-క్నికల్ వర్క్ జరుగుతున్నది. అయితే ఇంకా పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తి కాకపోవడం, హడావిడిగా చివరి నిమిషంలో విడుదల చేయడం ఎందుకనే ఉద్దేశంతో మేకర్స్ మరోసారి మూవీని వాయిదా వేసినట్టు తెలుస్తుంది. ఇంకా ఈ సినిమా ఎప్పుడు రిలీజ్ అవుతుంది అనే దానిపై క్లారిటీ లేదు. ఇక ఇదిలా ఉంటే ఈ సినిమా వీఎఫ్ఎక్స్ వర్క్ నెవర్ బిఫోర్ లెవెల్లో ఉంటుంది అని మేకర్స్ ప్రామిస్ చేశారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ బ్రో చిత్రం తర్వాత మళ్లీ సినిమా చేయలేదు. ఆయన సినిమాల కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. హరిహర వీరమల్లు చిత్రం జూన్‌లో విడుదల అవుతుందని ఆశగా ఎదురు చూసారు. కాని పలు కారణాల వలన వాయిదా పడుతూ వస్తుంది. హరిహర వీరమల్లు సినిమా ప్రముఖ నిర్మాత ఏఎం రత్నం నిర్మాణ సారథ్యంలో రూపొందుతుంది. ఈ సినిమాకు ప్రముఖ దర్శకుడు క్రిష్ జాగర్లమూడితోపాటు- జ్యోతికృష్ణ దర్శకత్వ పర్యవేక్షణ బాధ్యతలు నిర్వర్తించారు. ఈ సినిమా వాస్తవంగా జూన్ 12వ తేదీన రిలీజ్ కావాల్సి ఉన్నప్పటికీ పోస్ట్ ప్రొడక్షన్ పనులు, కొన్ని వీఎఫ్ఎక్స్ వర్కులు పూర్తి కానందున మూవీ వాయిదా పడింది. తాజా సమాచారం ప్రకారం హరిహర వీరమల్లులో మొత్తం 6000 విఎఫ్ఎక్స్ షాట్స్ ఉన్నాయట. అలాగే ప్రతీ షాట్ లో 10 లేయర్స్ ఉంటాయని, మొత్తం వర్క్ అంతా ఒకెత్తు అయితే ఒక్క క్లైమాక్స్ పోర్షన్ విఎఫ్ఎక్స్ వేరే లేవల్‌లో ఉంటుందట.దీనికోసమే మేకర్స్ ఏకంగా 25 కోట్లు వెచ్చించినట్టుగా తెలుస్తుంది. సినిమా అద్భుతంగా వచ్చేందుకు మేకర్స్ ఎక్కడా కూడా కాంప్రమైజ్ కాకుండా సినిమాని ఆడియెన్స్ కి మంచి ఎక్స్ పీరియన్స్ ఇచ్చేలా సిద్ధం చేస్తున్నారట. జూన్ 12న రిలీజ్ కావల్సిన ఈ చిత్రం వాయిదా పడడంతో జులై 4న రిలీజ్ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.. అయితే ఆ రోజు విజయ్ దేవరకొండ 'కింగ్‌డమ్' విడుదల కానున్నట్లు- మేకర్స్ ఇప్పటికే అధికారికంగా ప్రకటించారు. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# నితీష్ రెడ్డి టీమిండియాకు కీలకంగా మారుతాడు

**టీమిండియా బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్**



టీమిండియా యువ ఆల్‌రౌండర్, తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డిపై టీమిండియా బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ ప్రశంసల జల్లు కురిపించాడు. ఇంగ్లండ్‌తో జరిగే అప్‌కమింగ్ టెస్ట్ సిరీస్‌లో నితీష్ రెడ్డి టీమిండియాకు కీలకంగా మారుతాడని జోస్యం చెప్పాడు. బ్యాట్‌తోనే కాకుండా బంతితోనూ మాయ చేస్తాడని తెలిపాడు. మ్యాజికల్ బాల్స్ వేసే సత్తా అతనికి ఉందని కొనియాడాడు. ఆస్ట్రేలియాతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో టాప్ బ్యాటర్లు విఫలమైన వేళ నితీష్ కుమార్ రెడ్డి బ్యాట్‌తో సత్తా చాటాడు. మెల్‌బోర్న్ టెస్ట్‌లో సెంచరీ కూడా నమోదు చేశాడు. అయితే బౌలింగ్‌లో అంచనాలను అందుకోలేకపోయాడు. ఇంగ్లండ్ పర్యటనకు ఎంపికైన భారత జట్టులో నితీష్ కుమార్ రెడ్డికి చోటు దక్కింది. అయితే అతనికి శార్దూల్ ఠాకూర్ నుంచి పోటీ ఎదురవ్వనుంది. ఇంగ్లండ్ లయన్స్‌తో జరిగిన రెండు ప్రాక్టీస్ మ్యాచ్‌ల్లో శార్దూల్ 26.5 ఓవర్లు బౌలింగ్ చేసి 2 వికెట్లు తీసాడు. తాజాగా భారత సన్నాహకాల గురించి మాట్లాడిన మోర్నీ మోర్కెల్.. నితీష్ కుమార్ రెడ్డిని ప్రత్యేకంగా ప్రశంసించాడు.'నితీష్ కుమార్ రెడ్డి ప్రతిభావంతమైన ఆటగాడు. మ్యాజికల్ బాల్స్ వేసే సత్తా అతనికి ఉంది. కాకపోతే అతను తన బౌలింగ్‌లో స్థిరత్వాన్ని పెంచుకోవాలి. దానిపైనే మేము వర్క్ చేస్తున్నాం. ఇది అతని కెరీర్‌కు కూడా చాలా ముఖ్యం. మరింత ఎక్కువగా బౌలింగ్ చేయాలని నితీష్‌కు సూచించాను. బ్యాట్‌తో అతను ఏం చేయగలడో మనందరికీ తెలుసు. కానీ ఇంగ్లండ్ వంటి కండిషన్స్‌లో బౌలింగ్ ఆప్షన్స్ ఉండటం చాలా అవసరం. నితీష్ బౌలింగ్‌లో రాణిస్తే జట్టుకు కీలక ఆటగాడిగా మారుతాడు. అతని బౌలింగ్ జట్టుకు అదనపు ప్రయోజనాన్ని కలిగిస్తుంది.'అని మోర్నీ మోర్కెల్ తెలిపాడు.శార్దూల్ ఠాకూర్, నితీష్ కుమార్ రెడ్డిల్లో ఎవరికి అవకాశం ఇస్తారనే ప్రశ్నకు మోర్నీ మోర్కెల్ తనదైన శైలిలో బదులిచ్చాడు. పిచ్ కండిషన్స్, ఆటగాళ్ల ఫిట్‌నెస్, టీమ్ కాంబినేషన్‌ను బట్టి నిర్ణయం తీసుకుంటామని చెప్పాడు. 'తుది జట్టు ఎంపిక విషయంలో మేం అన్ని విషయాలను పరిగణలోకి తీసుకుంటాం. అయితే టెస్ట్ మ్యాచ్‌కు సరిపోయే ఫిట్‌నెస్, సంసిద్ధత, ఆ పదును తిరిగి పొందారా? అనే విషయాన్ని పరిశీలిస్తాం. ఎందుకంటే కొంతకాలంగా మేం టెస్ట్ మ్యాచ్‌లు ఆడలేదు. ఇంగ్లండ్ కండిషన్స్ అనుకూలంగా ఉండవచ్చు. వాతావరణం మేఘావృతమై ఉండొచ్చు. ఈ కండిషన్స్ మాకు పరీక్షగా నిలుస్తాయి.ఈ సిరీస్‌కు ఎలా సిద్ధం అవ్వాలో జస్‌ప్రీత్ బుమ్రాకు తెలుసు. గత మూడు రోజులుగా బుమ్రా బంతిలో ఉన్న శక్తిని చూసి నేను షాకయ్యాను. బుమ్రా సంతోషంగా ఉండటం చాలా ఉత్సాహాన్ని ఇస్తోంది. ప్రస్తుతానికి అతను ఫిట్‌గా ఉన్నాడు. అతన్ని చాలా జాగ్రత్తగా చూసుకుంటాం. అతని విషయంలో కాస్త తెలివిగా వ్యవహరిస్తాం. ఎందుకంటే బుమ్రా మాకు అత్యంత కీలకం.'అని మోర్నీ మోర్కెల్ చెప్పుకొచ్చాడు.

# శ్రీవారి భక్తి పారవశ్యంలో సురేఖావాణి



సీనియర్ నటి సురేఖా వాణి ఇటీవల ఓ వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేయగా, అది నెట్టింట్లో తెగ వైరల్ అవుతోంది. అందులో ఆమె తన చేతిపై గోవింద నామాలు, శ్రీవారి పాదాల టాటూను చేయించుకుంటున్న దృశ్యాలు కనిపించాయి. అయితే ఈ వీడియో పై నెటిజన్ల నుంచి మిశ్రమ స్పందన వస్తోంది. టాటూ వేయించుకునే సమయంలో సురేఖా వాణి చేసిన ఎక్స్‌ప్రెషన్లు, అరుపులపై కొంతమంది నెటిజన్లు 'ఇది భక్తి చూపించడమా?' అని 'ఈ భక్తి కన్నా, వీడియోల కోసం చేసే డ్రామా ఎక్కువగా కనిపిస్తుంది' అని విమర్శిస్తున్నారు. మరి కొందరు 'దేవుడితో ఇలా ఆటలు అడటం సరైన పద్ధతి కాదు' అంటూ సలహాలు కూడా ఇస్తున్నారు. మరి కొంత మంది మద్దతుగా స్పందిస్తూ.. ' ప్రతీ ఒక్కరికీ తమ భక్తిని వ్యక్తపరచడానికి వారి ఓ రీతి ఉంటు-ంది, ఇది ఆమె వ్యక్తిగత అభిమానం మాత్రమే.. తక్కువచేసి మాట్లాడడం తగదు' అంటూ కామెంట్‌లు చేస్తున్నారు. మొత్తానికి, సురేఖా వాణి టాటూ వీడియో తో మరోసారి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. నార్మల్ గానే ముందు నుండి కూడా సురేఖా వాణి తన కూతురు సుప్రితల మీద నెటిజన్లు ఎప్పుడూ నెగెటివ్ కామెంట్స్ చేస్తూనే ఉంటారు. ప్రతి విషయంలో వారిద్దరినీ ట్రోలింగ్ చేస్తూనే ఉంటారు. వెకేషన్‌లకు వెళ్లినా, పొట్టి బట్టలు ధరించినా, పార్టీలు చేసుకున్నా, పబ్బుల్లో కనిపించిన ఇలా ప్రతి విషయంలో ఈ తల్లీకూతుళ్లను నెటిజన్లు ట్రోలింగ్ చేస్తూనే ఉంటారు. ఇప్పుడు ఈ టాటూ వీడియో తో మరోసారి వైరల్ అవుతున్నారు.

# గోపీచంద్ పుట్టినరోజు.. కొత్త మూవీ గ్లింప్స్ విడుదల




టాలీవుడ్ యాక్షన్ హీరో గోపీచంద్ ప్రస్తుతం ఓ విభిన్న కథతో రాబోతున్నాడు. ఈ సినిమా ఆయన కెరీర్‌లో 33వ ప్రాజెక్ట్ కావడంతో దీనిని 'గోపీచంద్ 33'గా ట్యాగ్ చేస్తున్నారు. 'ఘాజీ' వంటి చిత్రంతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు సంకల్ప్, ఇప్పుడు గోపిచంద్‌తో కలిసి ఈ స్పెషల్ కాన్సెప్ట్ ప్రాజెక్ట్‌ను అందిస్తు న్నారు. ఇందులో భాగంగా జూన్12న గోపీచంద్ పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్రం నుండి ప్రత్యేక గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఈ వీడియో అభిమానుల్లో భారీ అంచనాలు రేకెత్తిస్తోంది. గ్లింప్స్‌లో గోపిచంద్ సరికొత్త గెటప్‌తో కనిపించడంతో పాటు- సినిమాలో సాంకేతికతకు ప్రాధాన్యతను హైలైట్ చేశారు. బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ఇంట్రస్టింగ్ గా ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా గోపీచంద్ లుక్ మొత్తం మార్చేశాడు. ఇక ఈ సినిమా ఒక స్పెషల్ మిషన్ నేపథ్యంతో సాగుతుందన్న టాక్ ఉంది. గోపిచంద్ ఇందులో ఓ కమాండో రోల్‌లో నటిస్తున్నారని సమాచారం. ఇంటర్నేషనల్ లెవెల్‌లో మిషన్స్, హై -టె-క్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ ఇందులో కీలకంగా ఉండబోతున్నా యి. సంకల్ప్ రెడ్డి ÷-టస్టైల్‌కు తగ్గట్టుగా ఈ సినిమా స్క్రీన్ ప్లే చాలా కొత్తగా ఉంటుందని ఇండస్ట్రీ వర్గాల్లో చర్చ సాగుతోంది. మొత్తంగా చూస్తే ఈ మూవీ మొదటి గ్లింప్స్‌తోనే ప్రేక్షకులలో భారీ హైప్ క్రియేట్ చేసింది. గోపీచంద్ మరోసారి తన యాక్షన్ మేనరిజంతో థ్రిల్ కలిగించబోతున్నాడన్న నమ్మకాన్ని ఈ వీడియో కలిగించింది.

## బెంగాల్ ఫైల్స్ టీజర్ విడుదల

'ది కశ్మీర్ ఫైల్స్'తో 1990లలో జమ్మూ-కశ్మీర్‌లో చెలరేగిన తిరుగుబాటును కళ్లకు కట్టేలా చూపించిన దర్శకుడు వివేక్ అగ్నిహోత్రి. ఆయన రూపొందించిన తాజా చిత్రం 'ది బెంగాల్ ఫైల్స్'. మిథున్ చక్రవర్తి, అనుపమ్ ఖేర్, పల్లవి జోషి, దర్శన్ కుమార్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. తాజాగా ఈ సినిమా టీజర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఒకవేళ మిమ్మల్ని కశ్మీర్ కనుక బాధపెట్టి ఉంటే.. బెంగాల్ మిమ్మల్ని వెంటాడుతుందని టీమ్ పేర్కొంది. బెంగాల్‌లో ప్రజలు ఎదుర్కొన్న నాటి సమస్యలను దర్శకుడు ఈ సినిమాతో వెండితెరపైకి తీసుకువచ్చినట్లు- అనిపిస్తోంది. టీజర్‌లోని సన్నివేశాలు, బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ ప్రేక్షకుల హృదయాలను కదిలించేలా ఉన్నాయి. సెప్టెంబర్ 5న ఈ సినిమా విడుదల కానుంది.

# కోహ్లీ రిటైర్మెంట్ పలికిన తీరు తనను బాధించింది

**భారత మాజీ కోచ్ రవిశాస్త్రి**

టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ టెస్టులకు రిటైర్మెంట్ పలికిన తీరు తనను బాధించిందని భారత మాజీ కోచ్? రవిశాస్త్రి అన్నాడు. బీసీసీఐ, ప్లేయర్లకు మధ్య మరింత సమన్వయం అవసరమని అభిప్రాయపడ్డాడు. కోహ్లీ టెస్టులకు రిటైర్మెంట్? ప్రకటించడం అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసిందన్నాడు. కోహ్లీ తీసుకున్న నిర్ణయం తన ఫ్యాన్స్?ను కూడా బాధపెట్టింది. రీసెంట్?గా సోనీ స్పోర్ట్స్ నెట్?వర్క్?తో చిట్?చాట్?లో పాల్గొన్న రవిశాస్త్రి, విరాట్? రిటైర్మెంట్? ఉద్దేశించి ఎమోషనల్ అయ్యాడు.కోహ్లీ రిటైర్మెంట్? పై స్పందించిన రవిశాస్త్రి బాధగా ఉందని అన్నాడు. ప్లేయర్లకు, బోర్డుకు మధ్య మరింత సమన్వయం ఉండాలి అని అభిప్రాయపడ్డాడు. 'ఈ విషయంలో నేను ఏదైనా చేయగలిగే స్థాయిలో ఉంటే, ఆస్ట్రేలియా టెస్ట్ సిరీస్? తర్వాత భారత టెస్టు కెప్టెన్?గా నియమించేవాడిని' అని మాట్లాడిన మాజీ కోచ్? రవిశాస్త్రి అన్నాడు.



రోహిత్? శర్మ టెస్ట్ రిటైర్మెంట్ తర్వాత, మే నెలలో కోహ్లీ వన్డే

క్రికెట్?కు రిటైర్మెంట్? ప్రకటించాడు. కోహ్లితో రవిశాస్త్రికి మధ్య మంచి సాన్నిహిత్యం ఉంది. 2017-2021 మధ్యలో విరాట్ కెప్టెన్?గా ఉన్నప్పుడు రవిశాస్త్రి కోచ్?గా ఉన్నాడు. వీరిద్దరి నాయకత్వంలో ఇండియా 2019లో ఐసీసీ ప్రపంచ కప్? సెమీఫైనల్?కు చేరుకుంది. ఆస్ట్రేలియాను తమ సొంత గడ్డపైనే టీమ్‌ఇండియా టెస్ట్ సిరీస్? విజయాలను సాధించింది. 2018- 2019, 2020-21లో వరుస సిరీస్?ల్లో విజయం సాధించింది. కోహ్లీ 2011లో జమైకాలోని కింగ్?స్టన్?లో వెస్టిండీస్?తో జరిగిన టెస్ట్ మ్యాచ్?లో కోహ్లీ అరంగేట్రం చేశాడు. ఇండియా టీమ్?కు బ్యాటింగ్?లో బ్యాక్ బోన్?గా నిలిచాడు. కోహ్లీ కెరీర్?లో 123 టెస్ట్?ల్లో 210 ఇన్నింగ్స్ ఆడాడు. విరాట్ టెస్ట్ కెరీర్?లో 9230 పరుగులు చేశాడు. ఈ ఫార్మాట్?లో 10,000 పరుగులు మైలురాయికి 770 పరుగుల దూరంలోనే ఆగిపోయాడు. ఇక టెస్టుల్లో విరాట్ టాప్ స్కోర్ 254లి. ఇది 2019లో దక్షిణాఫ్రికాతో జరిగిన పుణె మ్యాచ్?లో సాధించాడు. కోహ్లీ గత సంవత్సరం %ు%20లకు రిటైర్మెంట్? ప్రకటించాగా, గతనెల టెస్టులకూ గుడ్ బై చెప్పాడు.

## కెప్టెన్‌గా బాధ్యతలు స్వీకరించడం గౌరవంగా ఉంది

**టీమ్‌ఇండియా టెస్ట్ టీమ్‌కు కెప్టెన్ శుభ్‌మన్ గిల్**

టీమ్‌ఇండియా టెస్ట్ టీమ్?కు కెప్టెన్?గా ఎంపికైన శుభ్?మన్? గిల్? ఫొటోషూట్? పిక్స్?ను బీసీసీఐ ఎక్స్ వేదికగా పోస్ట్ చేసింది. 25 ఏళ్ల యువకుడు శుభ్?మన్? గిల్? ఫొటోలు అంటూ రాసుకొచ్చింది. ప్రస్తుతం అవి సోషల్? మీడియాలో వైరల్? అవుతున్నాయి. కెప్టెన్?గా తనను నియమించినప్పటి నుంచి భావోద్వేగాలతో నిండిపోయానని గిల్? వెల్లడించాడు.'బీసీసీఐ పోస్ట్ చేసిన వీడియోలో గిల్? చిన్న వయస్సు నుంచి క్రికెట్? ఆడటం ప్రారంభించిన వారు ఇండియా తరఫున ఆడాలని కోరుకుంటారు. అలాగే టెస్ట్ క్రికెట్? ఆడాలని భావిస్తారు. కెప్టెన్?గా బాధ్యతలు స్వీకరించడం చాలా గౌరవంగా ఉందని గిల్? చెప్పాడు. ఇది నాకు పెద్ద బాధ్యత' అని గిల్? అన్నాడు.జూన్? 11న మొదలయ్యే ఇంగ్లాండ్? 5 టెస్ట్?ల కోసం టీమ్?ఇండియా సన్నద్ధమైంది. సీనియర్? ప్లేయర్స్ రోహిత్? శర్మ, విరాట్ కోహ్లీ గత నెలలోనే టెస్ట్ క్రికెట్?కు రిటైర్మెంట్ ప్రకటించారు. యువ ప్లేయర్ల?తో టీమ్ ఇండియా టెస్ట్ మ్యాచ్?లకు బరిలోకి దిగుతుంది. రోహిత్? రిటైర్మెంట్? తర్వాత గిల్?కు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించారు. జూన్? 20న లీడ్స్?లో మొదలై, ఆగస్ట్ వరకు ఇంగ్లాండ్ టెస్ట్ పర్యాటన కొనసాగనుంది. టెస్ట్ మ్యాచ్?లు కోసం గత వారమే టీమ్?ఇండియా ఇంగ్లాండ్?కు చేరుకుంది. భారత ప్లేయర్స్ నెట్?లో కసరత్తులు మొదలు పెట్టారు. కెప్టెన్? గిల్?, మహమ్మద్? సిరాజ్?, జస్ప్రీత్ బుమ్రా ఫాస్ట్ బౌలింగ్?లో బ్యాటింగ్ చేస్తున్నాడు. ఫాస్ట్ బౌలర్లలో అర్షదీప్ సింగ్ మంచి ఫామ్?లో ఉన్నాడు.

# స్టీవ్ స్మిత్ రికార్డుల వర్షం

'క్రికెట్ కా మక్కా' అని పిలుచుకునే లార్డ్స్ క్రికెట్ గ్రౌండ్‌లో సాధించే ఘనత క్రికెటర్లకు ఎప్పటికీ గుర్తుండిపోతాయి. ఆ స్టేడియంలో చిన్న రికార్డు నమోదైన, పాత రికార్డు బద్దలైనా ప్లేయర్లకు అది ఆ క్షణం ఒక చరిత్ర అవుతుంది. ఆస్ట్రేలియా బ్యాట్స్‌మన్ స్టీవ్ స్మిత్ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ మొదటి రోజున చారిత్రాత్మక ఘనతను తన పేరిట లిఖించుకున్నాడు. దక్షిణాఫ్రికాతో జరుగుతున్న మ్యాచ్‌లో క్లిష్ట పరిస్థితుల్లో బ్యాటింగ్ చేస్తూ, 99 సంవత్సరాల నాటి రికార్డును బద్దలు కొట్టాడు. 1926లో ఆస్ట్రేలియాకు చెందిన వారెన్ బార్డ్స్లీ సాధించిన రికార్డును బద్ధలుకొట్టాడు స్మిత్. ఆస్ట్రేలియా జట్టు వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్ మ్యాచ్ ను పేలవంగా మొదలుపెట్టింది. మొదటి రోజు ప్రారంభంలోనే కేవలం ఏడు ఓవర్లలోనే జట్టులోని ఇద్దరు స్టార్ బ్యాటర్లు ఔటయ్యారు. అయితే స్టీవ్ స్మిత్ ఒక ఎండ్‌లో క్రీజులో నిలబడి ఓపికగా బ్యాటింగ్ చేశాడు. అతను 112 బంతుల్లో 10 ఫోర్ల సహాయంతో 66 పరుగులు చేశాడు. ఈ ఇన్నింగ్స్‌లో అనేక రికార్డులను తన పేరిట లిఖించుకున్నాడు. స్మిత్ ఆడిన ఈ ఇన్నింగ్స్ ఆస్ట్రేలియాకు స్కోరు అందించడమే కాకుండా, లార్డ్స్‌లో టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన విదేశీ బ్యాట్స్‌మన్ గా నిలిచాడు. ఇంతకుముందు ఈ రికార్డు



ఆస్ట్రేలియా మాజీ బ్యాట్స్‌మన్ వారెన్ బార్డ్స్లీ పేరిట ఉంది, అతను 1909 నుండి 1926 వరకు లార్డ్స్‌లో 5 టెస్ట్ మ్యాచ్‌ల 7 ఇన్నింగ్స్‌లలో 575 పరుగులు చేశాడు. స్మిత్ 591 పరుగులు చేశాడు. స్మిత్ ఈ మైదానంలో 2 సెంచరీలు, 3 అర్ధ సెంచరీలు సాధించాడు. ఈ మ్యాచ్ సందర్భంగా స్మిత్ క్రికెట్ చరిత్రలో ఇద్దరు గొప్ప ఆటగాళ్లు అయిన సర్ డాన్ బ్రాడ్‌మన్, గ్యారీ సోబర్స్‌ను కూడా అధిగమించాడు. బ్రాడ్‌మన్ లార్డ్స్‌లో 4 టెస్ట్ మ్యాచ్‌ల 8 ఇన్నింగ్స్‌లలో 551 పరుగులు చేశాడు. గ్యారీ సోబర్స్ 5 టెస్ట్‌ల 9 ఇన్నింగ్స్‌లలో 571 పరుగులు చేశాడు. తన తదుపరి ఇన్నింగ్స్‌లో మరో 9 పరుగులు చేస్తే, లార్డ్స్ లో టెస్ట్ క్రికెట్‌లో 600 పరుగులు చేసిన ప్రపంచంలోని మొదటి బ్యాటర్ అవుతాడు. స్మిత్ లార్డ్స్ మైదానంలో రికార్డుల వర్షం కురిపించాడు. ఇంగ్లాండ్‌లో అత్యధికంగా యాభైకి పైగా స్కోర్లు సాధించి, అగ్రస్థానంలో నిలిచాడు. ఇప్పుడు అతని పేరు మీద 23 టెస్ట్ మ్యాచ్‌లలో 18 సార్లు 50 లేదా అంతకంటే ఎక్కువ పరుగులు చేసిన రికార్డు ఉంది. ఇంతకుముందు ఈ రికార్డు ఆస్ట్రేలియాకు చెందిన అలన్ బోర్డర్ (25 టెస్ట్‌లలో 17 సార్లు), వెస్టిండీస్ దిగ్గజం వివ్ రిచర్డ్స్ (24 టెస్ట్‌లలో 17 సార్లు) లాంటి దిగ్గజాల పేరిట ఉండేది. తాజా ఇన్నింగ్స్ ద్వారా స్టీవ్ స్మిత్ ఆ ఇద్దరినీ అధిగమించాడు. లార్డ్స్ వంటి ప్రతిష్టాత్మకస్టేడియంలో స్మిత్ పేరు ఇప్పుడు సువర్ణ అక్షరాలతో లిఖించుకుంటున్నాడు. ఒకటి రెండు కాదు పలు రికార్డులను స్టీమ్ స్మిత్ తన పేరిట నమోదు చేసుకుంటున్నాడు.

# 212 పరుగులకు ఆసీస్ ఆలౌట్

- రాణించిన వెబ్ స్టర్, స్మిత్
- ఆసక్తికరంగా డబ్ల్యుటీసీ ఫైనల్

ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా జట్ల మధ్య జరుగుతున్న ప్రపంచ టెస్టు చాంపియన్షిప్ ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగుతోంది. బుధవారం ఇంగ్లాండ్ లోని క్రికెట్ మక్కా లార్డ్స్ మైదానంలో ప్రారంభమైన ఈ మ్యాచ్ లో పేసర్లు సత్తా చాటారు. టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఆసీస్.. కేవలం 56.4 ఓవర్లలో 212 పరుగులకు ఆలౌటైంది. ఆల్ రౌండర్ బ్యూ వెబస్టర్ స్టన్నింగ్ ఫిఫ్టీ (92 బంతుల్లో 72, 11 ఫోర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. కగిసో రబాడా ఈ మైదానంలో రెండోసారి ఐదు వికెట్ల ప్రదర్శన (5/51) తో ఆకట్టుకున్నాడు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన సౌతాఫ్రికా తొలి రోజు ఆటముగిసే సరికి 22 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 43 పరుగులు చేసింది. ఓపెనర్ ర్యాన్ రికెల్టన్ (16) టాప్ స్కోరర్ గా నిలిచాడు. మిషెల్ స్టార్క్ రెండు వికెట్లతో ఆకట్టుకున్నాడు. పేసర్లకు అనుకూలించే పిచ్ పై టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఆసీస్ కు ఏదీ కలిసి రాలేదు. ఉస్మాన్ ఖవాజా డకౌట్ కాగా, కామెరాన్ గ్రీన్ (4) త్వరగానే ఔటయ్యాడు. కాసేపటికే మార్నస్ లబుషేన్ (17), డేంజరస్ ట్రావిస్ హెడ్ (11) కూడా ఔట్ కావడంతో 67/4 తో కష్టాల్లో పడింది. ఈ దశలో వెటరన్ స్టీవ్ స్మిత్ అద్భుత ఫిఫ్టీ (112 బంతుల్లో 66, 10 ఫోర్లు)తో ఆకట్టుకున్నాడు. తన అనుభవన్నంతా రంగరించి, వెబ్ స్టర్ తో కలిసి గేమ్ చేంజింగ్ భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. మధ్యలో ఎల్బీ ఔట్ నుంచి తప్పించుకున్న వెబ్ స్టర్ వన్డే తరహాలో ఆడాడు. వీరిద్దరూ ఐదో వికెట్ కు 79 పరుగులు జోడించడంతో ఆసీస్ కోలుకుంది. ఫిఫ్టీ తర్వాత స్మిత్ ఔట్ కాగా, ఆ తర్వాత వచ్చిన బ్యాటర్లను ప్రొటీస్ పేసర్లు పెవిలియన్ కు పంపారు. చివర్లో వెబ్ స్టర్ ఔట్ కావడంతో ఆసీస్ ఇన్నింగ్స్ త్వరగానే ముగిసింది. మిగతా బౌలర్లలో మార్కో యన్సెన్ కు మూడు వికెట్లు దక్కాయి. ప్రస్తుతం ఆసీస్ కంటే 169 పరుగుల వెనుకంజలో సఫారీలు నిలిచారు.ఆసీస్ ని తక్కువ స్కోరుకే ఆలౌట్



చేశామన్న ఆనందం సౌతాఫ్రికాకు ఎక్కువ సేపు మిగలలేదు. ఫస్ట్ ఓవర్ ఆఖరి బంతికి ఐడెన్ మార్క్రమ్ డకౌట్ అవడంతో ప్రొటీస్ వికెట్ల పతనం ప్రారంభమైంది. మూడు ఫోర్లతో కాస్త ధాటిగా ఆడిన రికెల్టన్ కూడా స్టార్క్ కే చిక్కాడు. దీంతో 19 పరుగులకే ఓపెనర్ల వికెట్లను కోల్పోయింది. ఆ తర్వాత కాసేపటికే వియాన్ మల్డర్ (6),, ట్రిస్టన్ స్టబ్స్ (2) ఔట్ కావడంతో ప్రొటీస్ 30/4 తో చిక్కుల్లో పడింది. ఇక మరో ఎండ్ లో చాలా ఓపికగా ఆడిన కెప్టెన్ టెంబా బవుమా (37 బంతుల్లో 3 బ్యాటింగ్), డేవిడ్ బెడింగ్ హామ్ (8 బ్యాటింగ్) మరో వికెట్ పడకుండా రోజును ముగించారు. ఇక ఇప్పటివరకు రెండుసార్లు డబ్ల్యూటీసీ ఫైనల్ మ్యాచ్ లు జరుగగా, 2021లో న్యూజిలాండ్, 2023లో ఆసీస్ విజేతగా నిలిచాయి. ఈ రెండుసార్లు భారతే రన్నరప్ గా నిలిచింది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609